ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం
జిల్లా వార్తలు
ఆదివారం 9, జూన్ 2024

నిన్న మొన్నటివరకు టీడీపీ ముఖ్య నేతలు ఫోన్ చేసినా స్పందించని అధికారులు, అహంకారంతో రెచ్చిపోయిన వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు ప్రస్తుతం రూటు మార్చారు. జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలను ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు. పోస్టింగ్‌ల కోసం మండల, జిల్లాస్థాయి అధికారులు అనేక మంది తమకు తెలిసిన వారి ద్వారా టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలను కలిసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం ఆయా నియోజకవర్గాల పరిధిలో కీలక అధికారులంతా క్యూకట్టి ఎమ్మెల్యేలను కలుస్తున్నారు. అదేసమయంలో పలు నియోజక వర్గాల్లోని వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు ప్రత్యేకించి ఆపార్టీ అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగిన వారు ఇప్పుడు తమ శైలిని మార్చుకొని ఏదో ఒక మార్గంలో టీడీపీ ముఖ్యనేతలను మంచి చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.



శరణు.. శరణు..

టీడీపీ ఎమ్మెల్యేల వద్దకు క్యూ కడుతున్న అధికారులు

- కార్యాలయాల వద్ద పెరిగిన రద్దీ
- అదేబాటలో వైసీపీ ద్వితీయశ్రేణి
- గతంలో అడ్డగోలుగా వ్యవహరించిన వారిలో వణుకు
- అధికారం ఎక్కడ ఉంటే అక్కడ అన్న చందంగా సాగుతున్న వ్యవహారం


ఎమ్మెల్యే జనార్దన్‌కు బొకే అందజేస్తున్న ఏకేయూ వీసీ అంజిరెడ్డి

ఒంగోలు, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా అత్యధిక ప్రాంతాల్లో నేతలు ప్రత్యర్థులుగానే రాజకీయాలు నడిపేవారు. అయితే 2019లో జగన్‌హన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అందుకు పూర్తి విరుద్ధంగా పాలన సాగింది. కీలకమైన రెవెన్యూ, పోలీస్ శాఖలతోపాటు ఇతర అన్ని శాఖల అధికారులను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని పాలన అంతా నడిపారు. అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం పట్టించుకోకుండా వైసీపీ నేతలు ఇష్టారీతిన వ్యవహరించారు. అధికార యంత్రాంగం కూడా వారికి జీహుజూర్ అంటూ పనిచేసింది. న్యాయబద్ధమైన పనులు కూడా సామాన్యులకు చేయకుండా నేతల సిఫార్సులకే ప్రాధాన్యం ఇచ్చింది. ఇక వైసీపీలోని ద్వితీయశ్రేణిగా గుర్తింపు ఉన్న అనేక మంది అక్రమ సంపాదన, అరాచకమే లక్ష్యంగా చెలరేగిపోయారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కేడర్, సానుభూతి పరులను ఆర్థికంగా ఇబ్బందిపెట్టడంతోపాటు పెద్దఎత్తున దాడులకు తెగబడటం ద్వారా వైసీపీ అధినాయకత్వం మెప్పు పొందే ప్రయత్నం చేశారు. అయితే వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ప్రజానీకం ఏకపక్ష తీర్పును తాజా ఎన్నికల్లో ఇవ్వడంతో అటు వైసీపీ నేతలు, ఇటు వారి ఆగడాలకు వంతపాడిన అధికారులు, ఇతర ఉద్యోగులు కంగుతిన్నారు. తమ పార్టీ ముఖ్యనేతలు నడిచిన బాటలో ప్రస్తుతం గెలుపొందిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పయనిస్తే తమకు ఇబ్బందులు తప్పవన్న ఆందోళన వారిలో అధికంగా వ్యక్తమవుతోంది.

టచ్‌లోకి కార్పొరేటర్లు, మేయర్

పదవులను కాపాడుకునేందుకు ఒంగోలు కార్పొరేషన్‌లో మేయర్‌తోపాటు ఇంచుమించు సగం మంది కార్పొరేటర్లు టీడీపీ నేతలకు టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. మార్కాపురంలో కౌన్సిలర్లు కూడా టీడీపీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. ఇక ఒంగోలులో ఆందోళన చెందుతున్న వైసీపీ ద్వితీయశ్రేణి నాయకులకు ఆపార్టీ ముఖ్యనేత భరోసా ఇచ్చే పరిస్థితి కనిపించకపోవడమే కాక గతంలో హడావుడి చేసిన వారిని కాస్తంత జాగ్రత్తలు తీసుకోవాలని ఆయనే సూచించినట్లు తెలుస్తోంది. దీంతో అతిచేసిన వారంతా కొంతకాలం పొరుగు ప్రాంతాలకు వెళ్లడం మంచిదన్న భావనలో ఉన్నారు. మరికొంతమంది 'పరిస్థితులకు అనుగుణంగా వైసీపీకి పనిచేశాం తప్ప మాకేమీ వైరం లేదు. ఎమ్మెల్యే జనార్దన్‌ను కలుస్తాం. అవకాశం కల్పించండి' అని టీడీపీ ద్వితీయశ్రేణి నేతలను ప్రత్యేకించి ఎన్నికల వేళ వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిని కోరుతున్నట్లు సమాచారం. ఇతర ప్రాంతాల్లోనూ ఇంచుమించు ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

జిల్లా వదిలి వెళ్లిన వైసీపీ ముఖ్య నేతలు

తాజా ఎన్నికల్లో జిల్లాలో వైసీపీ ఘోరంగా దెబ్బతింది. అంతేకాక వైసీపీ పాలనలో అత్యంత కీలక నేతగా మెలిగిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఓట్ల లెక్కింపు నాల్గో వంతు కూడా కాకముందే హైదరాబాద్ వెళ్లిపోయారు. అలాగే కొండపి, సంతనూతలపాడుల నుంచి పోటీచేసి పరాజయం పాలైన మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జునలు కార్యాలయాలు సైతం ఖాళీ చేసి అడ్రస్ లేకుండా వెళ్లడం ఆపార్టీ ద్వితీయశ్రేణి నేతల్లో, వారికి అండగా నిలిచిన అధికారుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అతిగా వ్యవహరించిన కొందరు ఇప్పటికే జిల్లా వదిలి వెళ్లిపోయినట్లు సమాచారం. రాజకీయంగా ఇబ్బందులు పడతామని ఆందోళన చెందుతున్న మిగిలిన వైసీపీ ద్వితీయశ్రేణి నాయకులు జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో ఏదోరకంగా టీడీపీ నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. రెండు రోజులుగా ఆ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఒంగోలులో అయితే అది మరింత అధికంగా ఉంది.

ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు

జిల్లా, మండలస్థాయి కీలక అధికారులు పోస్టింగ్‌ల కోసం టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలను కలుస్తున్నారు. ఎన్నికల సమయంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పొరుగు జిల్లాలకు వెళ్లారు. వారంతా తిరిగి ఈ నెలలో జిల్లాకు రానుండగా మంచి పోస్టింగ్‌ల కోసం గతంలో పరిచయం ఉన్న నేతల ద్వారా ఎమ్మెల్యేలను కలుస్తున్నారు. అలాగే నిన్నమొన్నటి వరకు ముఖ్యనేతల ఫోన్లకు స్పందించని స్థానిక అధికారులు ఏదోరకంగా ఇప్పుడు ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో జిల్లా అంతటా టీడీపీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతల ఇళ్ల వద్ద రెండు రోజులుగా వివిధ స్థాయి అధికారులు, ఉద్యోగులు వారికి సిఫార్సులు చేసే వారితో రద్దీ వాతావరణం కనిపిస్తోంది అదేసమయంలో వైసీపీ నేతల కన్నా మిన్నగా పార్టీకి అనుకూలంగా పనిచేసిన అధికారులు, ఉద్యోగులు మాత్రం తమపై ఏరకమైన చర్యలు ఉంటాయోనని ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.

రైతన్నలూ.. శభాష్

- మేలైన యాజమాన్య పద్ధతిలో నువ్వు పండించడం అభినందనీయం
- కలెక్టర్ దినేష్‌కుమార్


స్కోప్ సర్టిఫికెట్లు అందుకున్న శివరాంపురం రైతులతో కలెక్టర్ దినేష్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు

ఒంగోలు (కలెక్టరేట్), జూన్ 8 : పొలంబడి, మేలైన వ్యవసాయ సాగు పద్ధతులతో నువ్వులు పండించిన విధానం అభినందనీయమని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. తాళ్లూరు మండలం శివరాంపురంలోని 15మంది రైతులు పండించిన 150 క్వింటాళ్ల నువ్వులను యురేకా ఎనలిటికల్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ (బెంగళూరు) పరీక్షించి మంచి ఉత్పత్తులుగా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో గ్లోబల్ మార్కెటింగ్ సంస్థ, ఏపీ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ ఆమోదించి ఇచ్చిన స్కోప్ సర్టిఫికెట్లను శనివారం కలెక్టర్ బంగ్లాలో దినేష్‌కుమార్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంట కాలంలో 14 వారాలపాటు శివరాంపురం గ్రామంలో ఎంపిక చేసిన రైతులు పొలాల్లో విత్తనం నుంచి విక్రయం వరకు మేలైన సాగు పద్ధతులను అనుసరించారన్నారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు సాగు ఖర్చులు రూ.12వేలు కాగా సరాసరి దిగుబడి నాలుగు నుంచి ఐదు క్వింటాళ్లు వచ్చిందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధర కంటే ఎక్కువ సదరు ఉత్పత్తులకు వచ్చినందున ఎకరాకు రూ.40వేల నుంచి రూ.50వేల ఆదాయం లభించిందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి సాగు డీపీఎం సుభాషిణి, తాళ్లూరు ఏవో ప్రసాదరావు, శశికళ, శ్రీనివాసనాయక్, రాజశేఖర్‌రెడ్డి, రైతులు శివపార్వతి, అనిత పాల్గొన్నారు.

కన్నవారికి దగ్గరవుతుందనే..

- చిన్నారి శాన్విరెడ్డిని పెంచిన వారే చంపేశారు!
- కేసును ఛేదించిన పోలీసులు
- భార్యాభర్తల అరెస్టు
- వివరాలను వెల్లడించిన డీఎస్పీ బాలసుందరరావు

వివరాలు లోపలి పేజీల్లో..

ఉద్యోగం ఉంటుందా.. ఊడుతుందా?

- అవుట్ సోర్సింగ్ పద్ధతిన ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న బాలినేని బ్యాచ్
- నాయకుల సేవలో ఉంటూ ఐదేళ్లుగా ఆప్కాస్ ద్వారా జీతాలు
- అత్యధికంగా కార్పొరేషన్‌లో 200 మంది


రెండ్రోజుల క్రితం కార్పొరేషన్ పారిశుధ్య విభాగం సిబ్బందితో సమావేశమైన కమిషనర్

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 8 : అధికారాన్ని అడ్డుపెట్టుకుని పలుప్రభుత్వ శాఖల్లో వైసీపీ కార్యకర్తలకు అవుట్ సోర్సింగ్ పద్ధతిన కట్టబెట్టిన ఉద్యోగాలు ఇప్పుడు ఉంటాయా? ఊడతాయా? అన్న అనుమానం అందరిలో నెలకొంది. మరలా వైసీపీ ప్రభుత్వం వస్తుంది, తమ ఉద్యోగాలకు ఎలాంటి ఢోకా లేదని ధీమాగా ఉన్న వారిలో ఆందోళన మొదలైంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయంపాలవడంతో తమ ఉద్యోగాలు పోతాయన్న భయం వారిలో పట్టుకుంది. ఇప్పటికే కొందరు తమకు తెలిసిన టీడీపీ నేతలను ప్రసన్నం చేసుకునిలో పనిలో ఉన్నారు. ప్రత్యేకించి ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో వైసీపీ కార్యకర్తలైన సుమారు 200 మందిని గడిచిన ఐదేళ్లుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో తీసుకున్నారు. వీరంతా పారిశుధ్య కార్మికులు, మేస్త్రీలు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అటెండర్లుగా పనిచేయాల్సి ఉంది. దీంతోపాటు డ్వామా, రిజిస్ట్రార్, వైద్యారోగ్య, ఇతర పలు ప్రభుత్వ శాఖల్లోనూ వైసీపీ నేతల సిఫార్సుతో ఉద్యోగాల్లో చేరిన వారు వందల సంఖ్యలోనే ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది ఐదేళ్లుగా వైసీపీ సేవలో తరించారు. కార్పొరేషన్‌లో పనిచేయాల్సిన వారిలో చాలా మంది ఒక్కరోజు కూడా కార్యాలయం ముఖం చూడలేదు. పారిశుధ్య కార్మికులుగా రికార్డుల్లో ఉన్న వారితో అధికారులు చీపురు పట్టించలేదు. పార మట్టి కూడా తీయించలేదు. వారికి ప్రతిరోజూ హాజరువేసి నెలనెలా రూ.వేలల్లో వేతనాలు చెల్లిస్తూ వచ్చారు. వీరంతా పూర్తికాలం వైసీపీ కార్యకర్తలుగా పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ నేతల పనులకే పరిమితమయ్యారు. అయితే ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ బాలినేని మనుషులు కావడంతో చూసీచూడనట్లు వ్యవహరించారు.

తొలగింపునకు రంగం సిద్ధం

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఉద్యోగాల్లో చేరి విధులకు దూరంగా ఉంటున్న వారిపై అధికారులు దృష్టి సారించారు. ఇందుకు సంబంధించి కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ గురువారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఎవరెవరు.. ఎక్కడెక్కడ పనిచేస్తున్నారు? అన్న వివరాలను సేకరించినట్లు సమాచారం. పనిచేయని వారిని తొలగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాగే డ్వామా, రిజిస్ట్రార్, వైద్యారోగ్య, ఇతర పలు ప్రభుత్వ శాఖల్లో వైసీపీ నేతల సిఫార్సు మేరకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు పొందిన వారి జాబితాలను సైతం అధికారులు సిద్ధం చేసినట్లు తెలిసింది. వైసీపీ నేతల సిఫార్సు మేరకు ఆప్కాస్ పద్ధతిన ఉద్యోగులుగా చేరి, నాయకుల సేవలో కాలాన్ని నెట్టుకొచ్చిన వారిని కచ్చితంగా తొలగిస్తారన్న చర్చ సాగుతోంది.


ఒంగోలులో రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు

రామోజీరావుకు టీడీపీ ఘన నివాళి

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 8 : ఈనాడు సంస్థల అధిపతి చెరుకూరి రామోజీరావు మృతి పట్ల తెలుగుదేశం పార్టీశ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. శనివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్.విజయ్‌కుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డితోపాటు, వై.పాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు మరణం అందరినీ కలిచివేసిందన్నారు. తెలుగు పాత్రికేయతకు రామోజీరావు విశ్వసనీయత జోడించారని, మీడియా రంగానికి ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని తూర్పుకమ్మపాలెంలో 7, 8 డివిజన్ పరిధిలోని పార్టీశ్రేణులు రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, సంద్రపాటి వర్ష్‌వర్త్ పాల్గొన్నారు.

జడ్పీ నిధులు వైసీపీ నాయకులకు పందేరం

- అరకొర మట్టి పనులతో కోట్లాది రూపాయలు స్వాహా
- విచారణ చేయించాలని టీడీపీ డిమాండ్

దర్శి, జూన్ 8 : దర్శి నియోజకవర్గంలో జడ్పీ నిధులను వైసీపీ నాయకులకు పందేరం చేశారు. 90శాతం పనులు నామినేషన్ పద్ధతిలో కేటాయించారు. మట్టి పనుల్లో నాలుగు తట్టలు మట్టి చల్లి వైసీపీ నాయకులు లక్షలాది రూపాయలు బిల్లులు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పూర్తిస్థాయిలో పనులు చేయకపోయినప్పటికీ నాయకుల ఒత్తిడి మేరకు అధికారులు కిక్కురుమనకుండా బిల్లులు చేశారు. జడ్పీ ఛైర్‌పర్సన్ కుమారుడు దర్శి నియోజకవర్గంలో పోటీచేయాలన్న ఆలోచనతోనే అధికశాతం నిధులు ఇక్కడికే కేటాయించారని టీడీపీ కూటమి నాయకులు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే గత మూడేళ్లుగా 90శాతం మట్టి పనులకు నిధులు కేటాయించి కార్యకర్తలకు దోచి పెట్టారని విమర్శిస్తున్నారు.

రూ.26.92కోట్లు విడుదల

2019 నుంచి 2023 సంవత్సరం వరకు జిల్లా మొత్తానికి 1,589 పనులకు రూ.74.94 కోట్లు విడుదల చేశారు. అందులో దర్శి నియోజకవర్గానికి అత్యధికంగా 516 పనులకు రూ.26.92 కోట్లు కేటాయించారు. అన్నిగ్రామాల్లో ఎందుకూ ఉపయోగపడని చోట్ల అధికశాతం మట్టిరోడ్లకు నిధులు వినియోగించారు. నామినేషన్ పద్ధతి మీద వైసీపీ కార్యకర్తలకు దోచి పెట్టేందుకు ఒక్కో పనిని రూ.5లక్షల చొప్పున విభజించి కేటాయించారు. ముఖ్య నాయకులకు ఒక్కొక్కరికి నాలుగైదు పనులు కట్టబెట్టి ఎక్కువ లబ్ధి చేకూరేవిధంగా చేశారు. ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఎన్ని పనులు ఎవరికి కేటాయించారో, ఎక్కడ పనులు చేశారో అన్న విషయాలను కూడా అధికారులు చెప్పకుండా గోప్యంగా ఉంచారు. ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జడ్పీ నిధుల ద్వారా కేటాయించిన పనుల వివరాలు బయట పడ్డాయి. నిర్వహించిన పనుల జాబితా చూస్తే అన్నీ మట్టి పనులే ఉన్నాయి. అక్కడక్కడా సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, పేరుకు చెప్పుకోవడానికి తక్కువ సంఖ్యలో ప్రహరీ గోడల నిర్మాణం, గ్రావెల్ లెవలింగ్ వంటివి ఉన్నాయి.

బిల్లులను నిలిపివేయాలి

జడ్పీ నిధుల ద్వారా అడ్డగోలుగా చేసిన పనులకు బిల్లులు నిలిపివేయాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ కార్యకర్తల జేబులు నింపేందుకు పనులు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ కుమారుడు ఇక్కడ పోటీచేసే ఆలోచనతో ముందస్తు ప్రణాళికలో భాగంగా జడ్పీ నిధులను వైసీపీ కేడర్‌కు దోచిపెట్టారని వారు విమర్శిస్తున్నారు. అక్రమాలను నిగ్గుతేల్చేందుకు విజిలెన్స్ అధికారుల ద్వారా విచారణ చేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని టీడీపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు.

భూబకాసురుడికి బుద్ధిచెప్పారు!

- ఆక్రమించిన భూమిని వెనక్కి లాక్కున్న బాధితులు
- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 100మంది ఎస్సీలకు ఇళ్లపట్టాలు
- వైసీపీ పాలన రాగానే అందులో ఆ పార్టీకి చెందిన రౌడీషీటర్ పాగా
- ఐదేళ్లుగా పాగాకు సాగు
- పట్టాదారులకు బెదిరింపులు
- మళ్లీ తెలుగుదేశం విజయం సాధించడంతో లబ్ధిదారుల తిరుగుబాటు


ఇళ్ల పటాల కోసం ఇచ్చిన స్థలాన్నిస్వాధీనం చేసుకొని పాకలు వేసుకున్న ఎస్సీ మహిళలు

కొండపి, జూన్ 8 : ఎస్సీలకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చిన భూమిలో రౌడీషీటర్ అయిన వైసీపీ నేత పాగా వేశాడు. ఐదేళ్లుగా దర్జాగా పొగాకు సాగు చేసుకుంటున్నాడు. ఇదేమిటని ప్రశ్నించిన వారిని బెదిరించాడు. దీంతో ఇంతకాలం మిన్నకున్న లబ్ధిదారులు ఇప్పుడు టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడంతో తిరుగుబాటు చేశారు. తమకు గతంలో పట్టాలు ఇచ్చిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన మండలంలోని పెట్లూరులో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామంలోని ఎంపీ స్కూల్ పక్కన దాదాపు 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో గతంలో చింతచెట్లు ఉండేవి. 2018లో టీడీపీ ప్రభుత్వం వాటిని తొలగించి ఎస్సీలకు పట్టాలు ఇచ్చింది. అప్పట్లో ఇది గ్రామానికి చెందిన రైతుల ఆధీనంలో ఉండగా వారంతా ఎస్సీలకు ఇచ్చేందుకు లిఖితపూర్వకంగా అంగీకారం తెలిపారు. పట్టాలు ఇచ్చిన అనంతరం 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామానికి చెందిన ఆపార్టీ నాయకుడు, రౌడీషీటర్ కల్లూరి హరిబాబు బలవంతంగా ఆ భూమిని ఆక్రమించుకున్నాడు. అందులో ఐదేళ్లుగా పొగాకు సాగు చేసుకుంటున్నాడు. ఎస్సీలు పలు దఫాలు ప్రశ్నించగా వారిని బెదిరించాడు. కేసులు పెడతానని భయపెట్టడంతో చేసేదేమీలేక ఎస్సీలు మిన్నకుండిపోయారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ భూమిలోకి పట్టాదారులు ప్రవేశించారు. టీడీపీ నాయకులు మూలె కోటేశ్వరరావు, బొల్లినేని నరసింహం, గుజ్జుల శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో గ్రామానికి చెందిన ఎస్సీలు రంపతోటి ప్రసాద్, రంపతోటి రామారావు, ఆరెతోటి కోటేశ్వరమ్మ, గోవిందమ్మ తదితరుల ఆధ్వర్యంలో 100 మందికిపైగా ఆ భూమిలో శనివారం పాకలు వేశారు. ప్రస్తుతం తాము ఒకే ఇంట్లో మూడు, నాలుగు కాపురాలు ఉంటున్నామని, తమ స్థలం ఇళ్లకు ఆనుకుని ఉన్నా వైసీపీ నాయకుడి బెదిరింపులతో చేసేదేమీ లేక మిన్నకుండిపోయామన్నారు. ఎమ్మెల్యే స్వామి తమకు ఇళ్లు మంజూరు చేయిస్తే ఈదఫా పక్కా రోడ్లు వేసుకుని గృహాలు నిర్మించుకుంటామని వారు తెలిపారు.

ముగిసిన 'పది' మూల్యాంకనం

ఒంగోలు(విద్య), జూన్ 8 : స్థానిక డీఆర్ఆర్ఎం మునిసిపల్ హైస్కూలులో ఈనెల 6న ప్రారంభమైన పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం శనివారంతో ముగిసింది. తెలుగు, హిందీ, ఇంగ్లీషు, ఫిజికల్ సైన్స్, బయాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. మూల్యాంకనానికి 6నుంచి 9వతేదీ వరకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ అవకాశం ఇచ్చినా ఒక రోజు ముందుగానే మూల్యాంకనాన్ని ముగించారు. కాగా గణితం సబ్జెక్టు జవాబు పత్రాల మూల్యాంకనం శనివారం ప్రారంభమైంది. ఈ జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో ట్యాబ్‌ల ద్వారా ఉపాధ్యాయులు ఇళ్ల వద్దనే మూల్యాంకనం చేస్తారు. ఒంగోలు డీఆర్ఆర్ఎం మునిసిపల్ హైస్కూలులో జవాబు పత్రాల స్కానింగ్ కోసం ప్రత్యేకంగా స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థి వివరాలు ఉన్న పార్ట్-1 మినహా మిగతా జవాబు పత్రం మొత్తం స్కానింగ్ చేస్తారు. విద్యార్థి వివరాలను గోప్యంగా ఉంచేందుకు పార్ట్-1ను కనిపించకుండా స్కానింగ్ చేస్తున్నారు. స్కానింగ్ పూర్తయిన జవాబు పత్రాలను ఎంపిక చేసిన గణితం ఉపాధ్యాయుల లాగిన్‌కు పంపిస్తున్నారు. వారు లాగిన్‌ను ఓపెన్ చేసి జవాబు పత్రాలను దిద్ది ఆన్‌లైన్‌లోనే మార్కులు వేస్తారు.

ఓపెన్ స్కూలు పరీక్షలు పూర్తి

ఒంగోలు(విద్య), జూన్ 8 : జిల్లాలో ఈనెల 1నుంచి జరుగుతున్న ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు శనివారం ముగిశాయి. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. పరీక్ష చివరి రోజు శనివారం 1,139 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 999 మంది హాజరు కాగా 140 మంది గైర్హాజరయ్యారు. 10వ తరగతి సోషల్ స్టడీస్ పరీక్షకు 459 మంది విద్యార్థులకు 374 మంది హాజరు కాగా 85 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ కెమిస్ట్రీ పరీక్షకు 74 మందికి గాను 663 మంది పరీక్షకు హాజరు కాగా 81 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ ఎకనామిక్స్ పరీక్షకు 395 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 336 మంది రాగా 59 మంది గైర్హాజరయ్యారు. ఓపెన్ స్కూలు పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం గుంటూరులో జరగనుంది.



ఎమ్మెల్యే జనార్దన్‌ను అభినందిస్తున్న డీఎస్సీ మినిమం స్కేలు టీచర్లు

ఎమ్మెల్యే జనార్దన్‌ను కలిసిన టీచర్లు

ఒంగోలు(విద్య), జూన్ 8 : ఒంగోలు శాసనసభ్యులుగా ఘన విజయం సాధించిన దామచర్ల జనార్దన్‌రావును 1998 డీఎస్సీ మినిమంటైం స్కేలు టీచర్లు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు జనార్దన్‌ను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1998 డీఎస్సీ టీచర్లకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు, గౌరవాధ్యక్షుడు వీరయ్య, బాచిన పూర్ణ, రాజభూషణ్, ఎంఎల్ఎస్ శాస్త్రి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

విద్యాశాఖ సిబ్బంది..

శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌ను విద్యాశాఖ సిబ్బందికి కలిసి అభినందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఏపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు టీ. పద్మకుమారి, జిల్లా అధ్యక్షుడు బాలాజీ, ఆఫీస్ బేరర్లు ఎంవీ రమణయ్య, జి. పాండురంగారావు, జ్ఞానేశ్వర్, ఏవీ సురేంద్ర, సురేష్, టి.మాధవీలత, సుశీల, రామారావు, శివలీల, రిటైర్డ్ ఏడీ ఎ. స్వాములు తదితరులు ఉన్నారు.



ఉప్పుగుండూరులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి

తెలుగుదేశం విజయంతో మొక్కు చెల్లింపులు

నాగులుప్పలపాడు, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం గెలుపొందడంతో ఆ పార్టీ నాయకులు తమ మొక్కులు చెల్లించుకొన్నారు. ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బెల్లం శ్రీనివాసరావు (కొమ్ము) ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి మొక్కుకొన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద 116 టెంకాయలు కొట్టి బెల్లం శ్రీనివాసరావు (కొమ్ము) తన మొక్కు చెల్లించుకొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి పాల్గొన్నారు. తొలుత దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పాలభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వీరయ్య చౌదరి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లు రాష్ట్రంలో రాక్షస, అసమర్ధ పాలన సాగించిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు, ఐటీడీపీ మండల అధ్యక్షులు బెల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, మండల రైతు ఉపాధ్యక్షులు మున్నంగి పున్నారెడ్డి, కనగాల శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షులు బి.సెల్వం, ఎస్‌టీసెల్ అధ్యక్షులు పొట్లూరి నాగమల్లేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తెలగతోటి జాన్సన్, అమరా రామకృష్ణ, బెల్లం నమ్మయ్య, గోగినేని శేషగిరి, గోగినేని ఆంజనేయులు, బీసీ నాయకులు కుంచాల నాగరాజు, మసిముక్కు భాస్కర్, ఒమ్మెవరం సర్పంచ్ పాలపర్తి బాలకోటి, కొమ్మలపాటి సురేష్, జనసేన నాయకులు బాలిశెట్టి నాగేశ్వరరావు, పెంట్యాల శ్రీనివాసరావు, కిరణ్, బీజేపీ నాయకులు ఎస్. పాండురంగారావు, ఆత్మకూరు వాసు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

వైసీపీ అనుకూల ఫీల్డ్ అసిస్టెంట్‌లలో ఆందోళన

- తొలగింపు ఖాయమని ప్రచారం

టంగుటూరు, జూన్ 8 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లలో ఆందోళన నెలకొంది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ జెండా పట్టుకొని తిరిగిన వారిపై కత్తి వేలాడుతోంది. తమను తొలగించడం ఖాయమని వారంతా భావిస్తున్నారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలుండగా 16చోట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. కొణిజేడు, కాకుటూరివారిపాలెం గ్రామాలకు మాత్రం లేరు. ఈ రెండు గ్రామాల వైసీపీ ప్రజాప్రతినిధులు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు ఎవ్వరి పేరును సిఫార్సు చేయకపోవడంతో రెండేళ్ల నుంచి ఖాళీగా ఉన్నాయి.

మండలంలో ప్రస్తుతం పనిచేస్తున్న వారిలో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు నిజాయితీగా విధులు నిర్వర్తిస్తుండగా, మరికొందరు వైసీపీ కార్యకర్తల్లా కొనసాగారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తుందని, తమ ఉద్యోగాలకు ఎలాంటి ఢోకా ఉండదని విర్రవీగారు. కానీ ఇప్పుడు టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో ఉద్యోగాలు ఊడతాయన్న భయం వారిలో పట్టుకుంది. అలాగే వారిని తొలగించడం ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో ఇప్పటికే కొందరు కన్పించకుండా తిరుగుతుండగా, మరికొందరు టీడీపీ నేతలను ప్రసన్నం చేసుకొని ఉద్యోగాలను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు.



టీడీపీ కార్యాలయంలో తనను కలిసేందుకు వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్

ఎమ్మెల్యేగా ఎన్నికైన దామచర్ల జనార్దన్‌ను శనివారం ఒంగోలు టీడీపీ కార్యాలయంలో వివిధ వర్గాలకు చెందిన వారు కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.



ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలుపుతున్న సరస్వతి విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి

ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

- జిల్లాలో సుమారు రూ. 11 కోట్ల బకాయిలు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లపై ఆ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులు, లైబ్రరీ సెస్‌లు వసూళ్లలో నిర్లిప్తత ఏర్పడింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఈ ఏడాది మార్చితో ముగియడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 11 కోట్ల వరకు ఇంటి పన్నులు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలోని 729 గ్రామ పంచాయతీల్లో రూ. 38.83 కోట్లు ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉండగా రూ. 27.44 కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఇంకా రూ. 11.39 కోట్ల మేర బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈనేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి ఇంటి పన్నులు, లైబ్రరీ సెస్‌తో పాటు ఇతర పన్నులపై దృష్టి సారించారు. ఇప్పటికే ఆమె డివిజనల్ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈనెలాఖరులోపు నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. గ్రామ పంచాయతీల వారీగా సమీక్షించి అధిక మొత్తంలో బకాయిలు పెండింగ్‌లో ఉన్న పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ఆయా పంచాయతీల్లో పన్నుల వసూళ్లలో జాప్యం ఎందుకు జరిగిందనే అంశాన్ని కూడా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ప్రధానంగా ఇంటి పన్నుల వసూళ్లలో పంచాయతీ కార్యదర్శులు నిర్లిప్తత వీడి సత్వరమే పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు సమాచారం. ఇప్పటి వరకు ఎన్నికల విధుల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల కోడ్ ముగిసినందున పంచాయతీ విధులపై దృష్టి పెట్టి పనిచేయాలని సూచించినట్లు తెలిసింది.

నేడు జేవీవీ జోనల్ స్థాయి వర్క్‌షాపు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : ఒంగోలులోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివారం జన విజ్ఞాన వేదిక జోనల్ స్థాయి వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు జేవీవీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండ్లా శ్రీనివాసులు, సీహెచ్ జయ ప్రకాష్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల కమిటీ సభ్యులు, ఎంపిక చేసిన ప్రతినిధులు ఈ వర్క్‌షాపులో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం. గేయానంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావుతో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

పాలిటెక్నిక్ భవనానికి మరమ్మతులు

కొత్తపట్నం(ఒంగోలునగరం) జూన్ 8: మండలంలోని ఈతముక్కల మహిళా పాలిటెక్నిక్ భవన మరమ్మతులకు ప్రభుత్వం రూ. 1.35 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో కళాశాలలో అవసరమైన పనులు చేపట్టనున్నారు. పనుల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం రహదారులు భవనాల శాఖకు అప్పగించింది. పనుల నిర్వహణకు సంబంధించిన టెండర్ పూర్తయ్యింది. త్వరలోనే ఈపనులను ప్రారంభించనున్నారు. ఈ నిధులతో భవనానికి మరమ్మతులు చేయటంతో పాటు కళాశాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించనున్నారు.

స్వామికి టీడీపీ నాయకుల అభినందనలు

టంగుటూరు, జూన్ 8 : మండలంలోని తూర్పునాయుడుపాలెం సమీపంలోని ఐవోసీ ఎదురుగా ఉన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని శనివారం టంగుటూరు టీడీపీ నాయకులు కలిశారు. ఆయన్ను అభినందలతో ముంచెత్తారు. అనంతరం సన్మానించారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు మక్కెన హరిబాబు, మక్కెన కోటేశ్వరరావు, కుందేటి వెంకట్రావు, యజమాని, నాయుడు, ఉపాధ్యాయుడు దామచర్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేని స్వామిని అభినందిస్తున్న టంగుటూరు టీడీపీ నాయకులు

అంగన్‌వాడీ కార్యకర్తల శుభాకాంక్షలు

కొండపి : ఐసీడీఎస్ కొండపి ప్రాజెక్ట్ పరిధిలోని పలు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే స్వామిని ఆయన నివాసంలో కలిశారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పలు అంగన్‌వాడీ సెంటర్‌లలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



స్వామిని సన్మానిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బీఎన్‌ను కలిసిన టీడీపీ, సీపీఐ నేతలు

మద్దిపాడు, జూన్ 8:సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్‌ను శనివారం పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ ఓగూరి నారాయణమ్మ, సీనియర్ నాయకులు ఓగూరి వెంకట శేషయ్య, సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, పావులూరు అంజయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన పెద్దకొత్తపల్లి గ్రామ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను కలిసి అభినందిస్తున్న నేతలు



ఎన్‌జీ రంగా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు

ఘనంగా రంగా వర్ధంతి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : రైతాంగ ఉద్యమ నిర్మాత, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సుదీర్ఘపార్లమెంటరీ జీవితం కలిగిన స్వర్గీయ ఆచార్య ఎన్‌జీ రంగా వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా కిసాన్ సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, డాక్టర్ నాదెండ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, అవనీంద్ర ప్రసాద్, కోటేశ్వరరావు, చుండూరి రంగారావు, దూళిపాళ్ల నారాయణ, మండవ శ్రీనివాసరావు, చిడిపోతు కోటేశ్వరరావు, నన్నూరి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

పాలిటెక్నిక్ అడ్మిషన్ల ఆప్షన్ల నమోదు ప్రారంభం

ఒంగోలు(విద్య), జూన్ 8 : ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌లో కీలకమైన ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను సవరించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 7నుంచి అడ్మిషన్ల కోసం విద్యార్థులు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభించారు. ఈనెల 10వతేదీ వరకు విద్యార్థులు స్థానాల కోసం ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. 11న ఆప్షన్లను మార్చుకోనేందుకు అవకాశం కల్పించారు. 13న అభ్యర్థులకు కళాశాలల్లో ప్రవేశాల కోసం సీట్లు కేటాయిస్తారు. 14నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాలిటెక్నిక్‌లలో విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తారు. 19లోపు సీట్లు పొందిన విద్యార్థులకు తమకు అడ్మిషన్ వచ్చిన కళాశాలల్లో చేరాలి. ఆ తేదీలోపు చేరకపోతే విద్యార్థి అడ్మిషన్ రద్దు అవుతుంది. ఆప్షన్లు నమోదు విద్యార్థులు ఒంగోలు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లోని హెల్ప్‌లైన్ సేవలను కూడా వినియోగిచుకోవచ్చు.

శ్రీవారిని దర్శించుకున్న మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తిరుమలలోని ఆలయంలో శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం చేసుకున్నారు. ఇటీవల జరిగిన ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున ఘన విజయం సాధించిన మాగుంట స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



వేంకటేశ్వరుని సన్నిధిలో ఎంపీ మాగుంట

కళారంగానికి మార్గదర్శకుడు రామోజీరావు

ఒంగోలు(కల్చరల్), జూన్ 8:ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం పట్ల పలు కళా, సాహిత్య, సాంస్కృతిక సంస్థల వారు శనివారం సంతాపాన్ని తెలియజేశారు. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం(నరసం) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తేళ్ల అరుణ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగభైరవ సాహిత్యపీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, సింహాద్రి జ్యోతిర్మయి, డాక్టర్ నూనె అంకమ్మ రావు, మారేపల్లి సూర్యకుమారి, యు.వి.రత్నం, బీరం అరుణ, కె.శాంతిలత, మహిళాభ్యుదయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

అటు ప్రకాశం జిల్లా రచయితల సంఘం (ప్రరసం) ఆధ్వర్యంలో స్థానిక రాజాపానగల్ రోడ్డులోని సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాని సంఘ అధ్యక్షుడు పొన్నూరి వేంకట శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముందుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, ముస్లిం రచయితల సంఘ అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, హుమయూన్ బాషా, అన్నువిజయకుమారి, నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ, పింగళి పూర్ణచంద్రరావు, మైనంపాటి సాయికుమార్, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, పాలూరి శివప్రసాద్, పొన్నలూరి జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు రామోజీరావు మృతికి గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు బి.బాలాజీ, కె.బాలచంద్రం, వేముల మాలకొండయ్య, దాసరి సుధాకర్ యాదవ్‌లు నివాళులర్పించారు. జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సీవీఎన్ రీడింగ్ రూములోని సంఘ కార్యాలయంలో రామోజీరావు సంతాప కార్యక్రమం జరిగింది. నాటక అకాడమి మాజీ డైరెక్టర్ ధేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాదు, డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ, ఏల్చూరి అనంతలక్ష్మి, ఎస్.కె.బాబు, కొప్పోలు వెంకటేశ్వర్లు, జెర్మియా తదితరులు పాల్గొన్నారు. ఇంకా పలువురు రామోజీరావు మృతికి సంతాపాన్ని తెలియజేశారు.



రామోజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నరసం నేతలు

రామోజీరావు మృతికి సంతాపం

ఒంగోలు(కలెక్టరేట్) : రామోజీరావు మృతి పట్ల ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు మాగుంట ప్రగాఢసంతాపాన్ని వ్యక్తం చేశారు.

- ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతికి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి రాష్ట్రానికి,దేశానికి తీరని లోటన్నారు.
- రామోజీరావుకు సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జీ వీరభద్రాచారి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి ప్రగాఢసంతాపాన్ని వ్యక్తం చేశారు.
- రామోజీరావు మృతి పట్ల జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తంచేశారు.



నివాళి అర్పిస్తున్న మద్దిపాడు టీడీపీ శ్రేణులు

మద్దిపాడు టీడీపీ కార్యాలయంలో..

మద్దిపాడు, జూన్ 8:ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతికి మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండవ జయంతి బాబు ఆధ్వర్యంలో రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటు పత్రికారంగంలో అటు సినీరంగంలో, వ్యాపారరంగంలో తనదైన నూతన ఒరవడిని సృష్టించిన ఘనత రామోజీరావుదని అన్నారు. కార్యక్రమంలో మండవ గోపీనాథ్, దేవబత్తిన ప్రసాద్, చింతల శ్రీనివాసరావు, అన్నమనేని సుబ్బారావు, మొనపాటి రామకృష్ణ, రావి ఉమామహేశ్వర రావు, మార్నేని సుబ్బారావు, రావిపాటి శేషయ్య రావి నరసింహారావు, నాయుడు బాలచందర్, ముల్లూరి మురళి పాల్గొన్నారు.

ఎంసీపీ భవన్‌లో...

ఒంగోలు(కలెక్టరేట్) : స్థానిక ఎంసీపీ భవన్‌లో ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు సంతాపసభ జరిగింది. అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కే మల్లేశ్వరి, కళాంజలి సుబ్బారావు, బొడ్డు శ్రీనివాసరావు, ఎం. రామకృష్ణ, కాలేషావలి, ఏడుకొండలు, ప్రతాప్‌రెడ్డి, సాంబశివరావు, అశోక్, కోరుకొండ సుబ్బారావు, పి.బాబు, మారుతి, అంగలకుర్తి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

రామోజీరావు మృతికి పోతుల సంతాపం

టంగుటూరు : ఈనాడు సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు మృతికి మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

చీమకుర్తిలో టీడీపీ నేతల నివాళి



రామోజీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న టీడీపీ చీమకుర్తి నేతలు

చీమకుర్తి: టీడీపీ ఆధ్వర్యంలో రామోజీరావుకు శనివారం ఘననివాళులు అర్పించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి సుబ్బారావు,గొట్టిపాటి రాఘవరావు,కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి రాంబాబు, ఉన్నం సుబ్బారావు, పూనాటి వెంకట్రావు, నెప్పలి సుబ్బారావు, ఎనికపాటి లక్ష్మీనరసయ్య, నర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎన్‌పాడులో

సంతనూతలపాడు : స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం రామోజీరావు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసినివాళులు అర్పించారు. నాయకులు బొమ్మాజీ అనిల్‌కుమార్, రవికుమార్ మండల టీడీపీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, సాధినేని శ్రీరామ్మూర్తి, వివరం గోవిందు, ఆర్.సురేష్, అంకమ్మశెట్టి, బద్రీనాథ్, రామదాసు, వెంకసుబ్బయ్య, గోపి పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో

నాగులుప్పలపాడు : రామోజీరావుకు టీడీపీ నాయకులు నివాళులర్పించారు. పత్రికా రంగంలో దిగ్గజాన్ని కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కనగాల శ్రీనివాసరావు, బి.సెల్వం, తెలగతోటి జాన్సన్, పొట్లూరి నాగమల్లేశ్వరరావు, శ్రీకాంత్, కుంచాల నాగరాజు, జనసేన నాయకులు పెంట్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వెల్లంపల్లి కేంద్రంలో జరుగుతున్న పొగాకు కొనుగోళ్లు

ముగిసిన 6 రౌండ్ల వేలం

- ఇప్పటి వరకు రూ.204 కోట్ల విక్రయాలు
- 8.09 మిలియన్ల పొగాకు అమ్మకాలు

సంతనూతలపాడు, జూన్ 8 మండలపరిధిలోని పేర్నమిట్ట సమీపంలోని ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారంతో 6 రౌండ్ల పొగాకు వేలం ప్రక్రియ ముగిసినట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 8.09 మిలియన్ల పొగాకు విక్రయాలు జరిగినట్లు తెలిపారు. దీనిలో బ్రైట్‌గ్రేడ్ 15.08 శాతం, మీడియం గ్రేడ్ 22.41 శాతం, తక్కువ గ్రేడ్ భాగం 61.99 శాతం విక్రయాలు జరిగాయి. ఇప్పటివరకు వచ్చిన సరాసరి ధర రూ.251.91లు పలుకగా అధికధర రూ.360, అత్యల్ప ధర రూ.205 వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు రూ.204 కోట్ల పొగాకు విక్రయాలు జరిగినట్లు తెలిపారు. 76రోజుల పాటు జరిగిన వేలంలో 46 కంపెనీలు పాల్గొన్నాయి.

పొగాకు గరిష్ఠ ధర రూ.300

ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారం అమ్మకాలకు గుర్వారెడ్డిపాలెం నుంచి 940 పొగాకు బేళ్లు రాగా 887 బేళ్లు అమ్ముడైనట్లు, 53 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. గరిష్ఠ ధర కేజీ రూ.330లు పలకగా, కనిష్ఠ ధర రూ.205, సరాసరి ధర రూ.284.14 వచ్చినట్లు తెలిపారు. వేలంలో 29 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వెల్లంపల్లిలో కిలో పొగాకు రూ. 330

మద్దిపాడు, జూన్ 8: వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో శనివారం పొగాకు కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కిలో ధర రూ.330 పలికింది. శనివారం చిలకలూరిపేట క్లస్టర్ నుంచి 792 పొగాకు బేళ్లు రాగా 720 బేళ్లు వ్యాపారులు కొనుగోలు చేశారు. అయితే గరిష్ఠ ధర రూ. 330 కాగా కనిష్ఠ ధర రూ. 205 పలికింది. సరాసరి ధర కిలోకు రూ. 277.60 వచ్చిందని వేలంకేంద్రం కార్యనిర్వహణాధికారి కోవి రామకృష్ణ తెలిపారు. రైతులు నాణ్యమైన పొగాకును వేలం కేంద్రానికి తీసుకురావాలని, దానికి గిట్టుబాటు ధర ఉంటుందని ఆయన సూచించారు.



ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌కు అభినందనలు తెలుపుతున్న నాయకులు

నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి

- ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

సంతనూతలపాడు, జూన్ 8: ఇకనుంచి సంతనూతలపాడు నియోజక వర్గ అభివృద్ధిపైనే దృష్టిపెడతానని సంతనూతలపాడు ఎమ్మెల్యేగా గెలుపొందిన బీఎన్ విజయ్‌కుమార్ అన్నారు. ఆయనకు అభినందనలు తెలిపేందుకు మండల టీడీపీ నాయకులు పలువురు ఒంగోలులోని బీఎన్ నివాసంలో శనివారం విజయ్‌కుమార్ కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మద్దినేనిహరి బాబు, నాయకులు చెరుకూరి హరికృష్ణ, మట్టాపోలిశెట్టి, బొల్లినేనిమధు, చెన్నారావు, ఆర్.సురేష్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

నేలటూరులో ఉద్రిక్తత

● యువకుల మధ్య ఘర్షణ ● పోలీస్ పికెట్ ఏర్పాటు

మద్దిపాడు, జూన్ 8: నేలటూరులో ఇద్దరు యువకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల కథనం మేరకు శనివారం నేలటూరు గ్రామానికి చెందిన ఓడెల ఏసు తనను సంతోష్ అనే వ్యక్తి ఫోన్లో అసభ్యపదజాలంతో మాట్లాడుతున్నాడంటూ ఘర్షణకు దిగారు. దీంతో దళితవాడలో ఇరువురు కుటుంబసభ్యుల మధ్య గొడవ చోటుచేసుకుంది. గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించటంతో వారు రంగంలోకి దిగారు. మద్దిపాడు ఎస్సై మహేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపుచేశారు. దీంతో గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటుచేశారు. ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై మహేష్ హెచ్చరించారు.

జిల్లాలో 19.3 మి.మీ. వర్షపాతం నమోదు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. శనివారం ఉదయానికి గడిచిన 24 గంటలోల 19.3 మి.మీ. వర్షపాతం నమోదైంది. గిద్దలూరు 140.8, టంగుటూరు 64.4, దోర్నాల 48.8, చీమకుర్తి 48.0, మర్రిపూడి 46.2, తర్లుపాడు 37.8, పుల్లలచెరువు 30.6, సింగరాయకొండ 29.8, కొండపి 28.4, జరుగుమల్లి 27.6, అర్ధవీడులో 26.8మి.మీ. వర్షపాతం నమోదైంది. పొన్నలూరు 24.2, పామూరు 23.6, పీసీపల్లి 22.2, సంతనూతలపాడు 18.2, ముండ్లమూరు 17.4, రాచర్ల 17.2, పొదిలి 14.2, కొత్తపట్నం 12.8, నాగులుప్పలపాడు 12.6, కంభం 11.0, కొనకనమిట్ల 10.0 మి.మీ. వర్షపాతం నమోదు కాగా మిగిలిన మండలాల్లో కొద్దిపాటి జల్లులు పడ్డాయి.

కొండచిలువ కలకలం

గిద్దలూరు, జూన్ 8 : రాచర్ల మండలం సంగపేట గ్రామానికి చెందిన డి.రసూల్ అనే రైతుకు చెందిన గడ్డివామిలో కొండచిలువ కనిపించింది. వామిలో వాముదొడ్డిలో అటూ ఇటూ తిరుగుతుండడంతో రైతుతోపాటు చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. సమాచారం మేరకు అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని కొండచిలువను పట్టుకుని సమీప అటవీప్రాంతంలో వదిలిపెట్టారు.

టంగుటూరు మండలంలో టీడీపీకి 5,161 ఓట్ల ఆధిక్యం

● అత్యధిక గ్రామాల్లో భారీ మెజారిటీలు

టంగుటూరు, జూన్ 8 : మండలంలో తెలుగుదేశం పార్టీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి 5,161 ఓట్ల మెజారిటీ సాధించారు. మండలంలోని 18 పంచాయతీల్లో 62 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు మొత్తం 18,529 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి డాక్టర్ స్వామికి 23,690 ఓట్లు లభించాయి. మండలంలోని గ్రామాల్లో బూత్‌ల వారీగా ఓట్ల పోలింగ్ వివరాలను పరిశీలిస్తే మండలంలోని కొణిజేడులోని బూత్ నెం: 161లో టీడీపీకి 301 ఓట్లు, వైసీపీకి 551 ఓట్లు వచ్చాయి. ఇక్కడ వైసీపీకి 250 మెజారిటీ దక్కింది. కొణిజేడు బూత్ నెం:162లో టీడీపీకి 496, వైసీపీకి 314 ఓట్లు వచ్చాయి. ఇక్కడ టీడీపీకి 182 ఓట్ల అధిక్యం లభించింది. అదేగ్రామంలోని బూత్ నెం: 163లో టీడీపీకి 533, వైసీపీకి 293 పడ్డాయి. ఈబూత్‌లో టీడీపీకి 240 ఓట్ల ఆధిక్యం వచ్చింది. బూత్ నెం:164లో టీడీపీకి 374, వైసీపీకి 261 ఓట్లు వచ్చాయి. అక్కడ టీడీపీకి 113 ఓట్ల మెజారిటీ దక్కింది. పొందూరులోని బూత్ నెం: 165లో టీడీపీ 486, వైసీపీకి 324 పోల్ కాగా.. టీడీపీకి 162 ఓట్ల మెజారిటీ లభించింది. అదే గ్రామంలోని బూత్ నెం:166లో టీడీపీకి 507, వైసీపీకి 395ఓట్లు వచ్చాయి. టీడీపీకి 112 ఓట్ల మెజారిటీ లభించింది. బూత్ నెం:167లో టీడీపీకి 541ఓట్లు, వైసీపీకి 446 ఓట్లు రావడంతో టీడీపీకి 95 ఓట్ల మెజారిటీ సాధించింది. ఎంనిడమలూరులోని బూత్ నెం: 168లో టీడీపీకి 437. వైసీపీకి 298ఓట్లు పోలయ్యాయి. టీడీపీ 139 ఓట్ల ఆధిక్యం సాధించింది. అదేగ్రామంలోని బూత్ నెం: 169లో టీడీపీకి 449, వైసీపీకి 471 ఓట్లు పడ్డాయి. వైసీపీకి 22 ఓట్ల ఆధిక్యం వచ్చింది. బూత్ నెం:170లో టీడీపీకి 427 పడగా, వైసీపీకి 512 ఓట్లు పడగా.. వైసీపీకి 85 ఓట్ల ఆధిక్యం లభించింది. మర్లపాడులోని బూత్ నెం:171లో టీడీపీకి 398, వైసీపీకి 204 ఓట్లు వచ్చాయి. ఇక్కడ టీడీపీకి 194 ఓట్ల మెజారిటీ దక్కింది. అదేగ్రామంలోని బూత్ నెం: 172లో టీడీపీకి 441 ఓట్లు రాగా, వైసీపీకి 154 మాత్రమే పోలయ్యాయి. ఈబూత్‌లో టీడీపీకి 287ఓట్ల ఆధిక్యం లభించింది. బూత్ నెం: 173లో టీడీపీకి 391, వైసీపీకి 527 ఓట్లు పోలవగా.. వైసీపీకి 136 ఓట్ల మెజారిటీ వచ్చింది.

కందులూరులో..

బూత్ నెం: 174లో టీడీపీకి 315, వైసీపీకి 373 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ వైసీపీ 58 ఓట్ల ఆధిక్యం సాధించింది. అదేగ్రామంలోని బూత్ నెం:175లో టీడీపీకి 297, వైసీపీకి 260ఓట్లు పోలయ్యాయి. ఈబూత్‌లో టీడీపీకి 37 ఓట్ల మెజారిటీ వచ్చింది. బూత్ నెం: 176లో టీడీపీకి 503, వైసీపీకి 473 లభించగా.. టీడీపీకి 30 ఓట్ల మెజారిటీ దక్కింది. శివపురంలోని బూత్ నెం:177లో టీడీపీకి 219, వైసీపీకి 142 ఓట్లు రాగా.. టీడీపీకి 77ఓట్ల ఆధిక్యం వచ్చింది. మర్లవరప్పాడులోని బూత్ నెం: 178లో టీడీపీకి 458, వైసీపీకి 471 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ వైసీపీకి 13 ఓట్ల ఆధిక్యం లభించింది. కారుమంచిలోని బూత్ నెం: 179లో టీడీపీకి 353. వైసీపీకి 385 ఓట్లు రాగా.. వైసీపీకి 32 ఓట్ల మెజారిటీ వచ్చింది. అదేగ్రామంలోని బూత్ నెం: 180లో టీడీపీకి 259, వైసీపీకి 302 వచ్చాయి. ఇక్కడ వైసీపీ 43 ఓట్ల ఆధిక్యం సాధించింది. బూత్ నెం: 181లో టీడీపీకి 159, వైసీపీకి 237 ఓట్లు పోలయ్యాయి. వైసీపీ 78 ఓట్ల మెజారిటీ సాధించింది. బూత్ నెం: 182లో టీడీపీకి 216. వైసీపీకి 224 రాగా.. వైసీపీ 8 ఓట్ల ఆధిక్యం సాధించింది. బూత్ నెంబర్ 183లో టీడీపీకి 326, వైసీపీ కి 346 ఓట్లు లభించగా.. వైసీపీకి 20 ఓట్లు ఎక్కువ వచ్చాయి. జయవరంలోని పోలింగ్ బూత్ నెం: 184లో టీడీపీకి 191, వైసీపీకి 307 ఓట్లు పడ్డాయి. వైసీపీకి 116 ఓట్ల ఆధిక్యం లభించింది. అదేగ్రామంలోని బూత్ నెం: 185లో టీడీపీకి 280, వైసీపీకి 384ఓట్లు పోలయ్యాయి. ఈబూత్‌లో వైసీపీకి 104 ఓట్ల మెజారిటీ వచ్చింది. కాకుటూరివారిపాలెంలోని పోలింగ్ బూత్ నెం: 186లో టీడీపీకి 596, వైసీపీకి 180 ఓట్లు రాగా.. టీడీపీకి 416 ఓట్ల మెజారిటీ లభించింది. కాకుటూరివారిపాలెంలోని పోలింగ్ బూత్ నెం: 187లో టీడీపీకి 372. వైసీపీకి 346 ఓట్లు వచ్చాయి. ఈబూత్‌లో టీడీపీకి 26 ఓట్ల మెజారిటీ దక్కింది. జమ్ములపాలెంలోని బూత్ నెం: 188లో టీడీపీకి 366, వైసీపీకి 182 ఓట్లు లభించాయి. ఇక్కడ టీడీపీ 184 ఓట్ల ఆధిక్యం సాధించింది. అదేగ్రామంలోని పోలింగ్ బూత్ నెం: 189లో టీడీపీకి 385, వైసీపీకి 189 ఓట్లు వచ్చాయి. టీడీపీకి 196 ఓట్ల మెజారిటీ లభించింది. బూత్ నెం: 190లో టీడీపీకి 311. వైసీపీకి 218 ఓట్లు రాగా.. టీడీపీకి 93 ఓట్ల ఆధిక్యం వచ్చింది. పోలింగ్ బూత్ నెం:191లో టీడీపీకి 202, వైసీపీకి 386 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ వైసీపీ 184 ఓట్ల ఆధిక్యం సాధించింది. రావివారిపాలెం పోలింగ్ బూత్ నెం:192లో టీడీపీకి 332, వైసీపీకి 172 ఓట్లు లభించగా.. టీడీపీ 160 ఓట్ల మెజారిటీ సాధించింది. వెంకటాయపాలెంలోని బూత్ నెం:193లో టీడీపీకి 139, వైసీపీకి 177 ఓట్లు రాగా.. వైసీపీ 38 ఓట్ల ఆధిక్యంలో నిలిచింది.

టంగుటూరులో..

టంగుటూరులోని బూత్ నెం:194లో టీడీపీకి 458, వైసీపీకి 255 ఓట్లు పోల్ అయ్యాయి. ఇక్కడ టీడీపీ 203 ఓట్ల మెజారిటీ సాధించింది. పోలింగ్ బూత్ నెం: 195లో టీడీపీకి 356, వైసీపీకి 199 ఓట్లు వచ్చాయి. ఇక్కడ టీడీపీకి 157 ఓట్ల ఆధిక్యత లభించింది. బూత్ నెం: 196లో టీడీపీకి 441, వైసీపీకి 81 ఓట్లు రాగా.. టీడీపీకి 360 ఓట్ల మెజారిటీ దక్కింది. బూత్ నెం: 197లో టీడీపీకి 437. వైసీపీకి 172 ఓట్లు వచ్చాయి. ఇక్కడ టీడీపీకి 265 ఓట్ల ఆధిక్యం లభించింది. బూత్ నెం: 198లో టీడీపీకి 534, వైసీపీకి 167 ఓట్లు పోలవగా.. టీడీపీకి 367ఓట్ల మెజారిటీ వచ్చింది. బూత్ నెం: 199లో టీడీపీకి 516, వైసీపీకి 332 లభించాయి. ఇక్కడ టీడీపీకి 184 ఓట్ల మెజారిటీ లభించింది. బూత్ నెం:200లో టీడీపీకి 458, వైసీపీకి 300 ఓట్లు రాగా.. టీడీపీకి 158 ఓట్ల మెజారిటీ దక్కింది. బూత్ నెం: 201లో టీడీపీకి 267, వైసీపీకి 409 ఓట్లు వచ్చాయి. వైసీపీ 142 ఓట్ల ఆధిక్యం లభించింది. బూత్ నెం:202లో టీడీపీకి 323, వైసీపీ 369 ఓట్లు పడగా.. వైసీపీకి 46 ఓట్ల మెజారిటీ వచ్చింది. బూత్ నెం: 203లో టీడీపీకి 425, వైసీపీకి 305 లభించగా.. టీడీపీ 120 ఓట్ల మెజారిటీ సాధించింది. బూత్ నెం: 204లో టీడీపీకి 331, వైసీపీకి 533 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ వైసీపీ 202ఓట్ల ఆధిక్యం సాధించింది. బూత్ నెం:205లో టీడీపీకి 137, వైసీపీకి 147 ఓట్లు పోలవ్వగా.. వైసీపీకి 10 ఓట్ల మెజారిటీ వచ్చింది. బూత్ నెం: 206లో టీడీపీకి 635, వైసీపీకి 345 ఓట్లు వచ్చాయి. ఇక్కడ టీడీపీ 290 ఓట్ల మెజారిటీ సాధించింది. బూత్ నెం: 207లో టీడీపీకి 425. వైసీపీకి 82 ఓట్లు వచ్చాయి. అక్కడ టీడీపీకి 343 ఓట్లు ఎక్కువ వచ్చాయి. బూత్ నెం: 208లో టీడీపీకి 173 ఓట్లు, వైసీపీకి 245 ఓట్లు రాగా.. వైసీపీకి 72ఓట్లు ఆధిక్యం లభించింది.

తూర్పునాయుడుపాలెంలో..

బూత్ నెం:209లో టీడీపీకి 763, వైసీపీకి 58 ఓట్లు వచ్చాయి. ఇక్కడ టీడీపీ 705 ఓట్ల భారీ మెజారిటీ సాధించింది. అదేగ్రామంలోని బూత్ నెం:210లో టీడీపీకి 258, వైసీపీకి 299 రాగా.. వైసీపీకి 41ఓట్ల మెజారిటీ లభించింది. సూరారెడ్డిపాలెంలోని బూత్ నెం:211లో టీడీపీకి 311, వైసీపీకి 401 పోలయ్యాయి. ఇక్కడ వైసీపీకి 90 ఓట్ల ఆధిక్యం సాధించింది. అదేగ్రామంలోని పోలింగ్ బూత్ నెం:212లో టీడీపీకి 638ఓట్లు రాగా, వైసీపీ 69 ఓట్లతో సరిపెట్టుకుంది. ఇక్కడ టీడీపీకి 569 ఓట్ల మెజారిటీ వచ్చింది. వల్లూరు బూత్ నెం:213లో టీడీపీకి 336, వైసీపీకి 250 ఓట్లు లభించాయి. ఇక్కడ టీడీపీకి 86 ఓట్ల ఆధిక్యం వచ్చింది. అదేగ్రామంలోని పోలింగ్ బూత్ నెం:214లో టీడీపీకి 283, వైసీపీకి 259 ఓట్లు రాగా.. టీడీపీకి 24 ఓట్ల మెజారిటీ లభించింది. వాసేపల్లిపాడులోని బూత్ నెం:215లో టీడీపీకి 457, వైసీపీకి 297 ఓట్లు వచ్చాయి. అక్కడ టీడీపీకి 160 ఓట్ల మెజారిటీ దక్కింది. ఆలకూరపాడు బూత్ నెం:216లో టీడీపీకి 347. వైసీపీకి 380 ఓట్లు రాగా.. వైసీపీకి 33 ఓట్ల మెజారిటీ వచ్చింది. అదేగ్రామంలోని బూత్ నెం: 217లో టీడీపీకి 371. వైసీపీకి 382 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ వైసీపీకి 11 ఓట్ల ఆధిక్యం వచ్చింది. అదేగ్రామంలోని పోలింగ్ బూత్ నెం: 218లో టీడీపీకి 413. వైసీపీకి 95 ఓట్లు వచ్చాయి. ఇక్కడ టీడీపీకి 318 ఓట్ల మెజారిటీ లభించింది. బూత్ నెం:219లో టీడీపీకి 299. వైసీపీకి 411 ఓట్లు పోలవగా.. వైసీపీకి 112 మెజారిటీ వచ్చింది. వెలగపూడిలోని బూత్ నెం:220లో టీడీపీకి 471. వైసీపీకి ఓట్లు రాగా.. టీడీపీకి 175 ఓట్ల మెజారిటీ దక్కింది. అనంతవరంలోని బూత్ నెం:221లో టీడీపీకి 340. వైసీపీకి 324 ఓట్లు వచ్చాయి. ఇక్కడ టీడీపీకి 16 ఓట్ల ఆధిక్యం లభించింది. పసుకుదురు బూత్ నెం: 222లో టీడీపీకి 313, వైసీపీకి 242 ఓట్లు పడ్డాయి. ఇక్కడ టీడీపీ 71 ఓట్ల మెజారిటీ సాధించింది. తేటుపురం బూత్ నెం:223లో టీడీపీకి 114, వైసీపీకి 321 ఓట్లు పోలవగా.. వైసీపీకి 207 ఓట్ల ఆధిక్యం దక్కింది.

కన్నవారికి దగ్గరవుతుందనే..

• చిన్నారి శాన్విరెడ్డి హత్యకేసును చేధించిన పోలీసులు

• వివరాలు వెల్లడించిన డీఎస్పీ బాలసుందరరావు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్సైలు

కంభం, జూన్ 8 : అర్ధవీడులో తీవ్ర కలకలం సృష్టించిన శాన్విరెడ్డి (9) హత్య కేసును పోలీ సులు ఛేదించారు. ఆ చిన్నారిని దత్తత తీసుకొని, పెంచిన తల్లిదండ్రులైన పుచ్చకాయల రమణరెడ్డి, లక్ష్మీపద్మావతిలే హత్య చేశారని మార్కాపురం డీఎస్పీ బాలసుందర్‌రావు వెల్లడించారు. శని వారం సాయంత్రం కంభం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుచ్చకాయల రమణరెడ్డి ఆయన తమ్ముడు రంగారెడ్డిల స్వగ్రామం రాచర్ల మండలం అనుమలవీడు గ్రామం. రమణరెడ్డి అర్ధవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. భార్య లక్ష్మీపద్మావతితో కలిసి అర్ధవీడులో ఉంటున్నారు. రమణరెడ్డి దంపతులకు సంతానం కలుగకపోవడంతో తమ్ముడు పుచ్చకాయల రంగారెడ్డి, మహాలక్ష్మి దంపతుల రెండవ కుమార్తె అయిన శాన్విరెడ్డిని 8 సంవత్సరాల క్రితం దత్తత తెచ్చుకున్నారు. ఆ సమయం లోనే తమ ఆస్తిని శాన్విరెడ్డి పేరు మీద రాశారు. అయితే ఇటీవల కాలంలో శాన్వి రెడ్డి కన్నతల్లి దండ్రులకు, పెంచిన తల్లిదండ్రులకు మధ్య ఆస్తుల విషయంలో గొడవలు జరిగాయి. దీంతో రమణరెడ్డి, పద్మా వతిలు మనస్తాపం చెంది శాన్విరెడ్డిని ఎంత బాగాపెంచినా వారు కన్న తల్లిదండ్రులు అవ్వ లేరనే ఉద్దేశ్యం ఏర్పడింది. దీనికితోడు కన్న తల్లిదండ్రులు శాన్విరెడ్డిపై ఎక్కువ ప్రేమ చూపిస్తున్నారు.

ఆ అమ్మాయి తల్లిదండ్రులకు దగ్గరవు తోంది. తాము పాప పేరు మీద రాసిన ఆస్తి కూడా దక్కకుండా పోతుందని, ఎలాగైనా శాన్విరెడ్డిని చంపివేస్తే తమ ఆస్తి తమకే దక్కు తుందనే దురుద్దేశ్యంతో ఈ నెల 6న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మంచంపై పడుకుని సెల్ చూసుకుంటున్న శాన్విరెడ్డిని పెంచిన తల్లి లక్ష్మీపద్మావతి ముఖంపై దిండు అడ్డంపెట్టి కూరగాయలు కోసే కత్తితో గొంతు కోసం హత్య చేసింది. ఆ సమయంలో రమణరెడ్డి గేటు వద్ద నిలబడి ఎవరూ రాకుండా చూసినట్లు డీఎస్పీ తెలిపారు. అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు శాన్విరెడ్డిని హత్య చేశారని చుట్టు పక్కల వారిని, బంధువులను నమ్మించే ప్రయత్నం చేశారు. అనుమానం వచ్చిన తమ్ముడు రంగారెడ్డి పోలీసు లకు ఫిర్యాదు చేశారు. కంభం సీఐ రామ కోటయ్య, అర్ధవీడు ఎస్సై అనిత, కంభం ఎస్సై పులి రాజేష్, బేస్తవారపేట ఎస్సై నరసింహారావు లు విచారణ చేసి శాన్విరెడ్డిని హత్య చేసింది దత్తత తల్లిదండ్రులు రమణరెడ్డి, లక్ష్మీపద్మావతిలే అని విచారణలో తేల్చారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లుగా డీఎస్పీ తెలిపారు. అయితే 48 గంటల్లోపు కేసులోని నిందితులను అరెస్టు చేసినందుకు సీఐతో పాటు ఎస్సైలను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్యవైశ్య సంఘ ఎన్నికలు రసాభాస

● ఎన్నిక చెల్లదని రాష్ట్ర మహాసభ ప్రకటన

● పోలీసుల రంగ ప్రవేశం

ఒంగోలు(కల్చరల్), జూన్ 8:జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష పదవికి శనివారం జరిగిన ఎన్నికల ప్రక్రియ రసాభాసగా మారింది. స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన ఎన్నికల ప్రక్రియలో అధ్యక్షపదవికి ఐదుగురు పోటీ పడ్డారు. పల్లపోతు వెంకటేశ్వరు, పెనుగొండ శ్రీనివాస రావు, జలదంకి వెంకట కృష్ణారావు, వక్కలగడ్డ మల్లికార్జున రావు, రావికింద సుబ్బరత్నం, అనుమాలశెట్టి సుబ్బారావు, పల్లపోతు నానిలు ఎన్నికలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అధ్యక్ష పదవికి బొగ్గవరపు సుబ్బారావు, కోట హనుమంతరావు, వరప్రసాద రావు, పోనగంటి మోహనరావు తదితరులు పోటీపడ్డారు. అయితే ఎన్నికను ఏకాభిప్రాయంతో ఏకగ్రీవం చేసే ఉద్దేశంతో న్యాయనిర్ణేతలు పోటీలో ఉన్నవారిని వ్యక్తిగతంగా పిలిచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తర్వాత ఐదుగురిలో ఇద్దరిని పరిగణనలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏడుగురు న్యాయ నిర్ణేతలు ఇద్దరి పేరుమీద చీటీలు వేయగా నలుగురు బొగ్గవరపు సుబ్బారావును ప్రతిపాదించగా, ముగ్గురు కోట హనుమంతరావును ప్రతిపాదించారు. ఎక్కువమంది బలపరిచిన బొగ్గవరపు సుబ్బారావును విజేతగా ప్రకటించాల్సి ఉండగా న్యాయనిర్ణేతలలో ఒకరైన పల్లపోతు వెంకటేశ్వర్లు సుబ్బారావు ఎన్నిక ఇష్టం లేక నిష్క్రమించారు. దీంతో అతనికి మిగతా వారికి మధ్య వాదోపవాదాలు జరిగి ఒకరినొకరు కొట్టుకునే పరిస్థితి వచ్చింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి సర్దుబాటు చేశారు. ఈ విషయంపై రాష్ట్ర మహాసభ అధ్యక్షుడిని సంప్రదించగా అధ్యక్ష పదవి ఎన్నికకు రాష్ట్ర మహాసభ అనుమతి లేదని, అలా అనుమతి లేకుండా నిర్వహించటం నియమాలకు విరుద్ధమని తెలిపారు. త్వరలో తాము తేదీని ప్రకటించి మహాసభ ప్రతినిధిని పంపుతామని, అతని సమక్షంలో ఎన్నిక జరుగుతుందని చెప్పారు.

అభివృద్ధి పనులతో ముందుకెళదాం!

» టీడీపీ యువనేత మాగుంట రాఘవరెడ్డి

దర్శి, జూన్ 8: టీడీపీ కూటమి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆపార్టీ జిల్లా నాయకుడు మాగుంట రాఘవరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. శనివారం స్థానిక ఆర్అండ్‌బీ అతిధి గృహంలో ఆయన కూటమి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో కూటమి ఘన విజయం సాధించినప్పటికీ దర్శి అసెంబ్లీలో టీడీపీ స్వల్ప తేడాతో ఓటమి చెందటం బాధాకరమన్నారు. కూటమి అభ్యర్థిగా పోటీచేసిన గొట్టిపాటి లక్ష్మి వీరోచిత పోరాటం చేసిందని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఎవ్వరూ ఆందోళనలు చెందాల్సిన పనిలేదన్నారు. అభివృద్ధి పనుల్లో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ఘన విజయం సాధించటం పట్ల టీడీపీ, జనసేన, బిజెపీ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.



తాళ్లూరులో టీడీపీ కార్యకర్తలతో రాఘవరెడ్డి

టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం!

తాళ్లూరు : టీడీపీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన కార్యకర్తలకు మాగుంట కుటుంబం అండగా ఉంటుందని యువనేత మాగుంట రాఘవరెడ్డి అన్నారు. తాళ్లూరులోని ఐవీ రమణారెడ్డి ఇంటి వద్ద శనివారం టీడీపీ శ్రేణులతో ఆయన మాట్లాడారు. రాఘవరెడ్డిని మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వల్లభనేని సుబ్బయ్య, శాగం కొండారెడ్డి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, గొల్లపూడి వేణుబాబు, షేక్ కాశింసైదా, షేక్ మీరామొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు



ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన ఆటో

ఆటో బోల్తా.. ఒకరు మృతి

వెలిగండ్ల, జూన్ 8 : అతివేగంగా వెళ్తున్న ఆటో బోల్తాపడి ఒకరు మృతిచెందారు. ఈఘటన శనివారం సాయంత్రం మండలంలోని పందువ గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ ఎం.శివ తెలిపిన వివరాల ప్రకారం.. పెరుగుపల్లి గ్రామానికి చెందిన కత్తి పోలు(70) ఓ కార్యక్రమానికి హనుమంతునిపాడు మండలం రామాయపల్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు. ఈక్రమంలో పందువ గ్రామం సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ పక్కన కూర్చున్న కత్తిపోలు ఆటో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం కనిగిరికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

చినగంజాం, జూన్ 8 : అనుమానంతో భార్యను కిరాతకంగా నరికి హత్య చేసిన భర్తను చినగంజాం పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని మహాలక్ష్మి కాలనీకి చెందిన కత్తి దుర్గను ఆమె భర్త శ్రీను కత్తితో నరికి హత్య చేశాడు. చినగంజాంలో కత్తి శ్రీనును అదుపులోనికి తీసుకుని హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితుడిని ఆదివారం కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.



వర్షానికి జలమయమైన నగరంలో కర్నూలు రోడ్డు

నగరంలో భారీ వర్షం

ఒంగోలు నగరంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. డ్రైనేజీలన్నీ నిండి మురుగునీరంతా రోడ్డుపై ప్రవహించింది. ప్రధానంగా కర్నూలు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, వంటవారి కాలనీ, లాయర్‌పేట, మార్కెట్ సెంటర్ , కొత్తపట్నం బస్టాండ్ సెంటర్ , శివారు ప్రాంత కాలనీలు వర్షపునీటితో నిండిపోయాయి.

- ఒంగోలు



వంటవారి కాలనీలో వర్షపు నీటితో కలిసి రోడ్డును ముంచెత్తిన మురుగునీరు



లాయర్‌పేటలో ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరు

ఆంధ్రజ్యోతి ప్రతిరోజూ క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

జ్యోతిష్యాలయం

n ఆదిశక్తి రేణుక యల్లమ్మ తల్లి జ్యోతిష్యము చెప్పబడును. ప్రేమ, పెళ్ళి, సంతానం, ఆరోగ్యం, కుటుంబ సమస్యలు, ఏ సమస్యకైన పరిష్కారం చెప్పబడును. సంప్ర॥ G.కృష్ణంరాజు, R.T.C.బస్టాండు దగ్గర, ఒంగోలు, సెల్: 9640409458

AJO-183870

ఇంటి ఋణాలు

n ఇంటి మీద, ఖాళీ స్థలాల మీద, వ్యవసాయ పొలాల మీద, బిజినెస్‌కు లోన్స్, అపార్ట్‌మెంట్స్, కారు ఋణాలు తక్కువ వడ్డీకి మొదలగు వాటికి ఇప్పించబడును. సంప్ర॥ 95024 66253.

AJO-183747

PLOTS FOR SALE

n ప్లాట్ పర్ సేల్, నూతన వెంచర్స్ ఒంగోలు కార్పోరేషన్‌లో BMR అర్జున్ విల్లాస్ వెనుక, 100% క్లియర్ టైటిల్‌తో రెసిడెన్సియల్ ప్లాట్స్ అందుబాటులో... సంప్ర॥ సెల్: 89852 86627, 98497 60806

AJO-183725

TO-LET

n ఒంగోలు కొత్త బైపాస్‌కు అతి దగ్గరలో కేశవరాజుకుంట వద్ద 1700, 1600, 1500 చ॥అ॥లో 3 ప్రక్కల రోడ్లు గల 3 గోడౌన్స్ మరియు రోడ్ ఫేసింగ్‌లో 5 షాపులు అద్దెకు / లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 9290081304

AJO-151234

FLAT FOR SALE

n ఒంగోలు కొప్పోలు రోడ్‌లోని డ్రీమ్స్ స్కూల్ వెనుక గల 3 బెడ్‌రూమ్ గ్రూప్ హౌస్ అపార్ట్‌మెంట్ రెడి టూ ఆక్యుపై, సంప్ర॥ అమరా కన్‌స్ట్రక్షన్స్, సెల్: 9440265170, 9164217325

AJO-151233

AYURVEDA

n ధనవంత్రి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స నుంచి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. తక్షణమే కాల్ చేయండి 7411665060

AJH-002397

HOUSE FOR SALE

n ఒంగోలు నిర్మల్‌నగర్, నారాయణ పబ్లిక్ స్కూల్ ప్రక్కన గల 31 గదుల ఇల్లు అమ్మబడును. గది రూ. 8.10 లక్షలు, సంప్ర॥ సెల్: 9849076724

AJO -151236

రియల్ ఎస్టేట్

n అమరావతి రోడ్డు, తాడికొండ అడ్డరోడ్డు దగ్గరలో CRDA ప్లాట్స్ కలవు. సంప్రదించండి : RAVI - 9059440723

AJG-191134

రియల్ ఎస్టేట్

n శ్రీసాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొను॥, అమ్ము॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళి నగర్, 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, సంప్ర॥ 98490 38672, 81869 46260.

AJG-191274

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

ఆంధ్రజ్యోతి

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888

చీమకుర్తి : 96525 55752

చీరాల : 99859 21376

మార్కాపురం : 99859 21358

కందుకూరు : 97036 18697

కనిగిరి : 99854 11483

గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥

Asst-Cir-Manager. 9985411484



నాకు రాజకీయ భిక్ష పెట్టిన దేవుడు రామోజీరావు

● మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, జూన్ 8: తనకు రాజకీయ భిక్ష పెట్టిన దేవుడు ఈనాడు సంస్థల ఛైర్మన్ చెరుకూరి రామోజీరావు అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మృతి తనను కలిచివేసిందన్నారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి కృషి, పట్టుదలతో ఆయన అన్ని రంగాల్లోనూ తనదైన రీతిలో విజయ శిఖరాలకు చేరుకున్నారన్నారు. ఎన్నో వేలమందికి ఉపాధి చూపిన మహనీయుడని కొనియాడారు. ఆయన దార్శనికత ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయ మన్నారు. 2002 నుంచి తాను తెలుగు యువత జిల్లా అధ్యక్షుడిగా చురుగ్గా పనిచేశానన్నారు. 2004 ఎన్నికలకు ముందు తాను కంభంపాటి రామ్మోహనరావుతో వెళ్లి రామోజీరావును కలిశానన్నారు. రాజకీయాల్లో ఎన్నాళ్లు ఉన్నామన్నది కాదని ప్రజలకు సేవచేసి దగ్గరైతే గుండెల్లో పెట్టుకుంటారని ఎంతో విలువైన సలహాలు తనకు ఇచ్చారన్నారు. అంతేకాక తన ఉత్సాహం చూసి నువ్వు రాజకీయాల్లో తప్పక రాణిస్తావని ఆయన భుజంతట్టి ధైర్యాన్నిచ్చారన్నారు. మార్కాపురం సీటు అప్పట్లో తనకు కేటాయించడంతో కూడా ఆయన చలువేనన్నారు. రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటన్నారు.

తెలుగుజాతి గర్వించదగిన మహోన్నత వ్యక్తి రామోజీరావు :రామిరెడ్డి



రామోజీరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రామిరెడ్డి

మార్కాపురం, జూన్ 8: తెలుగుజాతి గర్వించ దగిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కందుల రామిరెడ్డి అన్నారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని టీడీపీ పట్టణ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఈనాడు సంస్థల ఛైర్మన్ రామోజీరావుకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేసిన వారిలో రామోజీరావు ఒకరు అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ మౌలాలి, 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య, మాజీ కౌన్సిలర్ కనిగిరి బాలవెంకటరమణ పాల్గొన్నారు.

రాష్ట్రానికి జర్నలిజానికి తీరని లోటు

పొదిలి, జూన్ 8 : రామోజీరావు లేనిలోటు రాష్ట్రానికి తీరనిలోటని, తెలుగునాట జర్నలిజానికి ఓనమాలు నేర్పిన వ్యక్తి రామోజీరావు అని జడ్పీటీసీ మాజీ సభ్యులు కాటూరి పెదబాబు అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రామోజీరావు సంతాపసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనాడు, ఈటీవీ, మార్గదర్శి, పియాపచ్చళ్ళు, రామోజీఫిల్మ్‌సిటీల ద్వారా ఎంతో మందికి ఉపాధికల్పించిన వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. అటువంటి మహోన్నత వ్యక్తి మనమధ్య లేకపోవడం బాధకరమన్నారు. ఆయన మృతికి పలువురు జర్నలిస్టులు స్థానిక పెన్షనర్ల భవనంలో నివాళ్లు అర్పించారు.

రామోజీరావుకు నివాళులు

గిద్దలూరు టౌన్, జూన్ 8 : ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతిపట్ల స్థానిక టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పత్రిక రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు షాన్షావలి, మండలశాఖ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ బుడత మధుసూదన్, టీడీపీ నాయకులు బిల్లా రమేష్, భాషా, వెంకటరామిరెడ్డి, సురేష్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న అభిమాని



మొక్కు తీర్చుకున్న మోహనరంగ

కంభం, జూన్ 8 : ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి లు విజయం సాధించడంతో ఓ అభిమాని మొక్కు తీర్చుకున్నారు. కంభానికి చెందిన మొర్రిబోయిన మోహనరంగ కంభం నుంచి రాచర్ల మండలంలోని నెమలిగుండ్ల రంగ నాయకస్వామి గుడికి పాదయాత్ర చేసి తలనీలాలు సమర్పించుకున్నాడు. మోహన్‌రంగతోపాటు రవియాదవ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

శింగరకొండలో గొర్రెల ప్రదక్షిణ

» పసుపు, ఎరుపు రంగుల గులాములతో ఆకట్టుకున్న మంద

» టీడీపీపై అభిమానం చాటుకున్న కాపరులు



అద్దంకి, జూన్ 8 : శింగర కొండకు పలు గ్రామాల నుంచి కాపరులు గొర్రెల మందను తోలుకొచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. భారీ ఎత్తున టీడీపీ కూటమి విజయం సాధించిన నేపథ్యంలో టీడీపీ సాను భూతి పరులైన కాపరులు శింగరకొండకు పసుపు, ఎరుపు రంగు గులాములు చల్లిన గొర్రెల మందను పెద్ద ఎత్తున తీసుకొచ్చి మొక్కులు తీర్చుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.



శింగరకొండలో భక్తుల రద్దీ

అద్దంకి, జూన్ 8 : శింగరకొండలో శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పూజలలో పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆకు, అర్చన, వాహన పూజల్లో పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో పాటు, టీడీపీ శ్రేణులు శింగరకొండకు రావడం తో రద్దీగా మారింది. ట్రాఫిక్ కూడా నిలిచిపోయింది.

కూటమి విజయం చారిత్రాత్మకం



విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి నాయకులు

చినగంజాం, జూన్ 8 : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సాధించిన ఘన విజయం చరిత్రాత్మకమైనదని తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు పొదవీరయ్య అన్నారు. టీడీపీ కార్యాలయంలో టీడీపీ కూటమి అభ్యర్థులు ఏలూరి సాంబశివరావు, టి.కృష్ణప్రసాద్ భారీ విజయం సాధించిన సందర్భంగా టీడీపీ మండల ప్రధా న కార్యదర్శి అబ్దుల్‌కలాంఅజాద్ అధ్యక్షతన శనివారం జరిగిన విజయోత్సవ సభలో వారు కేకు కట్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పా టు కానున్న నేపథ్యంలో శ్రేణులు చినగంజాం, సోపిరాల గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు శిఖరం కోట య్య, జనసేన మండల అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు యార్లగడ్డ లక్ష్మి, చెరుకూరి రాఘవయ్య రాయని ఆత్మారావు, టి.జయరావు, బత్తుల శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీని వాసరావు, గంటా చెన్నయ్య వడ్లమూడి సత్యనారాయణ, ఏసునారాయణ, షేక్ హుస్సేన్‌బాషా పాల్గొన్నారు.

అయ్యయ్యో.. జేబులు ఖాళీ ఆయనే..!

● జగన్ మాటలు నమ్మి జోరుగా బెట్టింగ్

● నట్టేట మునిగిన వైసీపీ కార్యకర్తలు

● మార్కాపురంలోనే రూ.5 కోట్లు పోగొట్టుకున్న వైనం



మార్కాపురం, జూన్ 7: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మార్కాపురం ప్రాంతంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలతో శీర్షాసనం వేయించాయి. ఒకటికి రెండు రెట్లు వస్తున్నాయని ఆశకు పోయి ఆ పార్టీని నమ్మి బెట్టింగ్ పెట్టిన వాళ్లంతా, ఇప్పుడు లబోదిబోమంటున్నారు. మార్కాపురం ప్రాంతంలో ఆ పార్టీకి చెందిన వారు సుమారు రూ.5 కోట్ల మేర పోగొట్టుకున్నట్లు సమాచారం. ఎలాగైనా తమ పార్టీ గెలుస్తుందనే అతి విశ్వాసం, అత్యాస వెరసి వారి జేబులు ఖాళీ అయ్యాయి. నిన్నమొన్నటి వరకు ధైర్యంగా ఉన్న వారంతా ఫలితాల అనంతరం జగన్‌ను నమ్మి నట్టేట మునిగామని నేడు ఘొల్లుమంటున్నారు.

వడ్డీలకు తెచ్చి మరీ

ఎన్నికలకు నెలరోజుల ముందు వరకు బెట్టింగ్‌లు పెద్దగా సాగిందిలేదు. స్థానిక నాయకుల పైన ఎవరూ పెద్దగా పందేలు కాయలేదు. కానీ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే దానిపై మాత్రం పోలింగ్‌కు వారం ముందు నుంచి బెట్టింగులు మొదలయ్యాయి. స్థానికంగా తక్కువ మొత్తంలో మాత్రమే బెట్టింగ్ జరిగింది. కానీ గుంటూరు జిల్లాలో పెద్దఎత్తున బెట్టింగులు పెడుతున్నారని తెలుసుకొని ఇక్కడి వారు అక్కడకు వెళ్లారు. అక్కడ మొదట్లో రూపాయికి రూపాయి బెట్టింగ్ నడిచింది. అయితే ఎక్కువ మొత్తంలో మార్కాపురం ప్రాంతం నుంచి రావడంలేదని రెట్లు పెంచారు. పోలింగ్ అనంతరం అయితే బెట్టింగ్ రాయుళ్లు మరింత రెచ్చిపోయారు. రూపాయి రెండు రూపాయల ఆఫర్ పెట్టారు. ఆఫర్ చేసేసరికి మార్కాపురం ప్రాంతం వాళ్ల .కోట్ల రూపాయలు వడ్డీలకు తెచ్చి మరీ పందేలు కాశారు. తర్లుపాడు మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి ఒక్కడే సుమారు రూ.60 లక్షలు పోగొట్టుకున్నట్లు సమాచారం. అంతేకాక పట్టణంలోని ఓ వైకాపా నాయకుడు కూడా రూ.కోటి వరకు పోగొట్టుకున్నట్లు తెలిసింది. వీళ్లేకాక పలువురు రైతులు కూడా బెట్టింగ్ పెట్టి డబ్బులు పోగొట్టుకున్నట్లు తెలిసిం ది. ఎవరి శక్తిమేర వాళ్లు పోటీపడీ మరీ జేబులకు చిల్లులు పెట్టుకున్నారు.

జగన్ సందేశంతోనే అంతా మునిగారు

పోలింగ్ అనంతరం లండన్ వెళ్లే ముందు జగన్మోహన్‌రెడ్డి ఐ-ప్యాక్ టీంతో సమావేశమయ్యారు. ప్రెస్‌మీట్ పెట్టి తమ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా ఫలితాలు ఉండబోతున్నాయని చెప్పారు. ఆ మాటలే వైసీపీ కార్యకర్తలు, అభిమానుల కొంపలు ముంచాయి. తమ నాయకుడు అంత ఆత్మ విశ్వాసంతో చెబుతున్నాడు కాబట్టి ఖచ్చితంగా గెలుస్తామనే ధైర్యంతో బెట్టింగ్‌లకు పాల్పడి కొంపలు కూల్చుకున్నారు.

టీడీపీ వైపు వైసీపీ కౌన్సిలర్ల చూపు

● అభివృద్ధికి కొందరు, స్వలాభం కోసం మరికొందరు

● అన్నీ గమనిస్తున్న టీడీపీ నాయకత్వం



మార్కాపురం, జూన్ 8: సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో టీడీపీ సునామీని సృష్టించడంతో ఆ ప్రభావం మార్కాపురం మున్సిపాలిటీపై పడింది. మార్కాపురంలో సైతం టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి 13,971 ఓట్లతో గెలుపొందాడు. రాష్ట్రంలో ఏర్పడ్డ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వైసీపీ నాయకుల దృష్టి టీడీపీపై పడింది. ముఖ్యంగా మార్కాపురంలో వైసీపీ కౌన్సిలర్లు టీడీపీ వైపు చూస్తున్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టీడీపీ పోల్‌మేనేజ్‌మెంట్ ఇంచార్జి కందుల రామిరెడ్డిలు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే టీడీపీలోకి దూకడానికి పలువురు సిద్ధమయ్యారు. ఇదిలా ఉండగా టీడీపీలోకి చేరి తమ జేబులు నింపుకోవడానికి పలువురు ఉన్నారు.

సీనియర్ కౌన్సిలర్‌తో మంతనాలు

మార్కాపురం పురపాలక సంఘంలో 35 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వారిలో ఐదుగురు టీడీపీకి చెందినవారు. 30 మంది వైసీపీకి చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతమున్న పాలకమండలి ఏర్పడి 3 సంవత్సరాలు గడుస్తోంది. నిబంధనల మేరకు అ విశ్వాసం ప్రవేశపెట్టడానికి మరో ఏడాది సమయం ఉంది. రాష్ట్రంలో స్థానిక సంస్థలలో వైసీపీ పాలకవర్గాలున్నాయి. వాటిని మార్చడానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అవిశ్వాస తీర్మానానికి సంబంధించి కొత్త జీవో తీసుకువస్తాడని ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో మార్కాపురం మున్సిపల్ ఛైర్మన్‌ను తొలగిస్తారని, అందుకు అవసరమైన మద్దతు తామిస్తామని పలువురు వైసీపీ కౌన్సిలర్లు ముందుకొస్తున్నట్లు సమాచారం. అందుకు సంబంధించి టీడీపీలో మున్సిపల్ మాజీఛైర్మన్ భర్త, మాజీ కౌన్సిలర్‌తో వ్యాపార సంబంధాలున్న వైసీపీ కౌన్సిలర్ మంతనాలు జరిపినట్లు ప్రచారం సాగు తోంది. ఆర్యవైశ్య సామాజికవర్గంలో రాష్ట్రస్థాయిలో పార్టీ పదవిలో ఉన్న సద రు నాయకుడు వేచిచూసి పార్టీ స్థానిక నాయకత్వం అభిప్రాయం మేరకు ముందడగు వేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

వార్డు అభివృద్ధి కోసం కొందరు

రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నా పార్టీ మారతామని కబురు పంపుతున్న కౌన్సిలర్లు కొందరు కొన్ని ప్రతిపాదన లను తయారు చేసుకున్నట్లు తెలిసింది. పలువురు కౌన్సిలర్లు గత మున్సిపల్ ఎన్నికల సమయంలో వార్డులో ఇచ్చిన హామీలను మూడేళ్లలో చేయలేకపోయామని, ప్రజలు నిల దీస్తున్నారని, ఆ పనులను పూర్తి చేసే విధంగా టీడీపీ నాయకత్వం నుంచి హామీ తీసుకొని పార్టీ మారాలని పలువురు కౌన్సిలర్లు నిర్ణయించుకు న్నట్లు తెలిసింది. కాగా పలువురు కౌన్సిలర్లు మాత్రం 'భవిష్యత్తు రాజకీయాలు మాకెందుకు, ప్రజలకు మేలు చేస్తే మాకెందుకు, చేయకపోతే మాకెందుకు మా జేబు నిండితే చాలు' అన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

రంగనాయకస్వామిని దర్శించుకున్న రాఘవరెడ్డి

టీడీపీ గెలవడంతో మొక్కు చెల్లింపు





పూజల్లో పాల్గొన్న రాఘవరెడ్డి, స్వామివారి దర్శనం అనంతరం కార్యకర్తలతో రాఘవరెడ్డి

గిద్దలూరు, జూన్ 8 : రాచర్ల మండలం జేపీ.చెరువు సమీపంలోని శ్రీనెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవాలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. రంగనాయక స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి నెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో గతంలో స్వామి వారికి చెప్పిన విధంగా మొక్కు చెల్లించేందుకు వచ్చినట్లు రాఘవరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు కుప్పా రంగనాయకులు, పలువురు టీడీపీ నాయకులు రాఘవరెడ్డి వెంట స్వామివారిని దర్శించుకున్నారు. కాగా రాఘవరెడ్డి అనంతరం గిద్దలూరులోని మాజీ సర్పంచ్ దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి నివాస గృహానికి చేరుకొని స్థానిక టీడీపీ నాయకులతో ఎన్నికలు జరిగిన తీరు గురించి చర్చించారు.

పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ బహూకరణ



విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను అందిస్తున్న దాతలు

ఇంకొల్లు, జూన్ 8 : పూసపాడు గ్రామానికి చెందిన ప్రముఖవ్యాపారవేత్త కొమ్మాలపాటి శ్రీనివాసరావు అదే గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థి మద్దుకూరి సాయికిరణ్‌కు ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. పెద్దిసాంబశివ రావు, మోపర్తి సాంబశివరావు, కొమ్మాలపాటి శ్రీనివాసరా వు, జాస్తి చంద్రశేఖర్, మద్దినేని సుధాకర్, సహదేవ్ సహకారం అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోడావుల బలరాం, సుభాష్, ఘంటా బాబు, యార్లగడ్డ రామకృష్ణ, కరణం రమేష్, పూర్ణ, సహదేవరావు పాల్గొన్నారు.

ప్రధాని ప్రమాణానికి ఆహ్వానం

చీరాల, జూన్ 8 : ప్రముఖ న్యాయవాది, బీజేపీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ సంయోగ్ బండారుపల్లి హేమంత్‌కుమార్‌కు బీజేపీ అధిష్టానం నుంచి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ఆహ్వానం అందింది. ఈ నేపధ్యంలో ఆదివారం ఆయన హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్లనున్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు హేమంత్‌కు అభినందనలు తెలిపారు.

కార్యకర్తల కష్టంతోనే విజయం



కార్యకర్తలతో మాట్లాడుతున్న రామిరెడ్డి

మార్కాపురం, జూన్ 8: కార్యకర్తల కష్టానికి ఫలితమే చారిత్రక విజయం సాధ్యమైందని జడ్పీటీసీ మాజీ సభ్యుడు కందుల రామిరెడ్డి అన్నారు. స్థానిక 32వ వార్డులో శనివారం టీడీపీ నాయకులు విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లోనూ తెలుగుదేశం పార్టీకి మెజార్టీ లభించిందన్నారు. ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయబట్టే ఈ ఫలితం లభించిందన్నారు. పార్టీ అత్యంత కష్టకాలంలో ఉన్న సమయంలో మంచి విజయాన్ని కట్టబెట్టిన పట్టణ ప్రజల రుణం తీర్చుకొనేందుకు కృషి చేస్తామన్నారు. టీడీపీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందేలా అందరూ సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ మౌలాలి, కౌన్సిలర్ నాలి కొండయ్య, మాజీ కౌన్సిలర్లు కనిగిరి బాలవెంకటరమణ, షరీఫ్, ఎం.షాకీర్‌హుసేన్‌బేగ్, జాబీర్, ఖాశిం, కోటి తదితరులు పాల్గొన్నారు.

కన్నవారికి దగ్గరవుతుందనే..

● చిన్నారి శాన్విరెడ్డి హత్యకేసును ఛేధించిన పోలీసులు

● వివరాలు వెల్లడించిన డీఎస్పీ బాలసుందరరావు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్సైలు

కంభం, జూన్ 8 : అర్ధవీడులో తీవ్ర కలకలం సృష్టించిన శాన్విరెడ్డి (9) హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఆ చిన్నారిని దత్తత తీసుకొని, పెంచిన తల్లిదండ్రులైన పుచ్చకాయల రమణరెడ్డి, లక్ష్మీపద్మావతిలే హత్య చేశారని మార్కాపురం డీఎస్పీ బాలసుందర్‌రావు వెల్లడించారు. శనివారం సాయంత్రం కంభం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుచ్చకాయల రమణరెడ్డి ఆయన తమ్ముడు రంగారెడ్డిల స్వగ్రామం రాచర్ల మండలం అనుమలవీడు గ్రామం. రమణరెడ్డి అర్ధవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. భార్య లక్ష్మీపద్మావతితో కలిసి అర్ధవీడులో ఉంటున్నారు. రమణరెడ్డి దంపతులకు సంతానం కలుగకపోవడంతో తమ్ముడు పుచ్చకాయల రంగారెడ్డి, మహాలక్ష్మి దంపతుల రెండవ కుమార్తె అయిన శాన్విరెడ్డిని 8 సంవత్సరాల క్రితం దత్తత తెచ్చుకున్నారు. ఆ సమయం లోనే తమ ఆస్తిని శాన్విరెడ్డి పేరు మీద రాశారు. అయితే ఇటీవల కాలంలో శాన్విరెడ్డి కన్నతల్లి దండ్రులకు, పెంచిన తల్లిదండ్రులకు మధ్య ఆస్తుల విషయంలో గొడవలు జరిగాయి. దీంతో రమణరెడ్డి, పద్మావతిలు మనస్తాపం చెంది శాన్విరెడ్డిని ఎంత బాగాపెంచినా వారు కన్న తల్లిదండ్రులు అవ్వలేరనే ఉద్దేశ్యం ఏర్పడింది. దీనికితోడు కన్న తల్లిదండ్రులు శాన్విరెడ్డిపై ఎక్కువ ప్రేమ చూపిస్తున్నారు. ఆ అమ్మాయి తల్లిదండ్రులకు దగ్గరవుతోంది. తాము పాప పేరు మీద రాసిన ఆస్తి కూడా దక్కకుండా పోతుందని, ఎలాగైనా శాన్విరెడ్డిని చంపివేస్తే తమ ఆస్తి తమకే దక్కుతుందనే దురుద్దేశ్యంతో ఈ నెల 6న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మంచంపై పడుకుని సెల్ చూసుకుంటున్న శాన్విరెడ్డిని పెంచిన తల్లి లక్ష్మీపద్మావతి ముఖంపై దిండు అడ్డంపెట్టి కూరగాయలు కోసే కత్తితో గొంతు కోసం హత్య చేసింది. ఆ సమయంలో రమణరెడ్డి గేటు వద్ద నిలబడి ఎవరూ రాకుండా చూసినట్లు డీఎస్పీ తెలిపారు. అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు శాన్విరెడ్డిని హత్య చేశారని చుట్టు పక్కల వారిని, బంధువులను నమ్మించే ప్రయత్నం చేశారు. అనుమానం వచ్చిన తమ్ముడు రంగారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంభం సీఐ రామకోటయ్య, అర్ధవీడు ఎస్సై అనిత, కంభం ఎస్సై పులి రాజేష్, బేస్తవారపేట ఎస్సై నరసింహారావులు విచారణ చేసి శాన్విరెడ్డిని హత్య చేసింది దత్తత తల్లిదండ్రులు రమణరెడ్డి, లక్ష్మీపద్మావతిలే అని విచారణలో తేల్చారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లుగా డీఎస్పీ తెలిపారు. అయితే 48 గంటల్లోపు కేసులోని నిందితులను అరెస్టు చేసినందుకు సీఐతోపాటు ఎస్సైలను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

అవీ.. ఇవీ..

రోగికి ఆర్థికం సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 8: మార్కాపురం పట్టణానికి చెందిన రంజిత్ కుమార్‌కు ఊపిరితిత్తుల మార్పిడి ఆపరేషన్ కోసం ఎదురు చూస్తు న్నారు. అయితే ఆయన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో యువకేర్ వెల్ఫేర్ సొసైటీ స్పందించింది. రూ.22 వేల నగదును సేకరించి ఈ మేరకు రంజిత్‌కుమార్‌కు చెక్కును అందజేసింది. ఈ సందర్భంగా యువ కేర్ సంస్థ అధ్యక్షుడు ఆరీఫ్ మాట్లాడుతూ.. రంజిత్ ఆపరేషన్ కోసం తమ వంతు సహకారం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు గుల్జార్‌బాషా, జైనులాపద్దీన్, నిజాముద్దీన్, కరిముల్లా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

సగం ధరకే ఔషధాలు

బేస్తవారపేట, జూన్8 : దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా అరవీటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల మందికి సగం ధరలకే ఔషదాలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు అరవీటి వెంకట చిరంజీవి తెలిపారు. రూ.108 విలువైన మందులు కొనుగోలు చేసినవారికి ఉచితంగా రూ.108కు వారు కోరుకున్న మందులు బేస్తవారపేట శ్రీసత్యనారాయణ చిరంజీవి మెడికల్ స్టోర్‌లో అందజేస్తామన్నారు. వివరాలకు 9849556002లో సంప్రదించాలన్నారు.

మోదీ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం

గిద్దలూరు, జూన్ 8 : న్యూఢిల్లీలో నేడు జరిగే ప్రధానమంత్రి మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకావాలని రిటైర్డ్ హెచ్‌ఎం ఎం.రాంభూపాల్‌రెడ్డికి ఆహ్వానం అందింది. న్యూఢిల్లీలోని అక్బర్ రోడ్డులోని 22వ గేటు వద్దకు మధ్యాహ్నం 3 గంటల్లోగా వచ్చి నేరుగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావచ్చని పీఎంవో కార్యాలయ అధికారులు రిటైర్డ్ హెచ్‌ఎం రాంభూపాల్ రెడ్డికి ఫోన్ ద్వారా ఆహ్వానించి పాస్ వివరాలతో కూడిన మెసేజ్‌ని పంపించారు. రిటైర్ అయిన తరువాత వచ్చిన డబ్బును పోస్టాఫీసులో డిపాజిట్ చేసి వచ్చిన వడ్డీని బాలికల విద్యకు కేటాయిస్తున్న రాంభూపాల్‌రెడ్డిని గతంలో కూడా మన్‌కీబాత్ కార్యక్రమంలో అభినందించి, పలు కార్యక్రమాలలో ప్రధానమంత్రి ఆహ్వానించిన విషయం విదితమే.

కార్పొరేషన్ చైర్మన్ పదవికి రాజీనామా

గిద్దలూరు, జూన్ 8 : గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి వైసీపీ నాయకులు కంచర్ల కోటయ్యగౌడ్ రాజీనామా చేశాడు. కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బోర్డు సభ్యులు రాజీనామా చేయాలని ముఖ్య కార్యదర్శిని నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో రాజీనామా చేసినట్లు కంచర్ల కోటయ్యగౌడ్ పేర్కొన్నారు. బీసీలకు ఒక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వాలను అడిగినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని, నూతనంగా ఏర్పడే ప్రభుత్వమైనా బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోటయ్యగౌడ్ పేర్కొన్నారు.

కొండచిలువ కలకలం

గిద్దలూరు, జూన్ 8 : రాచర్ల మండలం సంగపేట గ్రామానికి చెందిన డి.రసూల్ అనే రైతుకు చెందిన గడ్డివామిలో కొండచిలువ కనిపించింది. వామిలో వాముదొడ్డిలో అటూ ఇటూ తిరుగుతుండడంతో రైతుతోపాటు చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. సమాచారం మేరకు అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని కొండచిలువను పట్టుకుని సమీప అటవీప్రాంతంలో వదిలిపెట్టారు. దాంతో రైతు కుటుంబంతోపాటు చుట్టుపక్కల ఉన్న వారు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించాలి

● ఎమ్మెల్యే కొండయ్య



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూన్ 8 : నియోజకవర్గ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించటమే లక్ష్యంగా పనిచేస్తూ, మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పోలీస్ అధికారులకు సూచించారు. పార్టీ కార్యాలయంలో శనివారం డీఎస్పీ బేతపూడి ప్రసాద్, వన్‌టౌన్, రూరల్ సీఐలు శేషగిరిరావు, నిమ్మగడ్డ సత్యనారాయణ, వేటపాలెం ఎస్ఐ సురేష్ ఎమ్మెల్యే కొండయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో సమీక్షించారు. నియోజకవర్గంలో నేరనియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అంతకు ముందు వేటపాలెం మండల అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే కొండయ్యను కలసి శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

పవన్‌కు పాలభిషేకం



పవన్ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న అభిమానులు

చీరాల, జూన్ 8 : మండల పరిధిలోని జాండ్రపేట శివాలయం కల్యాణ మండపంలో జనసేన అధినేత, ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్ చిత్రపటానికి టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాలభిషేకం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు శిద్ధి బుచ్చేశ్వరరావు, నాశిక వీరభద్రయ్య తదితరులు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నిబద్ధతకు, కార్యదక్షతకు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో బట్ట మోహన్‌రావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మోహనరావు, జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రేణుకాంబ అమ్మవారి వార్షికోత్సవం

యద్దనపూడి, (మార్టూరు) జూన్ 8 : యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామంలో ఆదివారం జంపనివారి కులదైవం శ్రీరేణుకాంబ అమ్మ వారి 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం ప్రత్యేకంగా హోమం, యజ్ఞయాగాలు నిర్వహిస్తారు. ఈ ప్రాంతంలోని జంపని కుటుంబాలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

చినగంజాం, జూన్ 8 : అనుమానంతో భార్యను కిరాతకంగా నరికి హత్య చేసిన భర్తను చినగంజాం పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని మహాలక్ష్మి కాలనీకి చెందిన కత్తి దుర్గను ఆమె భర్త శ్రీను కత్తితో నరికి హత్య చేశాడు. కత్తి శ్రీనును అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎనీటైం పనిచేయని ఏటీఎం



పామూరులో పనిచేయని ఏటీఎం

పామూరు జూన్ 8: పామూరులోని ఎస్‌బీఐకి చెందిన ఏటీఎంలు సక్రమంగా పనిచేయడం లేదు దాంతో ఖాతాదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన ఏటీఎం రెండు సంవత్సరాలుగా పనిచేయడంలేదు. అలాగే, బ్యాంకు వద్ద ఉన్న ఏటీఎం కూడా సక్రమంగా పనిచేయడంలేదు. ఈవిషయమై స్థానిక బ్యాంకు అధికారులను అడిగితే ఏటీఎం మిషన్లు మరమ్మతులు చేసే ఇంజనీర్లు అందుబాటులో లేరని తెలిపారు. పలుమార్లు బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఇప్పటికైనా స్పందించి ఏటీఎంలను త్వరితగతిన మరమ్మతులు చేపట్టి వినియోగంలోనికి తీసుకోనిరావాలని ఖాతాదారులు కోరుతున్నారు.

తాళ్లూరు ఎస్‌ఐగా విజయ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ


విజయకుమార్

తాళ్లూరు, జూన్ 8: తాళ్లూరు ఎస్‌ఐ వైవీ రమణయ్యకు సీఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఆరు నెలల క్రితం తాళ్లూరు ఎస్సైగా వచ్చారు. ఉద్యోగోన్నతి రావటంతో బదిలీ చేశారు. స్థానిక స్టేషన్‌కు ఒంగోలు పీటీసీలో పనిచేస్తున్న కె.వి జయకుమార్‌ను ఎస్సైగా బదిలీ చేశారు. దీంతో ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు భంగం జరుగకుండా చర్యలు చేపడతామన్నారు.

ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

పీసీపల్లి, జూన్ 8: కనిగిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి మండలంలోని వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మురుగమ్మి ఎంపీటీసీ చెరుకూరి సతీష్, గుదేవారిపాలెం ఎంపీటీసీ చెరుకూరి ప్రసూన, పోతవరం సర్పంచ్ తనయుడు రాజా శనివారం గుంటూరులో డాక్టర్ ఉగ్రను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో ఉన్నత పదవి చేపట్టాలని ఆకాంక్షించారు.

నేడు ముండ్లమూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

ముండ్లమూరు, జూన్ 8: ముండ్లమూరులో ఆదివారం ఉన్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఉన్నం నరసింహారావు, రామాంజనేయులు తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీడీపీ విజయంతో సంబరాలు


కేక్ కట్ చేస్తున్న కందిమళ్ళ కోటేశ్వరరావు

ముండ్లమూరు, జూన్ 8: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధించటంతో మండలంలోని సింగనపాలెంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కందిమళ్ళ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నివర్గాల ప్రజలు గ్రహించి ఓట్లు వేశారని కోటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో అట్లాంట ప్రాంతంలో ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో మోస్తరు వర్షం

ముండ్లమూరు, జూన్ 8: మండలంలోని పలుగ్రామాల్లో శనివారం మోస్తరు వర్షం కురిసింది. పసుపుగల్లు, పెదఉల్లగల్లు, కెల్లంపల్లి, పులిపాడు, వేముల, కమ్మవారిపాలెం, ముండ్లమూరు, సింగనపాలెం గ్రామాల్లో వర్షం కురిసింది. గత రెండు రోజుల నుంచి ఎండ, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. శనివారం ఆకాశం అంతా చల్లబడి సాయంత్రానికి మోస్తరు వర్షం కురిసింది.

ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లపై ఆ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులు, లైబ్రరీ సెస్‌లు వసూళ్లలో నిర్లిప్తత ఏర్పడింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఈ ఏడాది మార్చితో ముగియడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 11 కోట్ల వరకు ఇంటి పన్నులు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలోని 729 గ్రామ పంచాయతీల్లో రూ. 38.83 కోట్లు ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉండగా రూ. 27.44 కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఇంకా రూ. 11.39 కోట్ల మేర బకాయిలుపెండింగ్‌లో ఉన్నాయి. ఈనేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి ఇంటి పన్నులు, లైబ్రరీ సెస్‌తో పాటు ఇతర పన్నులపై దృష్టి సారించారు. ఇప్పటికే ఆమె డివిజనల్ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈనెలాఖరులోపు నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. గ్రామ పంచాయతీల వారీగా సమీక్షించి అధిక మొత్తంలో బకాయిలు పెండింగ్‌లో ఉన్న పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ఆయా పంచాయతీల్లో పన్నుల వసూళ్లలో జాప్యం ఎందుకు జరిగిందనే అంశాన్ని కూడా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ప్రధానంగా ఇంటి పన్నుల వసూళ్లలో పంచాయతీ కార్యదర్శులు నిర్లిప్తత వీడి సత్వరమే పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు సమాచారం. ఇప్పటి వరకు ఎన్నికల విధుల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల కోడ్ ముగిసినందున పంచాయతీ విధులపై దృష్టి పెట్టి పనిచేయాలని సూచించినట్లు తెలిసింది.

ఘనంగా రంగా వర్ధంతి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : రైతాంగ ఉద్యమ నిర్మాత, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సుదీర్ఘపార్లమెంటరీ జీవితం కలిగిన స్వర్గీయ ఆచార్య ఎన్‌జీ రంగా వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా కిసాన్ సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, డాక్టర్ నాదెండ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, అవనీంద్ర ప్రసాద్, కోటేశ్వరరావు, చుండూరి రంగారావు, దూళిపాళ్ల నారాయణ, మండవ శ్రీనివాసరావు, చిడిపోతు కోటేశ్వరరావు, నన్నూరి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

పాలిటెక్నిక్ అడ్మిషన్ల ఆప్షన్ల నమోదు ప్రారంభం

ఒంగోలు(విద్య). జూన్ 8 : ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌లో కీలకమైన ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను సవరించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 7నుంచి అడ్మిషన్ల కోసం విద్యార్థులు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభించారు. ఈనెల 10వతేదీ వరకు విద్యార్థులు స్థానాల కోసం ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. 11న ఆప్షన్లను మార్చుకోనేందుకు అవకాశం కల్పించారు. 13న అభ్యర్థులకు కళాశాలల్లో ప్రవేశాల కోసం సీట్లు కేటాయిస్తారు. 14నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాలిటెక్నిక్‌లలో విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తారు. 19లోపు సీట్లు పొందిన విద్యార్థులకు తమకు అడ్మిషన్ వచ్చిన కళాశాలల్లో చేరాలి. ఆ తేదీలోపు చేరకపోతే విద్యార్థి అడ్మిషన్ రద్దు అవుతుంది. ఆప్షన్లు నమోదు విద్యార్థులు ఒంగోలు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లోని హెల్ప్‌లైన్ సేవలను కూడా వినియోగించుకోవచ్చు.

శ్రీవారిని దర్శించుకున్న మాగుంట


వేంకటేశ్వరుని సన్నిధిలో మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తిరుమలలోని ఆలయంలో శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం చేసుకున్నారు. ఇటీవల జరిగిన ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున ఘన విజయం సాధించిన మాగుంట స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

అభివృద్ధి పనులతో ముందుకెళదాం!

» టీడీపీ యువనేత మాగుంట రాఘవరెడ్డి


తాళ్లూరులో టీడీపీ కార్యకర్తలతో రాఘవరెడ్డి

దర్శి, జూన్ 8: టీడీపీ కూటమి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆపార్టీ జిల్లా నాయకుడు మాగుంట రాఘవరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన కూటమి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో కూటమి ఘన విజయం సాధించినప్పటికీ దర్శి అసెంబ్లీలో టీడీపీ స్వల్ప తేడాతో ఓటమి చెందటం బాధాకరమన్నారు. కూటమి అభ్యర్థిగా పోటీచేసిన గొట్టిపాటి లక్ష్మి వీరోచిత పోరాటం చేసిందని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఎవ్వరూ ఆందోళనలు చెందాల్సిన పనిలేదన్నారు. అభివృద్ధి పనుల్లో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ఘన విజయం సాధించటం పట్ల టీడీపీ, జనసేన, బిజెపీ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం!

తాళ్లూరు, జూన్ 8 : టీడీపీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన కార్యకర్తలకు మాగుంట కుటుంబం అండగా ఉంటుందని యువనేత మాగుంట రాఘవరెడ్డి అన్నారు. తాళ్లూరులోని ఐవీ రమణారెడ్డి ఇంటి వద్ద శనివారం టీడీపీ శ్రేణులతో ఆయన మాట్లాడారు. రాఘవరెడ్డిని మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వల్లభనేని సుబ్బయ్య, శాగం కొండారెడ్డి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, గొల్లపూడి వేణుబాబు, షేక్ కాశీంసైదా, షేక్ మీరామొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు

రామోజీరావుకు ఘన నివాళి


రామోజీరావు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావు తదితరులు

దర్శి, జూన్ 8: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరని నష్టమని దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి డాక్టర్ లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజంలో నూతన ఒరవడిని ప్రవేశపెట్టిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. ఎన్నో రంగాల్లో ఆయన వ్యాపార సంస్థలను ఆరంబిం నిజాయితీకి మారుపేరుగా సంస్థలను నడిపారని ప్రశంసించారు. ఆయన నడిచిన మార్గం ప్రజలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్‌చైర్మన్ జి.స్టీవెన్, కౌన్సిలర్ వీసీ రెడ్డి, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షుడు యాదగిరి వాసు, మాజీ అధ్యక్షుడు దారం సుబ్బారావు, తెలుగు మహిళ నాయకురాలు శోభారాణి, మారెళ్ళ వెంకటేశ్వర్లు, గోవిదంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామోజిరావు మృతి తీరనిలోటు

కనిగిరి, జూన్ 8: అక్షర దిగ్గజం రామోజీరావు మృతి పత్రికా ప్రపంచానికి తీరనిలోటు అని తెలుగురైతు రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్ల శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం స్థానిక అమరావతి ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు రామోజీ అక్షరాలు సమరం చేశాయన్నారు. పేదవర్గాలకు అండగా ఆయన కథనాలు ఎంతో దోహదపడ్డాయన్నారు. కార్యక్రమంలో జంషీర్, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, ఫిరోజ్, మూలె బ్రహ్మారెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, ,అహ్మద్, గుడిపాటి ఖాదర్, షరీఫ్, చిలకపాటి లక్ష్మయ్య, నజీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, దొనకొండ, పీసీపల్లి, తాళ్లూరు, ముండ్లమూరు, హనుమంతునిపాడు మండల కేంద్రాల్లోని టీడీపీ కార్యాలయాల్లో రామోజీరావు చిత్రపటానికి ఆపార్టీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు.

మానసిక ఒత్తిడితోనే గుండె జబ్బులు


పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీధర్‌బాబు

పామూరు, జూన్ 8: ఆధునిక యాంత్రిక జీవనంలో మానసిక ఒత్తిడితో గుండెపోటుకు గురై మృతి చెందుతున్న వారి సంఖ్య ఇటీవల పెరుగుతుందని ఒంగోలు వెంకటరమణ వైద్యశాల ప్రముఖ గుండె నిపుణులు డాక్టర్ కె.శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం పామూరు అశ్వని ఆస్పత్రిలో గుండె వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 50 మందికి తక్కువ ఖర్చుతో గుండే పరీక్షలు నిర్వహించారు. వయస్సుతో సంబంధం లేకుండా అనేక రకాల ఒత్తిళ్లకు గురై గుండెపోటులో మృతి చెందుతున్న విషయాలపై అవగాన కల్పించారు. మానసిక ఒత్తిడి, మద్యం, ధూమపానం వంటి వ్యసనాలను వీడాలని డాక్టర్ శ్రీధర్ బాబు సూచించారు. మంచి ఆహార నియమాలు పాటించాలన్నారు. చాతిలో నొప్పి. బరువుగా ఉండటం, చెమటలు కారడం, ఎడమచేతివైపు నొప్పి రావడం, తల తిరుగుతున్నట్లు అనిపించడం, ఆయాసం, వీపులో నొప్పి, చిన్న పిల్లల్లో గోళ్ల నీలంగా మారడం వంటి లక్షణాలు గుండె సంబంధిత వ్యాధికి కారణాలని తెలిపారు.

వైద్య శిబిరంలో డాక్టర్ ఏడుకొండలు, అశ్వని ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తొలకరితో ఖరీఫ్ పనులు ప్రారంభం


దొనకొండలో ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు

దొనకొండ, జూన్ 8: ఇటీవల మండలంలో వర్షాలు కురవటంతో వాతావరణం చల్లబడింది. ఈ ఏడాది జూన్ నెల ప్రారంభంలోనే తొలకరి వర్షాలు పలుకస్తూ అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి. మొన్నటివరకు ఎన్నికలు, ఫలితాలతో కూడిన చర్చలతో గ్రామాల్లో హడావుడిగా ఉన్న రైతులు వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో పొలాలను దున్ని ఎరువులు జల్లుతున్నారు.

గత ఏడాది తీవ్ర వర్షాభావంతో సాగుకు అనుకూలించ లేదు. ఈ ఏడాది వర్షాలు ఆశించిన మేరకు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుండటంతో రైతులు పొలాల వైపు అడుగులు వేస్తున్నారు.

ముగిసిన ఆరు రౌండ్ల వేలం

» ఇప్పటి వరకు రూ.204 కోట్ల విక్రయాలు
» 8.09 మిలియన్ల పొగాకు అమ్మకాలు


వెల్లంపల్లి కేంద్రంలో జరుగుతున్న పొగాకు కొనుగోళ్లు

సంతనూతలపాడు, జూన్ 8 మండలపరిధిలోని పేర్నమిట్ట సమీపంలోని ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారంతో 6 రౌండ్ల పొగాకు వేలం ప్రక్రియ ముగిసినట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 8.09 మిలియన్ల పొగాకు విక్రయాలు జరిగినట్లు తెలిపారు. దీనిలో బ్రైట్‌గ్రేడ్ 15.08 శాతం, మీడియం గ్రేడ్ 22.41 శాతం, తక్కువ గ్రేడ్ భాగం 61.99 శాతం విక్రయాలు జరిగాయి. ఇప్పటివరకు వచ్చిన సరాసరి ధర రూ.251.91లు పలుకగా అధికధర రూ.360, అత్యల్ప ధర రూ.205 వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు రూ.204 కోట్ల పొగాకు విక్రయాలు జరిగినట్లు తెలిపారు. 76రోజుల పాటు జరిగిన వేలంలో 46 కంపెనీలు పాల్గొన్నాయి.

పొగాకు గరిష్ఠ ధర రూ.300

ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారం అమ్మకాలకు గుర్వారెడ్డిపాలెం నుంచి 940 పొగాకు బేళ్లు రాగా 887 బేళ్లు అమ్ముడైనట్లు, 53 బేళ్ల తిరస్కరణకు గురైనట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవి కాంత్ తెలిపారు. గరిష్ఠ ధర కేజీ రూ.330లు పలకగా, కనిష్ఠ ధర రూ.205, సరాసరి ధర రూ.284.14 వచ్చినట్లు తెలిపారు. వేలంలో 29 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వెల్లంపల్లిలో కిలో పొగాకు రూ. 330

మద్దిపాడు, జూన్ 8: వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో శనివారం పొగాకు కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కిలో ధర రూ.330 పలికింది. శనివారం చిలకలూరిపేట క్లస్టర్ నుంచి 792 పొగాకు బేళ్లు రాగా 720 బేళ్లు వ్యాపారులు కొనుగోలు చేశారు. అయితే గరిష్ఠ ధర రూ. 330 కాగా కనిష్ఠ ధర రూ. 205 పలికింది. సరాసరి ధర కిలోకు రూ. 277.60 వచ్చిందని వేలంకేంద్రం కార్యనిర్వహణాధికారి కోవి రామకృష్ణ తెలిపారు. రైతులు నాణ్యమైన పొగాకును వేలం కేంద్రానికి తీసుకురావాలని, దానికి గిట్టుబాటు ధర ఉంటుందని ఆయన సూచించారు.

ఆన్‌లైన్‌లో 'పది' మూల్యాంకనం

ఒంగోలు(విద్య), జూన్ 8 : స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మునిసిపల్ హైస్కూలులో ఈనెల 6న ప్రారంభమైన పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం శనివారంతో ముగిసింది. తెలుగు, హిందీ, ఇంగ్లీషు, ఫిజికల్ సైన్స్, బయాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. మూల్యాంకనానికి 6నుంచి 9వతేదీ వరకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ అవకాశం ఇచ్చినా ఒక రోజు ముందుగానే మూల్యాంకనాన్ని ముగించారు.

కాగా గణితం సబ్జెక్టు జవాబు పత్రాల మూల్యాంకనం శనివారం ప్రారంభమైంది. ఈ జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో ట్యాబ్‌ల ద్వారా ఉపాధ్యాయులు ఇళ్ల వద్దనే మూల్యాంకనం చేస్తారు. ఒంగోలు డీఆర్‌ఆర్‌ఎం మునిసిపల్ హైస్కూలులో జవాబు పత్రాల స్కానింగ్ కోసం ప్రత్యేకంగా స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు.

విద్యార్థి వివరాలు ఉన్న పార్ట్-1 మినహా మిగతా జవాబు పత్రం మొత్తం స్కానింగ్ చేస్తారు. విద్యార్థి వివరాలను గోప్యంగా ఉంచేందుకు పార్ట్-1ను కనిపించకుండా స్కానింగ్ చేస్తున్నారు. స్కానింగ్ పూర్తయిన జవాబు పత్రాలను ఎంపిక చేసిన గణితం ఉపాధ్యాయుల లాగిన్‌కు పంపిస్తున్నారు.

లాగిన్‌ను వారు ఓపెన్ చేసి జవాబు పత్రాలను దిద్ది ఆన్‌లైన్‌లోనే మార్కులు వేస్తారు.

ఓపెన్ స్కూలు పరీక్షకు 140 మంది గైర్హాజరు

ఒంగోలు(విద్య), జూన్ 8 : జిల్లాలో ఈనెల 1నుంచి జరుగుతున్న ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు శనివారం ముగిశాయి. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. పరీక్ష చివరి రోజు శనివారం 1,139 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 999 మంది హాజరు కాగా 140 మంది గైర్హాజరయ్యారు. 10వ తరగతి సోషల్ స్టడీస్ పరీక్షకు 459 మంది విద్యార్థులకు 374 మంది హాజరు కాగా 85 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ కెమిస్ట్రీ పరీక్షకు 74 మందికి గాను 663 మంది పరీక్షకు హాజరు కాగా 81 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ ఎకనామిక్స్ పరీక్షకు 395 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 336 మంది రాగా 59 మంది గైర్హాజరయ్యారు.

పాలిటెక్నిక్ భవనానికి మరమ్మతులు

కొత్తపట్నం(ఒంగోలునగరం) జూన్ 8: మండలంలోని ఈతముక్కల మహిళా పాలిటెక్నిక్ భవన మరమ్మతులకు ప్రభుత్వం రూ. 1.35 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో కళాశాలలో అవసరమైన పనులు చేపట్టనున్నారు. పనుల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం రహదారులు భవనాల శాఖకు అప్పగించింది. పనుల నిర్వహణకు సంబంధించిన టెండర్ పూర్తయ్యింది. త్వరలోనే ఈపనులను ప్రారంభించనున్నారు. ఈ నిధులతో భవనానికి మరమ్మతులు చేయటంతో పాటు కళాశాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించనున్నారు.


ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన ఆటో

ఆటో బోల్తా.. ఒకరు మృతి

వెలిగండ్ల, జూన్ 8 : అతివేగంగా వెళ్తున్న ఆటో బోల్తాపడి ఒకరు మృతిచెందారు. ఈఘటన శనివారం సాయంత్రం మండలంలోని పందువ గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఎస్‌ఐ ఎం.శివ తెలిపిన వివరాల ప్రకారం.. పెరుగుపల్లి గ్రామానికి చెందిన కత్తి పోలు(70) ఓ కార్యక్రమానికి హనుమంతునిపాడు మండలం రామాయపల్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు. ఈక్రమంలో పందువ గ్రామం సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ పక్కన కూర్చున్న కత్తిపోలు ఆటో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం కనిగిరికి తరలిస్తుండంగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


కనిగిరిలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పిస్తున్న ఉపాధ్యాయులు

కనిగిరి, జూన్ 8: నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలు చిరునామా అని హెచ్ ఎం కలవా విజయలక్ష్మి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూలో శనివారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి బాలికలను పాఠశాలలో చేర్పించే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు, పుస్తకాలు, బ్యాగ్‌లు, ఇతర సామగ్రి ఇస్తున్నట్టు చెప్పారు. పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థి నులకు పౌష్టికాహారం అందిస్తున్నట్టు చెప్పారు. ప్రతి వారం పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపా ధ్యాయులు టి.రమణారెడ్డి, రంగారెడ్డి, సత్యగోపాల్, కాశీం, పాశం సుశీల, రమాదేవి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

దర్శి జూన్ 8: దర్శి నియోజకవర్గంలోని వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు, విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. దర్శి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలని, ప్రశాంత వాతావరణం కొనసాగే విధంగా ప్రజలు సహకరించాల ని కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

AJ ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

జ్యోతిష్యాలయం
■ ఆదిశక్తి రేణుక యల్లమ్మ తల్లి జ్యోతిష్యము చెప్పబడును. ప్రేమ, పెళ్ళి, సంతానం, ఆరోగ్యం, కుటుంబ సమస్యలు, ఏ సమస్యలైన పరిష్కారం చెప్పబడును. సంప్ర॥ G.కృష్ణంరాజు, R.T.C.బస్టాండు దగ్గర, ఒంగోలు, సెల్: 9640409458
AJO-183870

ఇంటి ఋణాలు
■ ఇంటి మీద, ఖాళీ స్థలాల మీద, వ్యవసాయ పొలాల మీద, బిజినెస్‌కు లోన్స్, అపార్ట్‌మెంట్స్, కారు ఋణాలు తక్కువ వడ్డీకి మొదలగు వాటికి ఇప్పించబడును. సంప్ర॥ 95024 66253.
AJO-183747

PLOTS FOR SALE
■ ప్లాట్ ఫర్ సేల్, నూతన వెంచర్స్ ఒంగోలు కార్పోరేషన్‌లో BMR అర్జున్ విల్లాస్ వెనుక, 100% క్లియర్ టైటిల్‌తో రెసిడెన్సియల్ ప్లాట్స్ అందుబాటులో... సంప్ర॥ సెల్: 89852 86627, 98497 60806
AJO-183725

TO-LET
■ ఒంగోలు కొత్త బైపాస్‌కు అతి దగ్గరలో కేశవరాజుకుంట వద్ద 1700, 1600, 1500 చ॥అ॥లో 3 ప్రక్కల రోడ్లు గల 3 గోడౌన్స్ మరియు రోడ్ ఫేసింగ్‌లో 5 షాపులు అద్దెకు / లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 9290081304
AJO-151234

FLAT FOR SALE
■ ఒంగోలు కొప్పోలు రోడ్‌లోని డ్రీమ్స్ స్కూల్ వెనుక గల 3 బెడ్‌రూమ్ గ్రూప్ హౌస్ అపార్ట్‌మెంట్ రెడి టూ ఆక్యుపై, సంప్ర॥ అమరా కన్‌స్ట్రక్షన్స్, సెల్: 9440265170, 9164217325
AJO-151233

AYURVEDA
■ ధనవంతి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స నుంచి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. తక్షణమే కాల్ చేయండి. 7411665060
AJH-002397

HOUSE FOR SALE
■ ఒంగోలు నిర్మల్‌నగర్, నారాయణ పబ్లిక్ స్కూల్ ప్రక్కన గల 31 గదుల ఇల్లు అమ్మబడును. గది రూ. 8.10 లక్షలు, సంప్ర॥ సెల్: 9849076724
AJO -151236

రియల్ ఎస్టేట్
■ అమరావతి రోడ్డు, తాడికొండ అడ్డరోడ్డు దగ్గరలో CRDA ప్లాట్స్ కలవు. సంప్రదించండి : RAVI - 9059440723
AJG-191134

రియల్ ఎస్టేట్
■ శ్రీసాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొన॥, అమ్మ॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళి నగర్, 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, సంప్ర॥ 98490 38672, 81869 46260.
AJG-191274

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥
ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥
Asst-Cir-Manager. 9985411484





నాడు-నేడు నొక్కుడు



గుంటూరు ఎన్జీవోకాలనీ ఎస్‌కేబీపీఎం స్కూల్‌లో నిర్మాణ దశలోనే గదులు

- తల్లిదండ్రుల కమిటీ పేరుతో వైసీపీ నేతలే పనులు
- అరకొర సాగిన పనులు.. యథేచ్ఛగా బిల్లులు చెల్లింపు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.600 కోట్లకుపైగా వ్యయం
- ఐదేళ్లు గడుస్తున్నా పాఠశాలల్లో కొలిక్కిరాని పనులు
- మొదటి దశలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు మూలకు
- పనులపై విచారణకు ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్

గుంటూరు(విద్య), జూన్ 8: విద్యావ్యవస్థలో సంస్కరణలు పేదలకు కూడా కార్పొరేట్ తరహా విద్య అంటూ వైసీపీ ప్రభుత్వం ఊదరగొట్టింది. నాడు నేడు పేరుతో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల రూపురేకలు మారుస్తామని, విద్యార్థులకు అత్యాధునిక వసతులు, సమగ్ర సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించింది. నాడు- నేడు పేరుతో పెద్దఎత్తున పనులు చేపట్టింది. ఆయా పనులను పాఠశాలల వారీగా గుర్తించి తల్లిదండ్రుల కమిటీలతో చేయించాలే వైసీపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే తల్లిదండ్రుల కమిటీల ముసుగులో వైసీపీ నాయకులు చాలా దగ్గర్ల ఆయా పనులను దక్కించుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాడు నేడు తొలి దశలో 1149 పాఠశాలలను ఎంపిక చేసి దాదాపు రూ.325 కోట్లకుపైగా ఖర్చు చేసినట్లు సమాచారం. రెండో దశలో 1344 పాఠశాలలను ఎంపిక చేసి మరో 340 కోట్లు వెచ్చించి ఆధునికీకరణ పనులు చేపట్టారు. అయితే రంగులేసి.. తూతూ మంత్రపు పనులతో మమ అనిపించి రూ.లక్షల్లో జేబుల్లో వేసుకున్నారన్న విమర్శలు వచ్చాయి. అయితే ప్రభుత్వం వారిదే కావడం.. ఇష్టారీతిన పనులు చేసినా అటు ఉపాధ్యాయులు, ఇటు అధికారులు ప్రశ్నించలేకపోయారు. నాణ్యతా లోపంతో ఆయా పనులు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చినా ఇంతకాలం ఎవరూ నోరుమెదపలేదు. ఇక ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా సాగిన పనులు ఐదేళ్లు కావస్తున్నా కొలిక్కిరాలేదు. శిథిలమైన పాఠశాలలను అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుతున్నామనే ముసుగుతో తల్లిదండ్రుల కమిటీల మాటున చేసిన పనులతో వైసీపీ నాయకులు పెద్దఎత్తున దోచుకున్నారనే ఆరోపణలు మొదటి నుంచి ఉన్నాయి. తాగునీరు, టాయిలెట్, ఫర్నీచర్, కాంపౌండ్ వాల్, రంగులు, మరమ్మతులు, ఫ్యాన్లు, లైట్లు, వంటగది, ఇంగ్లీషు మీడియం ల్యాబ్‌ల ఏర్పాటు పేరుతో పెద్ద మొత్తంలో కమీషన్లు దండుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గుంటూరు సహా పల్నాడు, బాపట్ల జిల్లా కేంద్రాల నుంచి మారుమూల గ్రామాల్లోని పాఠశాలల వరకు సక్రమంగా పనులు చేయలేదు. కార్పొరేట్ కట్టడాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యా వికాసానికి బాటలు వేస్తున్నామని నమ్మించిన వారు పనులను మాత్రం పూర్తిచేయలేదు.



నల్లపాడులోని జడ్పీ స్కూల్‌లో వాటర్ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన కూలర్

నిర్మాణ దశలోనే పనులు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో నాడు నేడు పనులు 2021లో ప్రారంభించారు. దాదాపు ఐదేళ్లు పూర్తి కావస్తున్నా పనులు ఇంకా పూర్తికాలేదు. గుంటూరులోనే అనేక పాఠశాలల్లో నిర్మాణ పనులు వెక్కిరిస్తున్నాయి. ప్రతి దగ్గర వైసీపీ వారే ఆయా పనులు చేపట్టారు. అనేక చోట్ల పనుల్లో నాణ్యత లోపం కనిస్తున్నా బిల్లులు చెల్లింపు మాత్రం యథేచ్ఛగా సాగింది. మొదటి విడతలో పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటు ఇప్పుడు దాదాపు మూత పడ్డాయి. కాంట్రాక్టు ఏజన్సీ ఐదేళ్లపాటు మరమ్మతులు చేయాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రెండో దశలో కూడా సంవత్సరం క్రితం అనేక పాఠశాలలకు వాటర్ ప్లాంట్లు వచ్చాయి. వీటిని ఇంత వరకు వినియోగం లోకి తీసుకురాలేదు. పనుల పర్యవేక్షణను విద్యాశాఖ అధికారులు అసలు పట్టించుకోలేదు. పనుల పురోగతిని యాప్‌లో నమోదు చేయమని ఉపాధ్యాయులకు ఆదేశాలు ఇవ్వడం తప్ప క్షేత్రస్థాయిలో నాణ్యత, పనుల వేగం గురించి ప్రశ్నించిన దాఖలాలు లేవు. దీంతో నాడు నేడు పనులు ఇష్టారాజ్యంగా సాగాయి. కొంతమంది అధికారులు ఇందుకు ఇతోధికంగా సహకారం అందించి బిల్లుల మంజూరులో భారీ స్థాయిలో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దండుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పల్నాడు జిల్లాలో నాడు నేడు పనులు చేసే కాంట్రాక్టర్లను బెదిరించి నరసరావుపేటలో విద్యాశాఖ కార్యాలయం నిర్మాణం కోసం అప్పటి ఇన్‌చార్జి డీఈవో మేకతోటి వెంకటప్పయ్య నిధులు వసూలు చేసిన విషయం బహిర్గతమైన విషయం తెలిసిందే. ఇలా నాడు నేడు పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని అటు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

చెత్తపన్నుకు.. చెక్

- పట్టణ వాసులకు శుభవార్త
- వసూలు నిలిపివేయాలని ఆదేశాలు
- వైసీపీ హయాంలో రూ.9.48 కోట్లు వసూలు
- ప్రజలపై ఆర్థిక భారాన్ని తొలగించిన కూటమి ప్రభుత్వం

సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటూ పాలన సాగించిన వైసీపీ పాలకులు ప్రజలను అందినకాడికి పిండేశారు. పన్నులు, చార్జీలు, ధరలతో విపరీతంగా దోచేశారు. పన్నుల్లో ప్రధానంగా చెత్త పన్ను ఒకటి. ఎక్కడా లేని విధంగా.. ఎప్పుడూ చూడని విధంగా.. ఏ ప్రభుత్వం చేయనట్లుగా.. చెత్త పన్ను వసూలు చేసి ముఖ్యమంత్రిగా జగన్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. చెత్త ప్రభుత్వం.. చెత్త ముఖ్యమంత్రి అన్న విమర్శలు కూడా వచ్చాయి. చెత్తపన్నుపై ప్రజలతో పాటు ప్రతిపక్షాలు ఆందోళనలు చేశాయి. అయినా వెనక్కి తగ్గని జగన్ ప్రభుత్వం మున్సిపాల్టీ ప్రాంతాల్లోని ఇళ్ల నుంచి చెత్త పన్నును ప్రత్యేకంగా వసూలు చేసింది. రోజుకు రూ.2 నుంచి 4వరకు ప్రతీ ఇంటి నుంచి చెత్త సేకరణ పేరుతో వసూలు చేసింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని పుర ప్రజల ముక్కు పిండి మరీ రూ.9.48 కోట్లు వసూలు చేశారు. చెత్త పన్ను వసూలు బాధ్యతలను సచివాలయాలకు, వారు వలంటీర్లకు లక్ష్యాలు విధించి మరీ అప్పగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రానున్న నేపథ్యంలో తాజాగా చెత్త పన్ను వసూళ్లను ఆపేశారు. దీంతో పట్టణాల్లో ప్రజలు చెత్త పన్ను నుంచి తప్పించుకున్నారు.

(గుంటూరు, నరసరావుపేట ఆంధ్రజ్యోతి)

వైసీపీ ప్రభుత్వ పన్నుల బాదుడు నుంచి కుటమి ప్రభుత్వం ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు సిద్ధమైంది. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా చెత్త పన్నుకు చెక్ చెప్తూ పుర ప్రజలకు శుభవార్తను అందించింది. తాము అధికారంలోకి వస్తే చెత్త పన్ను ఎత్తివేస్తానని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబు ఇచ్చిన హామీ అమలుకు సిద్ధమయ్యారు. కూటమి విజయం సాధించగానే చెత్త పన్ను వసూలు నిలిపివేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రభుత్వం ఏర్పడ్డాక చెత్త పన్ను రద్దు చేస్తే జీవో విడుదల చేయనుంది. వైసీపీ ప్రభుత్వం పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని మున్సిపల్ ప్రజల నుంచి చెత్త పన్ను రూ.9.48 కోట్లు వరకు వసూలు చేసింది. ఆస్తి పనుల కంటే ఎక్కువగా ప్రజల ముక్కు పిండి మరీ చెత్త పన్ను వసూలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కింది. క్లాప్ పేరుతో నూతన పారిశుధ్య విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు వైసీపీ ప్రభుత్వం గొప్పగా ప్రకటించుకుంది. దీనిని అమలులో చతికిల పడింది. క్లాప్ అట్టర్ ప్లాప్ అయింది. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయాల్సిన వైసీపీ ప్రభుత్వం ఈ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పుకుంది. వలంటీర్లకు లక్ష్యాలు విధించి మరీ చెత్త పన్ను వసూలు చేయించారు. దీంతో వలంటీర్లు లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందించే సమయంలో చెత్త పన్ను మినహాయించుకున్న సంఘటనలున్నాయి.

ఒక్కో ఇంటి నుంచి రూ.720 వసూలు

సేవా రుసుము పేరుతో చెత్తకు పన్ను విధించడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా మున్సిపల్ అధికారులు బెదిరించి మరీ చెత్త పన్ను వసూలు చేశారు. పరిశుభ్రత లేకుండా చెత్త పన్ను ఏమిటని ప్రజలు ప్రశ్నించినా లెక్క చేయలేదు. పారిశుధ్య పనులకు అయ్యే ఖర్చును ప్రజలపైనే భారం వేశారు. పేద.. ధనిక అన్న తేడా లేకుండా ప్రతి ఇంటి నుంచి నెలకు రూ.60 నుంచి రూ. 120 వరకు వసూలు చేసింది. ఆ ప్రకారం ఏడాదికి రూ.720 వసూలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో పేదల గృహాలకు ఇంటి పన్ను కంటే చెత్త పన్ను అధికంగా వసూలు చేశారంటే ఆశ్చ ర్యం కాదు. స్థానిక సంస్థల నింబంధనల ప్రకారం ఆస్తి పన్నులో పారిశుధ్య పన్ను కూడా కలిసి ఉంటుంది. అయినా ప్రత్యేకంగా చెత్త పన్ను వసూలు చేసి వైసీపీ ప్రభుత్వం తన ప్రత్యేకతను చాటుకుంది.

సేవా రుసుము పేరుతో బాదుడు

గుంటూరు కార్పొరేషన్‌లో 2,17,544 ఇళ్లు ఉండగా వీటిలో 14,720 వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్టుగా గుర్తించి సేవా రుసుము పేరుతో చెత్త పన్ను బాదేశారు. ఇంటికి రూ.60, హోటళ్లకు రూ.1000, బార్ అండ్ రెస్టారెంట్లకు రూ.2000, 40 పడకల ఆస్పత్రులకు రూ.7500, కల్యాణ మండపాలకు రూ.2500 నుంచి రూ.7500, విద్యా సంస్థలకు రూ.300 నుంచి 2000 వరకు చెత్త పన్నును అమలు చేశారు.

చెత్త పన్ను వసూలు మున్సిపాల్టీల వారీగా..

మునిసిపాల్టీ	వసూలు చేసిన పన్ను
నరసరావుపేట	96,54,888
చిలకలూరిపేట	1,16,98,990
మంగళగిరి, తాడేపల్లి	1,86,17,910
తెనాలి	3,61,31,720
బాపట్ల	59,16,790
చీరాల	1,05,18,470

వెబ్‌సైట్‌లో అలానే ఉంచిన సీడీఎంఏ



దేశంలో ఎక్కడా లేని విధంగా వైసీపీ ప్రభుత్వం విధించిన చెత్త పన్నును కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇంకా మున్సిపల్ పరిపాలన శాఖ అధికారుల తీరులో మార్పు లేదు. సీడీఎంఏ(కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) శాఖ నేటికీ చెత్తపన్ను బకాయిలను అలానే వెబ్‌సైట్‌లో ఉంచింది. వైసీపీ ప్రభుత్వం పతనమైపోయినా ఇంకా సీఎల్‌ఏపీ పేరుతో ఆరు నెలల చెత్త పన్ను బకాయిని చూపెడుతున్నది. సీడీఎంఏ వెబ్‌సైట్‌లో నేటికీ సీఎల్‌ఏపీ ఆప్షన్‌కు వెళ్లి యూజర్ ఫీజు బకాయి చూస్తే ప్రతీ కుటుంబంపై రూ.720 బకాయి చూపిస్తున్నది. 2021 అక్టోబరు మొదలు 2022 మార్చి వరకు బకాయి ఉన్నట్లు చూపుతున్నది.

అమరావతిలో.. పనుల సందడి



హైకోర్టు నుంచి హెచ్‌వోడీ క్వార్టర్స్ వరకు...



సీడ్ యాక్సెస్ రోడ్డులో..

ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన అమరావతిలో పనుల హడావుడి మొదలైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో ఆగిపోయిన పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ అధికారులు రంగంలోకి దిగారు. రెండు రోజులుగా జరుగుతున్న పనులతో రాజధాని గ్రామాల్లో కూలీలు, యంత్రాల సందడి నెలకొంది. చిట్టడివిలా మారిన రాజధాని ప్రాంతంలో ముళ్ల కంపలను 76 ఎక్స్‌కవేటర్లతో తొలగిస్తున్నారు. ఉద్దండ్రాయుని పాలెంలో అమరావతికి మోదీ శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని శుభ్రం చేస్తున్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగిస్తున్నారు. రోడ్ల మధ్యలో ఏర్పడిన గుంతల పూడ్చివేతకు చర్యలు తీసుకుంటున్నారు. ఐఏఎస్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు, హైకోర్టు జడ్జీల బంగ్లాల వద్ద పనులు చేపట్టారు. శనివారం సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్ ఆయా పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు.

- తుళ్లూరు





పెదపరిమి నుంచి తుళ్ళూరు వెళ్లే రోడ్డులో పిచ్చి చెట్లను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్‌లు

అగ్రికల్చర్ అసిస్టెంట్ల ప్రమోషన్స్ ఆపాలని ఆదేశాలు

గుంటూరు సిటీ, జూన్ 8 : జిల్లాలో ని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్ల ప్రమోషన్ లకు బ్రేక్ పడింది.ఈ మేరకు వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొలువు తీరిన తర్వాత ప్రమోషన్ ల వ్యవహారం లో చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ తాజా ఉత్తర్వులుతో జిల్లాలోని 164 మంది అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఆశల పై నీళ్లు పడ్డాయి.వాస్తవానికి వారికి అగ్రికల్చర్ అసిస్టెంట్ నుండి వ్యవసాయ విస్తరణ అధికారులుగా నియమించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అందుకు అనుగుణంగా జాబితా తయారు చేసిన జిల్లా వ్యవసాయ అధికారులు రాష్ట్ర అధికారుల అనుమతి కోసం వేచి చూస్తుండగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రభుత్వం మారటం తో ప్రమోషన్‌ల వ్యవహారంలో బ్రేక్ పడింది.

చరిత్ర తిరగరాసిన ఎంఎం కొండయ్య

- త్రిముఖ పోరులో టీడీపీ విజయం
- 2009, 2014లో టీడీపీ అభ్యర్థుల ఓటమి



కొండయ్య, గరటయ్య, రాజశేఖరబాబులను సన్మానిస్తున్న కూటమి శ్రేణులు (పాత చిత్రం)

చీరాల, జూన్ 8: చీరాల అంటే త్రిముఖ పోరు. ఈ త్రిముఖ పోరు టీడీపీకి అచ్చిరాలేదు. 2009, 2014లో ఇక్కడ టీడీపీ ఓడిపోయింది. అయితే గతా నికి భిన్నంగా త్రిముఖ పోరులో ఈ సారి కూటమి తరఫున టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎంఎం కొండయ్య విజయం సాధించి చరిత్రను తిరగ రాశారు. కొండయ్యకు 71,360, వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేశ్‌కు 50,802, కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌కు 41,295 ఓట్లు పోలవగా కొండయ్య 20,984 ఓట్లు మెజార్టీ సాధించారు. చీరాల బరిలో 15 మంది ఉన్నా ప్రధానంగా ముగ్గురు అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొన్నా కొండయ్య సత్తా చాటి టీడీపీ జెండా ఎగురవేశారు. ఎన్నికలకు రెండేళ్ల ముందు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీక రించిన ఎం.ఎం కొండయ్య తనదైన శైలిలో పార్టీని బలోపేతం చేస్తూ వచ్చారు. ఒక్కడిగా చీరాల వచ్చి కనీసం అద్దెకు ఇల్లు తీసుకునేందుకు కూడా అవాంతరాలు ఎదుర్కొంటూ, పట్టువీడకుండా అధిష్ఠానం నిర్ణయం, సూచనలు శిరోధార్యం అంటూ ముందుకు సాగుతూ శ్రేణులను కూడగట్టారు. వ్యతిరేక స్వరం వినిపించిన నాయకులను అంతిమంగా తనవైపు తిప్పుకున్నారు. దీంతో పాటు కూటమి నేతలతో సంయమనం పాటిస్తూ, చాపకింద నీరులా విపక్షాల నుంచి మద్దతు పొందారు. ఎన్నికలకు కొంతకాలం ముందు పర్చూరు వైసీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమంచి కృష్ణమోహన్ అక్కడ నుంచి చీరాల చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ క్రమంలో టీడీపీ అభ్యర్థిగా ఎం.ఎం కొండయ్య, వైసీపీ అభ్యర్థిగా కరణం వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచిల మధ్య పోటీ నెలకొంది. పోలింగ్ సరళి తీరును పరిశీలించిన అనంతరం టీడీపీ, వైసీపీ మధ్య ప్రధాన పోటీ ఉంటుందని తేలింది. అయితే ఆమంచి వైసీపీ ఓట్లకు గండి కొడతారని అందరూ ఊహించగా అదే జరిగింది. కూటమి అభ్యర్థి కొండయ్య వ్యూహాత్మక అడుగులు, సరళ స్వభావం, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, చంద్రబాబు పరిపాలన దక్షత అన్ని కలసి ఆయన భారీ మెజార్టీని కైవసం చేసుకున్నారు.

2009, 2014లో..

2009, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో చీరాలలో త్రిముఖ పోటీ ప్రధానంగా ఉంది. 2009 ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమంచి కృష్ణమోహన్, టీడీపీ అభ్యర్థిగా జంజనం శ్రీనివాసరావు, ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా డాక్టర్ పాలేటి రామారావు పోటీ పడ్డారు. పాలేటి టీడీపీ ఓటు బ్యాంకును చీల్చడంతో ఆమంచి గెలుపొందారు. 2014లో స్వతంత్ర(నవోదయం పార్టీ) అభ్యర్థిగా ఆమంచి కృష్ణమోహన్, టీడీపీ అభ్యర్థిగా పోతుల సునీత, వైసీపీ అభ్యర్థిగా యడం బాలాజీలు బరిలో నిలిచారు. ఆమంచి రూపంలో టీడీపీ, వైసీపీ ఓటు చీలింది. దీంతో ఆమంచి విజయం సాధించి వైసీపీలో చేరారు. 2019లో టీడీపీ తరఫున కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ నుంచి ఆమంచి కృష్ణమోహన్ పోటీలో ఉండగా వారి మధ్య పోటీ నెలకొంది. ఈ క్రమంలో కరణం బలరాం 17,419 ఓట్ల మెజార్టీతో గెలుపొంది వైసీపీలో చేరారు. తాజా ఎన్నికల్లో ఆయన తనయుడు వెంకటేశ్ వైసీపీ నుంచి బరిలో నిలిచారు.

కేంద్ర మంత్రివర్గంలో.. చోటుదక్కేనా?

- ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి పెమ్మసాని పేరు
- సీనియర్ హోదాలో శ్రీకృష్ణదేవరాయలు ప్రయత్నాలు





గుంటూరు, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అనూహ్య విజయం సాధించిన ఎన్‌డీఏ కూటమి ఎంపీలలో కొందరికి కేంద్ర మంత్రివర్గంలో అడుగుపెట్టే అవకాశం వచ్చింది. కూటమిలో టీడీపీతో పాటు జనసేన, బీజేపీ కూడా ఉండటంతో ఆ పార్టీ వారికి కూడా ఒకరిద్దరి కి అవకాశాలు దక్కనున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి కూటమి తరఫున ముగ్గురు ఎంపీలు ఎన్నికయ్యా రు. వారిలో గుంటూరు నుంచి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ గెలుపొందారు. ఎంపీగా తొలిసారే పార్లమెంటులోకి అడుగుపెడుతున్న ప్పటికీ మంచి మెజార్టీతో విజయం సాధించి గుంటూరు లోక్‌సభ స్థానంలో రికార్డు సృష్టించారు. పెమ్మసాని తన ప్రత్యర్థి కంటే 3 లక్షల 44వేల ఆధిక్యతతో విజయ ఢంకా మోగించారు. రాజకీయాలకు కొత్తైనప్పటికీ ఎంతో అనుభవి జ్ఞుడిగా అడుగులు వేసి లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూటమి అభ్య ర్థులు విజయం సాధించ డంలో తన వంతు పాత్ర పోషించారు. ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజక వర్గంలో రెండు దశాబ్దాల తర్వాత టీడీపీ జెండా ఎగురవేయటంలో పెమ్మసాని కీలకంగా వ్యవహరించారు. పైగా పార్టీ సుప్రీం చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ ఈ ఎన్నికల్లో పార్టీకి ఆర్థికంగా అండగా నిలిచి మంత్రి రేసులో ముందంజలో ఉన్నారు. పైగా రాజధాని ప్రాంత ఎంపీ కావడంతో పెమ్మసానికి కేంద్ర మంత్రి పదవి దక్కితే అమరావతి అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందనే భావన కూడా పార్టీ వర్గాల్లో ఉంది. నరసరావుపేట నుంచి రెండో సారి గెలుపొందిన లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా కేబినెట్ మంత్రి పదవి కోసం ప్రయత్నం చేస్తున్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న లావు తనకున్న అనుభవం దృష్ట్యా చంద్రబాబు తన పేరు కూడా పరిశీలిస్తారని ఆశిస్తున్నారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం మోర్జంపాడుకు చెందిన వల్లభనేని బాలశౌరి జనసేన తరఫున మచిలీపట్నం నుంచి పోటీ చేసి ఎంపీగా విజయం సాధించారు. రెండో సారి పార్లమెంటులోకి అడుగు పెడుతున్న ఆయన కూడా మంత్రివర్గంలో చోటు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.


పసుపు, గులాబీ రంగు గులాములతో శింగరకొండకు వచ్చిన గొర్రెలు

శింగరకొండలో గొర్రెల ప్రదక్షిణ

» పసుపు, గులాబీ రంగుల గులాములతో ఆకట్టుకున్న మంద

» టీడీపీపై అభిమానం చాటుకున్న కాపరులు

అద్దంకి, జూన్ 8 : శింగరకొండకు పలు గ్రామాల నుంచి కాపరులు గొర్రెల మందను తోలుకొచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. భారీ ఎత్తున టీడీపీ కూటమి విజయం సాధించిన నేపథ్యంలో టీడీపీ సానుభూతి పరులైన కాపరులు శింగరకొండకు పసుపు, గులాబీ రంగు గులాములు చల్లిన గొర్రెల మందను పెద్ద ఎత్తున తీసుకొచ్చి మొక్కులు తీర్చుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

శింగరకొండలో భక్తుల రద్దీ



అద్దంకి, జూన్ 8 : శింగరకొండలో శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పూజలలో పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆకు, అర్చన, వాహన పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో పాటు, టీడీపీ శ్రేణులు శింగరకొండకు రావడంతో రద్దీగా మారింది. ట్రాఫిక్ కూడా నిలిచిపోయింది

కాలినడకన మొక్కులు తీర్చుకున్న శ్రేణులు

శింగరకొండలో టీడీపీ నేతల ప్రత్యేక పూజలు

అద్దంకి, జూన్ 8 : టీడీపీ అధికారంలోకి రావడంతో పార్టీ శ్రేణులు శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం మహిళలు పెద్ద సంఖ్యలో మండపం వద్ద నుంచి కాలినడకన బయలుదేరి శింగరకొండకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్రావారిపాలెం టీడీపీ నేతలు దొప్పలపూడి ప్రసాద్, నర్రా రవీంద్ర, సుబ్బయ్య, బిళ్లపాటి రామాంజనేయులు తదితరుల ఆధ్వర్యంలో శింగరకొండకు వెళ్లి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కుంకుపాడు, పార్వతీపురం నుంచి టీడీపీ శ్రేణులు, మహిళలు కాలినడకన శింగరకొండకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాదయాత్రగా తరలిన వి.కొప్పరపాడువాసులు

బల్లికురవ: టీడీపీ అధికారంలోకి రావడం, గొట్టిపాటి రవికుమార్ మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక కాడంతో మండలంలోని వి.కొప్పెరపాడుకు చెందిన టీడీపీ శ్రేణులు శనివారం శింగరకొండకు కాలినడకన వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. నాయకులు కామినేని శ్యామలరావు, నాగినేని సాంబశివరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, పరిటాల వెంకటరావు, కామినేని నరసింహారావు, ప్రసన్న, మక్కెన వరదయ్య, నూతి హనుమంతరావుతో పాటు మహిళా నేతలు కామినేని వీరలక్ష్మి, అరుణ మరో 70 మంది మహిళలు వి.కొప్పెరపాడులోని శివాలయం నుంచి బయలుదేరి కాలినడకన శింగరకొండకు చేరుకున్నారు.ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


శింగరకొండలో కొబ్బరికాయలు కొడుతున్న టీడీపీ శ్రేణులు


శింగరకొండకు కాలినడకన వెళ్తున్న వి.కొప్పెరపాడు టీడీపీ శ్రేణులు


బైటమంజులూరు నుంచి శింగరకొండకు కాలినడకన వచ్చిన మహిళలు

గుణదల, శింగరకొండకు ..

పంగులూరు : ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు మంత్రి పదవి దక్కాలని కోరుతూ తమ మొక్కు తీర్చుకునేందుకు ముప్పవరం, బైటమంజులూరు గ్రామాలకు చెందిన పలువురు పాదయాత్ర చేపట్టారు. ముప్పవరం గ్రామ ఎస్సీ కాలనీ వాసులు చింతల నాగేశ్వరరావు, పుష్పరాజు, ముత్తయ్య మరియదాసు తదితరులు గుణదలలో మేరీమాత సన్నిధిలో మొక్కు తీర్చుకునేందుకు కాలినడకన పాదయాత్ర చేపట్టగా, బైటమంజులూరు గ్రామ మహిళలు శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి కాలినడకన బయలుదేరారు. శనివారం ఆయా గ్రామాలలోని ప్రధాన కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసిన నేతలు అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. ఈ ప్రారంభకార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, వరపర్ల సుబ్బారావు, గరిమిడి జగన్, బత్తుల వెంకటరావు, హనుమంతరావు, దొప్పలపూడి సుబ్బారావు, కరి సుబ్బారావు, మహిళలు పాల్గొన్నారు.


పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించాలి

ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూన్ 8 : నియోజకవర్గ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించటమే లక్ష్యంగా పనిచేస్తూ, మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పోలీస్ అధికారులకు సూచించారు. పార్టీ కార్యాలయంలో శనివారం డీఎస్పీ బేతపూడి ప్రసాద్, వన్‌టౌన్, రూరల్ సీఐలు శేషగిరిరావు, నిమ్మగడ్డ సత్యనారాయణ, వేటపాలెం ఎస్ఐ సురేష్ ఎమ్మెల్యే కొండయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో సమీక్షించారు. నియోజకవర్గంలో నేరనియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పలు అంశాలపై చర్చించారు. అంతకు ముందు వేటపాలెం మండల అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే కొండయ్యను కలసి శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

పవన్‌కు పాలభిషేకం



పవన్ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న అభిమానులు

చీరాల, జూన్ 8 : మండల పరిధిలోని జాండ్రపేట శివాలయం కల్యాణ మండపంలో జనసేన అధినేత, ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్ చిత్రపటానికి టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాలభిషేకం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు శిద్ధి బుచ్చేశ్వరరావు, నాశిక వీరభద్రయ్య తదితరులు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నిబద్ధతకు, కార్యదక్షతకు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో బట్ట మోహన్‌రావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మోహనరావు, జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రేణుకాంబ అమ్మవారి వార్షికోత్సవం

యద్దనపూడి, (మార్టూరు) జూన్ 8 : యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామంలో ఆదివారం జంపనివారి కులదైవం శ్రీరేణుకాంబ అమ్మ వారి 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం ప్రత్యేకంగా హోమం, యజ్ఞయాగాలు నిర్వహిస్తారు. ఈ ప్రాంతంలోని జంపని కుటుంబాలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామన్నారు.

ప్రధాని ప్రమాణానికి ఆహ్వానం


హేమంత్

చీరాల, జూన్ 8 : ప్రముఖ న్యాయవాది, బీజేపీ బాపట్ల పార్లమెంట్ నియోజవకర్గ సంయోగ్ బండారుపల్లి హేమంత్ కుమార్‌కు బీజేపీ అధిష్టానం నుంచి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ఆహ్వానం అందింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్లనున్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు హేమంత్‌కు అభినందనలు తెలిపారు.

ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అడుగులు

ఎమ్మెల్యే కొండయ్య


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం(చీరాల), జూన్ 8 : ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అడుగులు వేస్తామని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. మండలంలోని దేశాయిపేట పంచాయతీ సిలోన్ కాలనీ నీలకంఠపురంలోని ముత్తు మరియమ్మ గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కాలనీ వాసులు కొండయ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

చినగంజాం, జూన్ 8 : అనుమానంతో భార్యను కిరాతకంగా నరికి హత్య చేసిన భర్తను చినగంజాం పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని మహాలక్ష్మి కాలనీకి చెందిన కత్తి దుర్గను ఆమె భర్త శ్రీను కత్తితో నరికి హత్య చేశాడు. చినగంజాంలో కత్తి శ్రీనును అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న నిందితుడిని విచారిస్తున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసి శ్రీనుని ఆదివారం కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీవేంకటేశ్వరుడిని దర్శించుకున్న మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తిరుమలలోని ఆలయంలో శనివారం బ్రేక్ దర్శనం చేసుకున్నారు.

జాగర్లమూడి మహిళల పాదయాత్ర

» ఏలూరి విజయంతో తీర్చుకున్న మొక్కులు

» అభయాంజనేయునికి పూజలు


స్వామివారి వద్ద కూటమి శ్రేణులు

పర్చూరు, జూన్ 8 : అరాచక వైసీపీ గద్దెదిగాలని, నవ్యాంధ్ర రూపకర్త చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, అభివృద్ధి ప్రదాత ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించాలన్న కోరికలు తీరడం, కూటమి విజయం సాధించడంతో శుక్రవారం జాగర్లమూడి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ధూళిపల్లి వెంకటస్వామి నేతృత్వంలోని మహిళలు పాదయాత్ర చేపట్టారు. గ్రామం నుంచి పాదయాత్రగా పర్చూరులోని శ్రీ అభయాంజనేయస్వామివారి ఆలయానికి చేరుకొని 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన వైసీపీ చీడ నుంచి విముక్తిని కల్గించాలన్న కోర్కె తీరిన నేపథ్యంలో మొక్కు తీర్చుకున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లా శ్రీనివాసరావు(ఫ్యాక్టరీ), అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, అడ్డగడ్డ రామకృష్ణ (రాముడు), యడ్ల సాంబయ్య, పోత్రు అవినాష్, కక్కెర వెంకటశివ, బుల్లెట్ శ్రీను, ముస్లిం యువనాయకులు షేక్.గౌస్, పటాన్ బాజీ(విశ్లేషకులు), షేక్‌బషీర్, హైటెక్ సుభానీ పాల్గొన్నారు.

ఏలూరిపై అభిమానం చాటుకున్న దివ్యాంగులు

ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజయం సాధించడంపై జాగర్లమూడి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ట్రైసైకిల్‌పై వచ్చి శ్రీ అభయాంజనేయ స్వామికి మొక్కులు తీర్చుకొని అభిమానాన్ని చాటుకున్నారు.

తిమిడితపాడు నుంచి పావులూరుకు

తిమిడితిపాడు : ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజయంపై కాంచేడు మండలం తిమిడితపాడుకు చెందిన టీడీపీ శ్రేణులు గ్రామం నుంచి శుక్రవారం పావులూరు అంజనేయస్వామి దేవస్థానానికి పాదయాత్ర చేపట్టారు. మహిళలు, శ్రేణులు స్వామికి మొక్కులు తీర్చుకున్నారు.

అంబరాన్నంటిన విజయోత్సవ ర్యాలీ

టీడీపీ ప్రజా కూటమి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. నాగులపాలెం గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నాగులపాలెం నుంచి పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ ర్యాలీ చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని ప్రజా కూటమి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించి ర్యాలీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నేతలు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఏలూరి గెలుపుపై పూజలు

మార్టూరు : హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించిన ఏలూరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ భగవంతునికి కృతజ్ఞతలు తెలియచేస్తూ శనివారం కార్యకర్తలు దేవాలయాల్లో పూజలు చేస్తున్నారు. మండలంలోని రాజుగారిపాలెంలో నాయకులు, కార్యకర్త లు, మహిళలు ఉదయం కొండపై ఉన్న వీరాంజనేయస్వామి గుడికి వెళ్లి 101 కొబ్బరికాయలను కొట్టి స్వామి వారికి పూజలు చేశారు. ద్రోణాదులలో శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో మహిళలు స్వామి వారి విగ్రహానికి పూలదండలతో, అరటికాయలతో, తమలపాకులతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, అర్చనలు చేశారు.

పూసపాడు నుంచి ..


ట్రైసైకిల్‌పై వచ్చి మొక్కు చెల్లించుకున్న అభిమాని

ఇంకొల్లు : ఏలూరి విజయంపై మండలంలో పూసపాడు టీడీపీ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ స్థులు పావులూరు పొలిమేర వీరాంజనేయ సన్నిధికి శనివారం మహాపాదయాత్ర నిర్వహించారు. కారంచేడు మండలం తిమిర్తిపాడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా తిమిర్తిపాడు నుంచి పావులూరు ఆంజనేయస్వామి గుడి వరకు పాదయాత్ర నిర్వహించారు. రైతులు ట్రాక్టర్లతో ర్యాలీలో పాల్గొన్నారు. అడ్డరోడ్డు, దగ్గుబాడు, ఇంకొల్లు మీదుగా పావులూరు గుడి వరకు పాదయాత్ర చేస్తూ జై చంద్రబాబు, జై ఏలూరి అంటూ నినాదాలు చేశారు. నాగులచెరువుకట్ట వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రలలో రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంకొల్లు నాయకులు హనుమంతరావు, డాక్టర్ శ్యాం, పాలేరు రామకృష్ణ, మార్క్, ఆయోష బుడే, బాబర్, దాసు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యార్లగడ్డ రామకృష్ణ, ఘంటా వెంకటసుబ్బారావు, కరణం రమేష్, సుబ్బారావు, దండా శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సాంబయ్య, జనసేన నాయకులు విజయకుమార్, ప్రవీణ్, చిరంజీవి పాల్గొన్నారు.





పాదయాత్రగా వెళ్తున్న పూసపాడు గ్రామస్థులు... రాజుగారిపాలెం కొండపై వీరాంజనేయ గుడి వద్ద టీడీపీ శ్రేణులు

కూటమి విజయం చరిత్రాత్మకం


చినగంజాంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి నాయకులు

చినగంజాం, జూన్ 8 : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సాధించిన ఘన విజయం చరిత్రాత్మకమైనదని తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు పొదవీరయ్య అన్నారు. టీడీపీ కార్యాలయంలో టీడీపీ కూటమి అభ్యర్థులు ఏలూరి సాంబశివరావు, టి.కృష్ణప్రసాద్ భారీ విజయం సాధించిన సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌కలాంఆజాద్ అధ్యక్షతన శనివారం జరిగిన విజయోత్సవ సభలో వారు కేకు కట్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కానున్న నేపథ్యంలో శ్రేణులు చినగంజాం, సోపిరాల గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు శిఖరం కోటయ్య, జనసేన మండల అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు యార్లగడ్డ లక్ష్మి, చెరుకూరి రాఘవయ్య, రాయని ఆత్మారావు, టి.జయరావు, బత్తుల శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, గంటా చెన్నయ్య, వడ్లమూడి సత్యనారాయణ, ఏసునారాయణ, షేక్ హుస్సైన్‌బాషా పాల్గొన్నారు.

రామోజీరావుకు టీడీపీ నేతల సంతాపం

గొట్టిపాటి నివాళి

అద్దంకి, జూన్ 8 : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు పార్థివదేహానికి శనివారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.


రామోజీరా భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న గొట్టిపాటి

సినీ, పత్రికారంగంలో చెరగని ముద్ర : ఏలూరి

పర్చూరు : ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీ రావు మృతి పట్ల పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. సినీ, పత్రికా రంగంలో రామోజీరావు చెరగని ముద్ర వేశారన్నారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు మరువలేనివాన్నారు. తెలుగు వారి సత్తాను యావత్ ప్రపంచానికి చాటిన రామోజీరావు చిరస్మరణీయులని ఏలూరి కొనియాడారు. జనహితమే తన అభిమతంగా కృషి చేశారన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూమితిని వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఇంకొల్లు టీడీపీ కార్యా లయంలో రామోజీరావు మృతికి శ్రేణులు సం తాపం తెలిపాయి.

కారంచేడు : బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రజా పక్షపాతి అలుపెరగని అక్షర యోధుడు పద్మ విభూషన్ చెరుకూరి రామోజీరావుకు కారంచేడు టీడీపీ నాయకులు శనివారం ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ప్రాణాలు, సుబ్బారావు, చాగంటి కోటేశ్వరరావు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మార్టూరులో..

మార్టూరు : రామోజీరావు మృతి పత్రికా ప్రపంచానికే తీరనిలోటు అని టీడీపీ మండల నాయకులు అన్నారు. రామోజీరావు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాటి నాగేశ్వరరావు, శ్రీను, శివనాగేశ్వరరావు, ఆంజనేయులు, సకల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, భుజంగరావు జంపని సాంబశివరావు పాల్గొన్నారు. యద్దనపూడి మండలం పూనూరు, గన్నవరం గ్రామాలలో రామోజీ మృతిపట్ల నాయకులు సంతాపం తెలిపారు. గన్నవరంలో చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. రంగయ్యచౌదరి, సతీష్‌కుమార్, సోమేపల్లిబాబు, నరసింహారావు, ప్రత్తిపాటి రామకృష్ణ, అబ్బిరెడ్డి, పున్నారావు, కాజా వలి పాల్గొన్నారు.

చీరాల : రామోజీరావు అస్తమయం తీరని లోటని మాజీ ఎంపీ చిమటా సాంబు అన్నారు. ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.


భవానీ సెంటర్‌లో అడ్డదిడ్డంగా ప్రయాణిస్తున్న వాహనాలు

అద్దంకిలో ట్రాఫిక్ కష్టాలు

» క్రమబద్ధీకరించేందుకు లేని కానిస్టేబుళ్లు

» నామ్‌రోడ్డుపైకి వస్తున్న భారీ కంటైనర్‌లు, ట్రాలీలు

» అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

» రాకపోకలకు అంతరాయం

అద్దంకి, జూన్ 8 : అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు మరింత పెరిగాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యం అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా పట్టణంలోని భవానీ సెంటర్‌లో వాహనచోదకులు అడ్డదిడ్డంగా ప్రయాణిస్తుండడంతో తరచూ వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో నామ్ రోడ్డుపై ప్రయాణించే వాహనాలతో పాటు ఇతర మార్గాలలో వెళ్లే వాహనాలు కూడా నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. నామ్‌రోడ్డు అద్దంకి పట్టణంలోని భవానీ సెంటర్‌లో మలుపు ఉండడం, అదే ప్రాంతం నుంచి ఒక వైపు జాతీయ రహదారి వైపు వెళ్లే రేణింగవరం రోడ్డు, మరో వైపు దర్శి రోడ్డు, ఇంకో వైపు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే రోడ్డు ఉండడంతో ఐదు వైపుల నుంచి వచ్చే వాహనాలు కలిసి పోతున్నాయి. నామ్‌రోడ్డులో ఒక్కో సందర్భంలో భారీ కంటైనర్‌లు, ట్రాలీలు ప్రయాణిస్తుండడంతో పాటు ఇతర మార్గాల నుంచి కూడా అడ్డదిడ్డంగా వచ్చే వాహనాలు రోడ్డు పైకి వస్తుండడంతో ఒక్కసారిగా ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించి పోతుంది. ఐదు రోడ్ల కూడలి అయినప్పటికీ కనీసం ట్రాఫిక్ ఐ లాండ్ లేకపోవడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ కానిస్టేబుళ్లను కేటాయించకపోవడంతో వాహనచోదకులు ఇష్టానుసారంగా ప్రయాణిస్తున్నారు. దీనికితోడు రోడ్డు మార్జిన్‌లలో ఉన్న ఆక్రమణలు కూడా తోడు కావడంతో మరింత కష్టంగా మారిందన్న విమర్శలు వస్తున్నాయి. నిత్యం ట్రాఫిక్ కష్టాలు కళ్ల ముందు కనిపిస్తున్నా పోలీస్ అధికారులు సిబ్బంది సమస్య సాకుగా ట్రాఫిక్ గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అదే సమయంలో కలవకూరు క్రాస్ రోడ్డు, పోతురాజుగండి, ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండ్, అంబేడ్కర్ బొమ్మ సెంటర్, రామ్‌నగర్ తదితర ప్రాంతాలలో కూడా వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణిస్తుండడంతో తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. పలు సందర్భాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో వాహనచోదకులు, పాదచారులు క్షతగాత్రులుకాగా, కొందరు మృత్యువాత పడుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి కూడలి, రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లను కేటాయించి అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

పేద విద్యార్థి ల్యాప్‌టాప్ బహూకరణ



విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను అందిస్తున్న దాతలు

ఇంకొల్లు, జూన్ 8 : పూసపాడు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొమ్మాలపాటి శ్రీనివాసరావు అదే గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థి మద్దుకూరి సాయికిరణ్‌కు ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. పెద్దిసాంబశివరావు, మోపర్తి సాంబశివరావు, కొమ్మాలపాటి శ్రీనివాసరావు, జాస్తి చంద్రశేఖర్, మద్దినేని సుధాకర్, సహదేవ్ సహకారం అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోడావుల బలరాం, సుభాష్, ఘంటా బాబు, యార్లగడ్డ రామకృష్ణ, కరణం రమేష్, పూర్ణ, సహదేవరావు పాల్గొన్నారు.

సీతాదేవి సేవలు మరవలేం

మాజీ ఎమ్మెల్యే బలరాం

చీరాల, జూన్ 8 : ముదినేపల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు శాసన సభ్యురాలిగా, విద్యామంత్రిగా పదవులు అలంకరించిన యర్నేని సీతాదేవి అందించిన ప్రజలకు అందించిన సేవలు మరవలేమని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. సీతాదేవి ఇటీవల మృతి చెందగా, గుడివాడ నియోజకవర్గం కొండూరు గ్రామంలో శనివారం ఆమె దశ దిన ఖర్మకు బలరాం హాజరయ్యారు. పలువురు ప్రముఖులు ముందుగా సీతాదేవి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.



సీతాదేవి సంతాపసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కరణం

ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లపై ఆ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులు, లైబ్రరీ సెస్‌లు వసూళ్లలో నిర్లిప్తత ఏర్పడింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఈ ఏడాది మార్చితో ముగియడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 11 కోట్ల వరకు ఇంటి పన్నులు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలోని 729 గ్రామ పంచాయతీల్లో రూ. 38.83 కోట్లు ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉండగా రూ. 27.44 కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఇంకా రూ. 11.39 కోట్ల మేర బకాయిలుపెండింగ్‌లో ఉన్నాయి. ఈనేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి ఇంటి పన్నులు, లైబ్రరీ సెస్‌తో పాటు ఇతర పన్నులపై దృష్టి సారించారు. ఇప్పటికే ఆమె డివిజనల్ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈనెలాఖరులోపు నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. గ్రామ పంచాయతీల వారీగా సమీక్షించి అధిక మొత్తంలో బకాయిలు పెండింగ్‌లో ఉన్న పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ఆయా పంచాయతీల్లో పన్నుల వసూళ్లలో జాప్యం ఎందుకు జరిగిందనే అంశాన్ని కూడా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ప్రధానంగా ఇంటి పన్నుల వసూళ్లలో పంచాయతీ కార్యదర్శులు నిర్లిప్తత వీడి సత్వరమే పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు సమాచారం. ఇప్పటి వరకు ఎన్నికల విధుల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల కోడ్ ముగిసినందున పంచాయతీ విధులపై దృష్టి పెట్టి పనిచేయాలని సూచించినట్లు తెలిసింది.

ఘనంగా రంగా వర్ధంతి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : రైతాంగ ఉద్యమ నిర్మాత, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సుదీర్ఘపార్లమెంటరీ జీవితం కలిగిన స్వర్గీయ ఆచార్య ఎన్‌జీ రంగా వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా కిసాన్ సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, డాక్టర్ నాదెండ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, అవనీంద్ర ప్రసాద్, కోటేశ్వరరావు, చుండూరి రంగారావు, దూళిపాళ్ల నారాయణ, మండవ శ్రీనివాసరావు, చిడిపోతు కోటేశ్వరరావు, నన్నూరి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

పాలిటెక్నిక్ అడ్మిషన్ల ఆప్షన్ల నమోదు ప్రారంభం

ఒంగోలు(విద్య). జూన్ 8 : ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌లో కీలకమైన ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను సవరించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 7నుంచి అడ్మిషన్ల కోసం విద్యార్థులు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభించారు. ఈనెల 10వతేదీ వరకు విద్యార్థులు స్థానాల కోసం ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. 11న ఆప్షన్లను మార్చుకోనేందుకు అవకాశం కల్పించారు. 13న అభ్యర్థులకు కళాశాలల్లో ప్రవేశాల కోసం సీట్లు కేటాయిస్తారు. 14నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాలిటెక్నిక్‌లలో విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తారు. 19లోపు సీట్లు పొందిన విద్యార్థులకు తమకు అడ్మిషన్ వచ్చిన కళాశాలల్లో చేరాలి. ఆ తేదీలోపు చేరకపోతే విద్యార్థి అడ్మిషన్ రద్దు అవుతుంది. ఆప్షన్లు నమోదు విద్యార్థులు ఒంగోలు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లోని హెల్ప్‌లైన్ సేవలను కూడా వినియోగిచుకోవచ్చు.

శ్రీవారిని దర్శించుకున్న మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మా గుంట శ్రీనివాసులురెడ్డి శనివారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తిరుమలలోని ఆలయంలో శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం చేసుకున్నారు. ఇటీవల జ రిగిన ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున ఘన విజయం సాధించిన మాగుంట స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఆన్‌లైన్‌లో 'పది' మూల్యాంకనం

ఒంగోలు(విద్య), జూన్ 8 : స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మునిసిపల్ హైస్కూలులో ఈనెల 6న ప్రారంభమైన పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం శనివారంతో ముగిసింది. తెలుగు, హిందీ, ఇంగ్లీషు, ఫిజికల్ సైన్స్, బయాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. మూల్యాంకనానికి 6నుంచి 9వతేదీ వరకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ అవకాశం ఇచ్చినా ఒక రోజు ముందుగానే మూల్యాంకనాన్ని ముగించారు.

కాగా గణితం సబ్జెక్టు జవాబు పత్రాల మూల్యాంకనం శనివారం ప్రారంభమైంది. ఈ జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో ట్యాబ్‌ల ద్వారా ఉపాధ్యాయులు ఇళ్ల వద్దనే మూల్యాంకనం చేస్తారు. ఒంగోలు డీఆర్‌ఆర్‌ఎం మునిసిపల్ హైస్కూలులో జవాబు పత్రాల స్కానింగ్ కోసం ప్రత్యేకంగా స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు.

విద్యార్థి వివరాలు ఉన్న పార్ట్-1 మినహా మిగతా జవాబు పత్రం మొత్తం స్కానింగ్ చేస్తారు. విద్యార్థి వివరాలను గోప్యంగా ఉంచేందుకు పార్ట్-1ను కనిపించకుండా స్కానింగ్ చేస్తున్నారు. స్కానింగ్ పూర్తయిన జవాబు పత్రాలను ఎంపిక చేసిన గణితం ఉపాధ్యాయుల లాగిన్‌కు పంపిస్తున్నారు. లాగిన్‌ను వారు ఓపెన్ చేసి జవాబు పత్రాలను దిద్ది ఆన్‌లైన్‌లోనే మార్కులు వేస్తారు.

ముగిసిన ఓపెన్ స్కూలు పరీక్షలు

ఒంగోలు(విద్య), జూన్ 8 : జిల్లాలో ఈనెల 1నుంచి జరుగుతున్న ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు శనివారం ముగిశాయి. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. పరీక్ష చివరి రోజు శనివారం 1,139 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 999 మంది హాజరు కాగా 140 మంది గైర్హాజరయ్యారు. 10వ తరగతి సోషల్ స్టడీస్ పరీక్షకు 459 మంది విద్యార్థులకు 374 మంది హాజరు కాగా 85 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ కెమిస్ట్రీ పరీక్షకు 74 మందికి గాను 663 మంది పరీక్షకు హాజరు కాగా 81 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ ఎకనామిక్స్ పరీక్షకు 395 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 336 మంది రాగా 59 మంది గైర్హాజరయ్యారు.

పాలిటెక్నిక్ భవనానికి మరమ్మతులు

కొత్తపట్నం(ఒంగోలునగరం) జూన్ 8: మండలంలోని ఈతముక్కల మహిళా పాలిటెక్నిక్ భవన మరమ్మతులకు ప్రభుత్వం రూ. 1.35 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో కళాశాలలో అవసరమైన పనులు చేపట్టనున్నారు. పనుల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం రహదారులు భవనాల శాఖకు అప్పగించింది. పనుల నిర్వహణకు సంబంధించిన టెండర్ పూర్తయ్యింది. త్వరలోనే ఈపనులను ప్రారంభించనున్నారు. ఈ నిధులతో భవనానికి మరమ్మతులు చేయటంతో పాటు కళాశాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించనున్నారు.

ఆటో బోల్తా.. ఒకరు మృతి

వెలిగండ్ల, జూన్ 8 : అతివేగంగా వెళ్తున్న ఆటో బోల్తాపడి ఒకరు మృతిచెందారు. ఈఘటన శనివారం సాయంత్రం మండలంలోని పందువ గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఎస్‌ఐ ఎం.శివ తెలిపిన వివరాల ప్రకారం.. పెరుగుపల్లి గ్రామానికి చెంది న కత్తి పౌలు(70) ఓ కార్యక్రమానికి హనుమంతునిపాడు మండలం రామాయపల్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు. ఈక్రమంలో పందువ గ్రామం సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ పక్కన కూర్చున్న కత్తిపౌలు ఆటో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం కనిగిరికి తరలిస్తుండంగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శరణు.. శరణు..

నిన్న మొన్నటివరకు టీడీపీ ముఖ్య నేతలు ఫోన్ చేసినా స్పందించని అధికారులు, అహకారంతో రెచ్చిపోయిన వైసీపీ ద్వితీయశ్రేణి నాయకులు ప్రస్తుతం రూటుమార్చారు. జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలను ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు. పోస్టింగ్‌లు కోసం మండల, జిల్లాస్థాయి అధికారులు అనేకమంది తమకు తెలిసిన వారి ద్వారా టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలను కలిసేందుకు ప్రయతిస్తున్నారు. ప్రస్తుతం ఆయా నియోజకవర్గాల పరిధిలో కీలక అధికారులు అంతా క్యూకట్టి ఎమ్మెల్యేలను కలుస్తున్నారు. అదే సమయంలో పలు నియోజకవర్గాల్లోని వైసీపీ ద్వితీయశ్రేణి నాయకులు ప్రత్యేకించి ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగిన వారు ఇప్పుడు తమ శైలిని మార్చి ఏదో ఒక మార్గంలో టీడీపీ ముఖ్యనేతలను మంచి చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

- క్యూ కడుతున్న అధికారులు
- అదే బాటలో వైసీపీ ద్వితీయశ్రేణి
- ఎమ్మెల్యేల వద్ద రద్దీ
- గతంలో అడ్డగోలుగా వ్యవహరించిన వారిలో వణుకు
- అధికారం ఎక్కడ ఉంటే అక్కడ అన్నచందంగా సాగుతున్న వ్యవహారం

ఒంగోలు, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా అత్యధిక ప్రాంతంలో ప్రత్యర్థులుగానే రాజకీయాలు నడిపేవారు. అయితే 2019లో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అందుకు పూర్తి విరుద్ధంగా పాలన సాగింది. కీలకమైన రెవెన్యూ, పోలీస్ శాఖలతోపాటు ఇతర అన్ని శాఖల అధికారులను తమ చెప్పుచేతుల్లో పెట్టుకొని పాలన అంతా నడిపారు. అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం పట్టించుకోకుండా వైసీపీ నేతలు ఇష్టారీతిన వ్యవహరించగా అధికార యంత్రాంగం కూడా వారికి జీహుజూర్ అంటూ పనిచేశారు. న్యాయబద్ధమైన పనులు కూడా సామాన్యులకు చేయలేదనే చెప్పాలి.

ఇక వైసీపీలోని ద్వితీయశ్రేణిగా గుర్తింపు ఉన్న అనేక మంది అక్రమ సంపాదన, అరాచకమే లక్ష్యంగా చెలరేగిపోయారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కేడర్, సానుభూతిపరులను ఆర్థికంగా ఇబ్బందిపెట్టడంతోపాటు పెద్దఎత్తున దాడులు తెగబడటం ద్వారా వైసీపీ అధినాయకత్వం మెప్పు పొందే ప్రయత్నం చేశారు. అయితే వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ప్రజానీకం ఏకపక్ష తీర్పును తాజా ఎన్నికల్లో ఇవ్వడంతో అటు వైసీపీ నేతలు, ఇటు వారి ఆగడాల వంతపాడిన అధికారులు, ఇతర ఉద్యోగులు కంగుతిన్నారు. తమ పార్టీ ముఖ్యనేతల నడిచిన బాటలో ప్రస్తుతం గెలుపొందిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు నడిస్తే తమకు ఇబ్బందులు తప్పదన్న ఆందోళన వారిలో అధికంగా వ్యక్తం అవుతోంది.

వదిలి వెళ్లిన వైసీపీ ప్రధాన నేతలు

తాజా ఎన్నికల్లో జిల్లాలో వైసీపీ ఘోరంగా దెబ్బతింది. అంతేకాక వైసీపీ పాలనలో అత్యంత కీలక నేతగా మెలిగిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఓట్ల లెక్కింపు నాల్గవ వంతు కూడా కాకముందే హైదరాబాద్ వెళ్లిపోయారు. అలాగే కొండపి, సంతనూతలపాడుల నుంచి పోటీచేసి పరాజయం పాలైన మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జునలు కార్యాలయాలు సైతం ఖాళీ చేసి అడ్రసు లేకుండా వెళ్లడం ఆ పార్టీ ద్వితీయశ్రేణి నేతల్లో, వారికి అడగా నిలిచిన అధికారులలో తీవ్ర ఆందోళన క లిగిస్తోంది. అతిగా వ్యవహరించిన కొందరు ఇప్పటికే జిల్లా వదిలి వెళ్లిపోయినట్లు సమాచారం. రాజకీయంగా ఇబ్బందులు పడతామని ఆందోళలు చెందుతున్న మిగిలిన వైసీపీ ద్వితీయశ్రేణి నాయకులు జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో ఏదోరకంగా టీడీపీ నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. రెండు రోజులుగా ఆ ప్రయత్నాలు ముమ్మరం చేసిన్నట్లు సమాచారం. ఒంగోలులో అయితే మరింత అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

టచ్‌లోకి కార్పొరేటర్లు, మేయర్

పదవులను కాపాడుకునేందుకు ఒంగోలు కార్పొరేషన్‌లో మేయర్‌తోపాటు ఇంచుమించు సగం మంది కార్పొరేటర్లు టీడీపీ నేతలకు టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. అదేవిధంగా మార్కాపురంలో కూడా కౌన్సిలర్లు కూడా టీడీపీలోకి టచ్‌లోకి వెళ్లారు. ఇక ఒంగోలులో ఆందోళన చెందుతున్న వైసీపీ ద్వితీయశ్రేణి నాయకులు ఆ పార్టీ ముఖ్యనేత భరోసా ఇచ్చే పరిస్థితి కనిపించకపోవడమే కాక గతంలో హడావుడి చేసిన వారిని కాస్తంత జాగ్రత్తలు తీసుకోవాలని ఆయనే సూచించినట్లు తెలుస్తోంది.

దీంతో అతి చేసిన వారంతా కొంతకాలం పొరుగు ప్రాంతాలకు వెళ్లడం మంచిదన్న భావనలో ఉండగా మరికొంత మంది పరిస్థితులకు అనుగుణంగా వైసీపీకి పనిచేశాం తప్ప మాకేమి వైరం లేదు, ఎమ్మెల్యే జనార్దన్‌ను కలుస్తామని అవకాశం కల్పించమని టీడీపీ ద్వితీయశ్రేణి నేతలను ప్రత్యేకించి ఎన్నికల వేళ వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిని కోరుతున్నట్లు సమాచారం. ఇతర ప్రాంతాల్లోనూ ఇంచుమించు ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు

ఇక అధికార యంత్రాంగంలో జిల్లా, మండలస్థాయి కీలక అధికారులు పోస్టింగ్‌ల కోసం టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలను కలుస్తున్నారు. ఎన్నికల సమయంలో కీలకమైన రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పొరుగు జిల్లాలకు వెళ్లారు. వారంతా తిరిగి ఈ నెలలో జిల్లాకు రానుండగా మంచి పోస్టింగ్‌ల కోసం గతంలో పరిచయం ఉన్న నేతల ద్వారా ఎమ్మెల్యేలను కలుస్తున్నారు.

అలాగే నిన్నా మొన్నటి వరకు ముఖ్యనేతల ఫోన్లకు స్పందించని స్థానిక అధికారులు ఏదోరకంగా ఇప్పుడు ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో జిల్లా అంతా టీడీపీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతల ఇళ్ల వద్ద రెండు రోజులుగా వివిధ స్థాయి అధికారులు, ఉద్యోగులు వారికి సిఫార్సులు చేసే వారితో రద్దీ వాతావరణం కనిపిస్తోంది అదేసమయంలో వైసీపీ నేతల కన్నా మిన్నగా పార్టీకి అనుకూలంగా పనిచేసిన అధికారులు, ఉద్యోగులు మాత్రం తమపై ఏ రకంగా చర్యలు ఉంటాయోనన్న ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.

ఉద్యోగం ఉంటుందా.. ఊడుతుందా?

- ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న బాలినేని బ్యాచ్
- నాయకుల సేవలో ఉంటూ ఐదేళ్లుగా ఆప్కాస్ ద్వారా జీతాలు
- అత్యధికంగా కార్పొరేషన్‌లో 200 మంది

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 8: అధికారాన్ని అడ్డుపెట్టుకుని పలుప్రభుత్వ శాఖల్లో వైసీపీ కార్యకర్తలకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిన కట్టబెట్టిన ఉద్యోగాలు ఇప్పుడు ఉంటాయా? ఊడతాయా? అన్న అనుమానం అందరిలో నెలకొంది. మరలా వైసీపీ ప్రభుత్వం వస్తుంది, తమ ఉద్యోగాలకు ఎలాంటి ఢోకా లేదని ధీమాగా ఉన్న వారిలో ఆందోళన మొదలైంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయంపాలవడంతో తమ ఉద్యోగాలు ఊడతాయన్న భయం వారిలో పట్టుకుంది. ఇప్పటికే కొందరు తమకు తెలిసిన టీడీపీ నేతలను ప్రసన్నం చేసుకునిలో పనిలో ఉన్నారు. ప్రత్యేకించి ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో వైసీపీ కార్యకర్తలైన సుమారు 200 మందిని గడిచిన ఐదేళ్లుగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో తీసుకున్నారు. వీరంతా పారిశుధ్య కార్మికులు, మేస్త్రీలు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అటెండర్లుగా పనిచేయాల్సి ఉంది. దీంతోపాటు డ్వామా, రిజిస్ట్రార్, వైద్యారోగ్య, ఇతర పలు ప్రభుత్వ శాఖల్లోనూ వైసీపీ నేతల సిఫార్సుతో ఉద్యోగాల్లో చేరిన వారు వందల సంఖ్యలోనే ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది ఐదేళ్లుగా వైసీపీ సేవలో తరించారు.

కార్పొరేషన్‌లో పనిచేయాల్సిన వారిలో చాలా మంది ఒక్కరోజు కూడా కార్యాలయం ముఖం చూడలేదు. పారిశుధ్య కార్మికులుగా రికార్డుల్లో ఉన్న వారితో అధికారులు చీపురు పట్టించలేదు. పార మట్టి కూడా తీయించలేదు. వారికి ప్రతిరోజూ హాజరువేసి నెలనెలా రూ.వేలల్లో వేతనాలు చెల్లిస్తూ వచ్చారు. వీరంతా పూర్తికాలం వైసీపీ కార్యకర్తలుగా పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ నేతల పనులకే పరిమితమయ్యారు. అయితే ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ బాలినేని మనుషులు కావడంతో చూసీచూనట్లు వ్యవహరించారు.

ఏరివేతకు రంగం సిద్ధం

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఉద్యోగాల్లో చేరి విధులకు దూరంగా ఉంటున్న వారిపై అధికారులు దృష్టి సారించారు. ఇందుకు సంబంధించి కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ గురువారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఎవరెవరు.. ఎక్కడెక్కడ పనిచేస్తున్నారు? అన్న వివరాలను సేకరించినట్లు సమాచారం. పనిచేయని వారిని తొలగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

అలాగే డ్వామా, రిజిస్ట్రార్, వైద్యారోగ్య, ఇతర పలు ప్రభుత్వ శాఖల్లో వైసీపీ నేతల సిఫార్సు మేరకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిని ఉద్యోగాలు పొందిన వారి జాబితాలను సైతం అధికారులు సిద్ధం చేసినట్లు తెలిసింది. వైసీపీ నేతల సిఫార్సు మేరకు ఆప్కాస్ పద్ధతిన ఉద్యోగులుగా చేరి, నాయకుల సేవలో కాలాన్ని నెట్టుకొచ్చిన వారిని ఖచ్చితంగా తొలగిస్తారన్న చర్చ సాగుతోంది.


పారిశుధ్య విభాగం సిబ్బందితో సమావేశమైన కమిషనర్

రైతన్నలు శభాష్..

- మేలైన వ్యవసాయ పద్ధతిలో నువ్వు పండించడం అభినందనీయం
- కలెక్టర్ దినేష్‌కుమార్


శివరాంపురం రైతులకు స్కోప్ సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 8 : పొలంబడి, మేలైన వ్యవసాయ సాగు పద్ధతులతో నువ్వులు పండించిన విధానం అభినందనీయమని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు తాళ్లూరు మండలం శివరాంపురంలోని 15మంది రైతులు పండించిన 150 క్వింటాళ్ల నువ్వులను యురేకా ఎనలిటికల్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ (బెంగుళూరు) పరీక్షించి మంచి ఉత్పత్తులుగా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో గ్లోబల్ మార్కెటింగ్ సంస్థ ఏపీ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ ఆమోదించి ఇచ్చిన స్కోప్ సర్టిఫికెట్లను శనివారం కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ దినేష్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంట కాలంలో 14 వారాలపాటు ఆ గ్రామంలో ఎంపిక చేసిన రైతులు పొలాల్లో విత్తనం నుంచి విక్రయం వరకు మేలైన సాగు పద్ధతులను అనుసరించారన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు సాగు ఖర్చులు రూ.12వేలు కాగా సరాసరి దిగుబడి నాలుగు నుంచి ఐదు క్వింటాళ్లు వచ్చిందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధర కంటే గరిష్ఠ ధర సదరు ఉత్పత్తులకు వచ్చినందున ఎకరాకు రూ.40వేల నుంచి రూ.50వేలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు కలెక్టర్ స్కోప్ సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో ప్రకృతి సాగు డీపీఎం సుభాషిణి, తాళ్లూరు ఏఓ ప్రసాదరావు, శశికళ, శ్రీనివాసనాయక్, రాజశేఖర్‌రెడ్డి, రైతులు శివపార్వతి, అనిత పాల్గొన్నారు.

జడ్పీ నిధులు వైసీపీ నేతలకు పందేరం

- అరకొర మట్టి పనులతో కోట్లాది రూపాయల స్వాహా
- విచారణ జరపాలని టీడీపీ డిమాండ్

దర్శి, జూన్ 8: దర్శి నియోజకవర్గంలో జడ్పీ నిధులను వైసీపీ నాయకులకు పందారం చేశారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులకు ఆర్థిక వనరులు సమకూర్చేందుకు 90శాతం పనులు నామినేషన్ మీద కేటాయించారు. ఆ పనుల్లో 90శాతం మట్టి పనుల్లో నాలుగు తట్టలు మట్టి చల్లి వైసీపీ నాయకులు లక్షలాది రూపాయలు బిల్లులు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో అధికారులు కిక్కురుమనకుండా పూర్తిస్థాయిలో పనులు చేయకపోయినప్పటికీ వైసీపీ నాయకులు ఒత్తిడి మేరకు బిల్లులు చేశారు. అధికశాతం బిల్లులకు డబ్బులు కూడా వచ్చాయి. దీంతో జడ్పీ నిధులు వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు కల్పవృక్షంగా మారాయి. జడ్పీ చైర్‌పర్సన్ కుటుంబం దర్శి నియోజకవర్గంలో పోటీచేయాలనే ఆలోచనతో అధికశాతం నిధులు ఇక్కడికే కేటాయించారని టీడీపీ కూటమి నాయకులు ఆరోపిస్తున్నారు. అందులోభాగంగానే గత మూడేళ్లుగా 90శాతం మట్టి పనులు కేటాయించి కార్యకర్తలకు దోచిపెడుతున్నారని విమర్శిస్తున్నారు.

రూ.26.92 కోట్ల నిధులు విడుదల

2019 నుంచి 2023 సంవత్సరం వరకు జిల్లా మొత్తానికి 1,589 పనులకు రూ.74.94 కోట్లు నిధులు విడుదల చేశారు. అందులో దర్శి నియోజకవర్గానికి అత్యధికంగా 516 పనులకు రూ.26.92 కోట్లు నిధులు విడుదల చేశారు. అన్నిగ్రామాల్లో ఎందుకు ఉపయోగపడని చోట అధికశాతం మట్టిరోడ్లకు నిధులు వినియోగించారు. నామినేషన్ పద్ధతి మీద వైసీపీ కార్యకర్తలకు పనులు దోచిపెట్టేందుకు ఒక్కో పనిని రూ.5లక్షల చొప్పున విభజించి పనులు కేటాయించారు. ముఖ్య నాయకులకు ఒకొక్కరికి నాలుగు, ఐదు పనులు కట్టబెట్టి ఎక్కువ లబ్ధి చేకూరే విధంగా చేశారు. ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఎన్ని పనులు ఎవరికి కేటాయించారో, ఎక్కడ పనులు చేశారో అన్న విషయాలను కూడా అధికారులు చెప్పకుండా గోప్యంగా ఉంచారు. ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో జడ్పీ నిధుల ద్వారా కేటాయించిన పనుల వివరాలు బయటపడ్డాయి. నిర్వహించిన పనుల జాబితా చూస్తే అన్నీ మట్టి పనులే. అక్కడక్కడా సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, పేరుకు చెప్పుకోవటానికి తక్కువ సంఖ్యలో ప్రహరీ గోడల నిర్మాణం, గ్రావెల్ లెవలింగ్ తదితర పనులు ఉన్నాయి.

బిల్లుల నిలుపుదల చేయాలి..

జడ్పీ నిధుల ద్వారా అడ్డగోలుగా చేసిన పనులకు బిల్లులు నిలిపివేయాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి వైసీపీ కార్యకర్తల జేబులు నింపేందుకు పనులు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జడ్పీ చైర్‌పర్సన్ కుమారుడు ఇక్కడ పోటీచేసే ఆలోచనలతో ముందస్తు ప్రణాళికలో భాగంగా జడ్పీ నిధులను వైసీపీ కేడర్‌కు దోచిపెట్టారని వారు విమర్శించారు. అడ్డగోలుగా కేటాయించిన పనులకు బిల్లులు చేయకుండా నిలిపివేయాలని అధికారులను టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. మట్టి పనులకు నాలుగు తట్టలు మట్టిపోసి లక్షలాది రూపాయలు స్వాహా చేసిన విషయాన్ని బహిర్గతం చేస్తామన్నారు.

అక్రమాలు నిగ్గుతేలేందుకు విజి లెన్స్ అధికారుల ద్వారా విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని టీడీపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు.

భూబకాసురుడికి బుద్ధిచెప్పారు!

- ఆక్రమించిన భూమిని వెనక్కు లాక్కున్న బాధితులు

కొండపి, జూన్ 8 : ఎస్సీలకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చిన భూమిలో రౌడీ షీటర్ అయిన వైసీపీ నేత పాగా వేశాడు. ఐదేళ్లుగా దర్జాగా పొగాకు సాగు చేసుకుంటున్నాడు. ఇదేమిటని ప్రశ్నించిన వారిని బెదిరించాడు. దీంతో ఇంతకాలం మిన్నకున్న లబ్ధిదారులు ఇప్పుడు టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడంతో తిరుగుబాటు చేశారు. తమకు గతంలో పట్టాలు ఇచ్చిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన మండలంలోని పెట్లూరులో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామంలోని ఎంపీ స్కూల్ పక్కన దాదాపు 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో గతంలో చింతచెట్లు ఉండేవి. 2018లో టీడీపీ ప్రభుత్వం వాటిని తొలగించి ఎస్సీలకు పట్టాలు ఇచ్చింది. అప్పట్లో ఇది గ్రామానికి చెందిన రైతుల ఆధీనంలో ఉండగా వారంతా ఎస్సీలకు ఇచ్చేందుకు లిఖితపూర్వకంగా అంగీకారం తెలిపారు. పట్టాలు ఇచ్చిన అనంతరం 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామానికి చెందిన ఆపార్టీ నాయకుడు, రౌడీషీటర్ కల్లూరి హరిబాబు బలవంతంగా ఆ భూమిని ఆక్రమించుకున్నాడు. అందులో ఐదేళ్లుగా పొగాకు సాగు చేసుకుంటున్నాడు. ఎస్సీలు పలు దఫాలు ప్రశ్నించగా వారిని బెదిరించాడు. కేసులు పెడతామని భయపెట్టడంతో చేసేదేమీలేక ఎస్సీలు మిన్నకుండిపోయారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ భూమిలోకి పట్టాదారులు ప్రవేశించారు. టీడీపీ నాయకులు మూ లె కోటేశ్వరరావు, బొల్లినేని నరసింహం, గుజ్జుల శ్రీని వాసరెడ్డి నాయకత్వంలో గ్రామానికి చెందిన ఎస్సీలు రంపతోటి ప్రసాద్, రంపతోటి రామారావు, ఆరెతోటి కోటేశ్వరమ్మ, గోవిందమ్మ తదితరుల ఆధ్వర్యంలో 100 మందికిపైగా ఆ భూమిలో శనివారం గుడిసెలు వేశారు. ప్రస్తుతం తాము ఒకే ఇంట్లో మూడు, నాలుగు కాపురాలు ఉంటున్నామని, తమ స్థలం ఇళ్లకు అనుకుని ఉన్నా వైసీపీ నాయకుడి బెదిరింపులతో చేసేదేమీ లేక మిన్నకుండిపోయామన్నారు. ఎమ్మెల్యే స్వామి తమకు ఇళ్ల మంజూరు చేయిస్తే ఈదఫా పక్కా రోడ్లు వేసుకుని గృహాలు నిర్మించుకుంటామని వారు తెలిపారు.


ఇళ్ల పట్టాల కోసం ఇచ్చిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని వేసుకున్న పాకల వద్ద మహిళలు

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

జ్యోతిష్యాలయం

ఆదిశక్తి రేణుక యల్లమ్మ తల్లి జ్యోతిష్యము చెప్పబడును. ప్రేమ, పెళ్ళి, సంతానం, ఆరోగ్యం, కుటుంబ సమస్యలు, ఏ సమస్యకైన పరిష్కారం చెప్పబడును. సంప్ర॥ G.కృష్ణంరాజు, R.T.C.బస్టాండ దగ్గర, ఒంగోలు, సెల్: 9640409458

AJO-183870

ఇంటి ఋణాలు

ఇంటి మీద, ఖాళీ స్థలాల మీద, వ్యవసాయ పొలాల మీద, బిజినెస్‌కు లోన్స్, అపార్ట్‌మెంట్స్, కారు ఋణాలు తక్కువ వడ్డీకి మొదలగు వాటికి ఇప్పించబడును. సంప్ర॥ 95024 66253.

AJO-183747

PLOTS FOR SALE

ప్లాట్ పర్ సేల్, నూతన వెంచర్స్ ఒంగోలు కార్పోరేషన్‌లో BMR అర్జున్ విల్లాస్ వెనుక, 100% క్లియర్ టైటిల్‌తో రెసిడెన్షియల్ ప్లాట్స్ అందుబాటులో... సంప్ర॥ సెల్: 89852 86627, 98497 60806

AJO-183725

TO-LET

ఒంగోలు కొత్త బైపాస్‌కు అతి దగ్గరలో కేశవరాజుకుంట వద్ద 1700, 1600, 1500 చ॥అ॥లో 3 ప్రక్కల రోడ్లు గల 3 గోడౌన్స్ మరియు రోడ్ ఫేసింగ్‌లో 5 షాపులు అద్దెకు / లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 9290081304

AJO-151234

FLAT FOR SALE

ఒంగోలు కొప్పోలు రోడ్‌లోని డ్రీమ్స్ స్కూల్ వెనుక గల 3 బెడ్‌రూమ్ గ్రూప్ హౌస్ అపార్ట్‌మెంట్ రెడి టూ ఆక్యుపై, సంప్ర॥ అమరా కన్‌స్ట్రక్షన్స్, సెల్: 9440265170, 9164217325

AJO-151233

AYURVEDA

ధనవంత్రి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స నుంచి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. తక్షణమే కాల్ చేయండి. 7411665060

AJH-002397

HOUSE FOR SALE

ఒంగోలు నిర్మల్‌నగర్, నారాయణ పబ్లిక్ స్కూల్ ప్రక్కన గల 31 గదుల ఇల్లు అమ్మబడును. గది రూ. 8.10 లక్షలు, సంప్ర॥ సెల్: 9849076724

AJO -151236

రియల్ ఎస్టేట్

అమరావతి రోడ్డు, తాడికొండ అడ్డరోడ్డు దగ్గరలో CRDA ప్లాట్స్ కలవు. సంప్రదించండి : RAVI - 9059440723

AJG-191134

రియల్ ఎస్టేట్

శ్రీసాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొను॥, అమ్ము॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళి నగర్, 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, సంప్ర॥ 98490 38672, 81869 46260.

AJG-191274

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥ Asst-Cir-Manager. 9985411484



పత్రికా రంగంలో ప్రముఖ పాత్ర పోషించి, ఎంతో మందికి ఉపాధి కల్పించిన 'ఈనాడు' అధినేత రామోజీరావుకు జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఘననివాళులర్పించారు. తెలుగుదేశం, ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు రామోజీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఇక టీడీపీ ముఖ్యనాయకులు రామోజీ రావుతో ఉన్న సన్నిహిత సంబంధాలను నెమరు వేసుకున్నారు. వారి అభిప్రాయాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

- నెల్లూరు (హరనాథపురం)

అక్షర యోధుడికి అశ్రునివాళి!

- జిల్లావ్యాప్తంగా శ్రద్ధాంజలి ఘటించిన ముఖ్యులు



కోవూరులో ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టుల నివాళులు

తెలుగుజాతికి తీరని లోటు

ఉన్నత విలువలతో, ఉత్తమ ప్రమాణాలతో పత్రికా రంగంలో అనేక సంస్కరణలు తెచ్చిన ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మరణం తెలుగుజాతికి తీరని లోటు. రామోజీ విలువలకు పెద్దపీట వేస్తూ అనేక రంగా ల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ, మార్గదర్శి, ప్రియ, ఈనాడు, ఈటీవీ వంటి సంస్థల ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించారు. తుఫాను, కరువు, వరదలు వంటి ప్రకృతి విపత్తులు, కరోనా సమయంలో ఈనాడు సంస్థల తరఫున ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచి పోతాయి. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాము.

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు

మహోన్నత వ్యక్తి

వ్యాపార, పత్రికా రంగాల్లో ప్రముఖ పాత్ర పోషించి, లక్షలాది మందికి ఉపాధి కల్పించిన మంచి మనసున్న మహోన్నత వ్యక్తి. పత్రికా రంగంలో మకుటం లేని మహారాజుగా రామోజీ రావు గుర్తింపు పొందారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి. రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా.

- పొంగూరు నారాయణ, నెల్లూరు నగర ఎమ్మెల్యే

సారా వ్యతిరేక ఉద్యమాన్ని పతాక స్థాయికి..

1991లో నెల్లూరులో పుట్టిన సారా వ్యతిరేక ఉద్యమాన్ని పతాక స్థాయికి రామోజీరావు తీసుకెళ్లారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆ ఉద్యమం విజయవంతం కావడాన్ని బాధ్యతగా భావించారు. సారా వ్యతిరేక ఉద్యమ అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్‌గా వ్యవహరించిన నన్ను ప్రోత్సాహించి రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చారు. ఎన్టీఆర్ సభ పెట్టి సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఇవ్వడం, ఆ వెంటనే అప్పటి సీఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి సారాను నిషేధించటం జరిగింది. ఈ విషయాల్లో ఈనాడు రామోజీరావు పాత్ర కీలకం. ఆయన మరణం తెలుగు ప్రజలందరికీ తీరని లోటు. రాష్ట్రం ఒక పెద్ద దిక్కును కోల్పోయింది. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలి.

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే

ఆయనో అక్షర శిఖరం

క్రమ శిక్షణ, పట్టుదల, శ్రమించేతత్వం రామోజీరావు ఆభరణాలు. ఆయన జీవితం నేటితరానికి ఆదర్శనీయం, ఆచరణీయం. ఆయన ఒక అక్షర శిఖరం. బుల్లి తెర, సినీ రంగం, పర్యాటకం, ఆతిథ్యం, జర్నలిజం ఇలా ఎంచుకున్న రంగం ఏదైనా రామోజీరావు తనదైన ముద్రవేశారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం ఆయన సొంతం. రామోజీరావు మనల్ని వీడారన్న వార్త బాధిస్తోంది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి.

- బీద రవిచంద్ర, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

అవిశ్రాంత శ్రామికుడు

సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన రామోజీరావు స్వయంకృషితో ఎదిగి తన సంస్థల ద్వారా లక్షలాదిమందికి ఉపాధి కల్పించారు. ఆయన అవిశ్రాంత శ్రామికుడు. పత్రికా రంగానికి ఎనలేని సేవచేశారు. ఆయన జీవితం ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు ఆదర్శం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా.

- మందా బాబ్జి, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

తెలుగు వెలుగు రామోజీరావు

రామోజీరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన రామోజీరావు తెలుగు ప్రజల ఆస్తి. ఆయన మరణం రాష్ట్రానికే కాదు. దేశప్రజలకు తీరని లోటు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం. రామోజీ అస్తమయంపై ఆయన కుటుంబసభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా.

- గంజాం రాఘవేంద్ర, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గంలో ఆ చాన్స్ ఎవరికో!?

రాష్ట్ర క్యాబినెట్‌లో నారాయణ పేరు?

మరొకరికి కూడా దక్కే అవకాశం

రేసులో సోమిరెడ్డి, ఆనం, కోటంరెడ్డి, ప్రశాంతి పేర్లు

అమాత్య పదవి రేసులో జిల్లా నేతలు

కేంద్రమంత్రి వర్గంలో వీపీఆర్‌కు అవకాశం?








కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గంలో చోటు ఎవరికి దక్కుతుందో.. ఆ అదృష్టవంతులో ఎవరోనన్న చర్చ జిల్లాలో విస్తృతంగా నడుస్తోంది. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఎన్డీఏ కూటమి నెల్లూరు పార్లమెంటు సహా పది అసెంబ్లీ స్థానాలనూ క్లీన్‌స్వీప్ చేసింది. ఈ నేపథ్యంలో మంత్రి వర్గాల్లో జిల్లాకు సముచిత స్థానం దక్కే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ రాష్ట్ర క్యాబినెట్‌లో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈయనతోపాటు జిల్లా నుంచి మరొకరికి అవకాశం దక్కనుంది. ఇక ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ చేరనున్న క్రమంలో తెలుగుదేశం కోటా కింద నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కుతుందనే ప్రచారం విస్తృతంగా నడుస్తోంది.

- రాష్ట్ర క్యాబినెట్‌లో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ పేరు ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీలో, విజయంలో నారాయణ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఆ క్రమంలోనే క్యాబినెట్ జాబితా చంద్రబాబు ప్రకటించకముందే నారాయణ పేరు ప్రచారంలోకి వచ్చేసింది. అయితే, మంత్రి వర్గంలో ఏ శాఖ ఇస్తారనేదే క్లారిటీ లేదు. గతంలో చేసిన రెండు శాఖలు (సీఆర్‌డీఏ, మున్సిపల్ శాఖ) చేస్తారా!? లేదా కొత్త శాఖలు కేటాయిస్తారా అనేది అధినేత అభిమతం మేరకే ఉంటుంది.
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఓడించారు. పూర్వం మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తి. ఈ క్వాలిటీల మేరకు సోమిరెడ్డికి అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీనికితోడు సర్వేపల్లి నియోజకవర్గం తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఉంది. ఈయనకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఇటు నెల్లూరు, అటు తిరుపతి జిల్లాలను కవర్ చేసినట్లు అవుతుంది. కాబట్టి ఈయనకు చాన్స్ దొరికే అవకాశం ఉందని అనుకొంటున్నారు.
- ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి అందరికన్నా సీనియర్ నాయకుడు. ఇప్పటికే పలు శాఖల మంత్రిత్వాన్ని సమర్థవంతంగా నెరిపిన అనుభవజ్ఞుడు. ఎన్నికలకు ముందే వైసీపీని ధిక్కరించి టీడీపీలో చేరారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు ఆత్మకూరులో పోటీ చేశారు. వైసీపీకి కంచుకోట లాంటి నియోజకవర్గంలో టీడీపీని గెలిపించి చూపించారు. ఈ క్వాలిటీల నేపథ్యంలో ఆనంకు మంత్రి పదవి దక్కుతుందనే ప్రచారం జరుగుతోంది.
- ఈ ఎన్నికలతో జిల్లాలో హ్యాట్రిక్ సాధించిన ఏకైక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన తొలి వైసీపీ ఎమ్మెల్యే కూడా. ఈయన తిరుగుబాటుతో రాష్ట్రవ్యాప్తంగా జగన్‌ను ప్రశ్నించే ధైర్యం వచ్చింది. రాజకీయ చతురిడిగా పేరున్న ఆదాల ప్రభాకరరెడ్డిని చిత్తుగా ఓడించి ప్రజల్లో తనకున్న సత్తా నిరూపించుకున్నారు. అన్నింటికి మించి నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితంగా మెలుగుతున్నారు. ఈ క్వాలిటీస్ ఈయనకు మంత్రి వర్గంలో చోటు సంపాదించి పెడుతాయనే ప్రచారం ఉంది.
- కోవూరు బలమైన రాజకీయ కుటుంబానికి చెందిన సీనియర్ నాయకుడ్ని భారీ ఓట్ల తేడాతో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఓడించారు. ఎన్నికల ప్రసంగాలు, పోల్‌మేనేజ్‌మెంట్‌ల ద్వారా తనకున్న నాయకత్వ లక్షణాలను నిరూపించుకున్నారు. ఇవన్నీ ప్రశాంతి రెడ్డికి ఉన్న ప్లస్ పాయింట్లు కాగా మహిళ కావడం మరో పెద్ద ప్లస్ పాయింట్. మహిళా కోటా కింద ఈమెకు మంత్రి వర్గంలో చోటు దక్కే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. అయితే కేంద్ర మంత్రి వర్గంలో వీపీఆర్‌కు అవకాశం దక్కితే రాష్ట్ర క్యాబినెట్‌లో ఈమెకు అవకాశం దక్కడం కష్టం.
- కేంద్ర క్యాబినెట్‌లోకి వీపీఆర్!? ఎన్డీఏ ప్రభుత్వంలో తెలుగుదేశం చాలా కీలకంగా మారింది. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం, కేంద్ర నిధులు, పథకాలు, విభజన హామీలు నెరవేర్చుకోవడం కోసం ఎన్డీయే ప్రభుత్వంలో చేరాలని తెలుగుదేశం నిర్ణయించుకుంది. ఈ క్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి టీడీపీ తరఫున కేంద్ర క్యాబినెట్‌లో అవకాశం దక్కుతుందనే ప్రచారం జిల్లాలో జోరుగా ఉంది. వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి పట్ల చంద్రబాబుకు ఉన్న ప్రత్యేక అభిమానం ఉందనే విషయం ఇది వరకే రుజువయ్యింది. జిల్లాలో వీపీఆర్‌కు ఉన్న బలాన్ని ఎన్నికల ప్రచారం సందర్భంగా గమనించిన చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కేంద్ర క్యాబినెట్‌లో వీపీఆర్‌కు అవకాశం దక్కే సూచనలు ఉన్నాయనే ప్రచారం ఊపందుకుంది.

- నెల్లూరు (ఆంధ్రజ్యోతి)

ఒక్క ఫైలూ కదలనీయొద్దు!

- ఇరిగేషన్ శాఖకు కలెక్టర్ ఆదేశం
- పలు ఫైళ్లు మాయం చేస్తున్నట్లు ఫిర్యాదులు
- విచారాణాధికారిగా డీఆర్‌వో నియామకం
- సెంట్రల్ డివిజన్‌లో విస్తృత తనిఖీలు

నెల్లూరు, జూన్ 8 (ఆంధ్రజ్యోతి) : నీటిపారుదల శాఖ సెంట్రల్ డివిజన్‌లో ఒక్క ఫైలు కూడా కార్యాలయం నుంచి బయటకు వెళ్లేందుకు వీల్లేదని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. ఈ ఫైళ్లను తనిఖీ చేసి సెంట్రల్ డివిజన్‌లో పరిస్థితిని సమీక్షించేందుకు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) లవన్నను విచారణాధికారిగా నియమించారు. ఈ క్రమంలో డీఆర్‌ఓ శనివారం నెల్లూరులోని సెంట్రల్ డివిజన్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, ఫైళ్ల వివరాలు తెలుసుకున్నారు. అక్కడ పరిస్థితులన్నిటినీ ఫొటోలు తీసుకున్నారు. ఏ ఏ ఫైళ్లు ఇక్కడ ఉన్నాయన్న వివరాలు తెలుసుకుని రికార్డు చేసుకున్నారు. ఇకపై ఒక్క ఫైలు కూడా సెంట్రల్ డివిజన్ ఈఈ కార్యాలయం నుంచి బయటకు వెళ్లడానికి వీల్లేదంటూ డీఆర్‌ఓ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇది ఇప్పుడు ఇరిగేషన్ శాఖలో చర్చనీయాంశంగా మారింది.

అన్ని శాఖల్లోనూ వణుకు

ఇరిగేషన్ శాఖనే కాకుండా అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ కలెక్టర్ ఆదేశాలు వణుకు పుట్టిస్తున్నాయి. సెంట్రల్ డివిజన్ పరిధిలోని పలు ఫైళ్లను మాయం చేస్తున్నారని, రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఉన్నతాధికారులు దీనిపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరిగిన పనుల వివరాలు, అగ్రిమెంట్లు, ఎం బుక్‌లు, అనుమతులకు సంబంధించి ఉత్తర, ప్రత్యుత్తరాలన్నీ బయటకు వెళ్లకుండా చూడాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ డీఆర్వోను సెంట్రల్ డివిజన్ కార్యాలయానికి పంపించారు.



ఇరిగేషన్ సెంట్రల్ ఈఈ కార్యాలయంలో ఫైళ్లను తనిఖీ చేస్తున్న డీఆర్‌వో లవన్న

చిరస్మరణీయుడు బాలసుబ్రహ్మణ్యం

నెల్లూరు(సాంస్కృతికం) : తెలుగు భాష, సాహిత్యం, సంగీతం జీవిం చినంత వరకు గానగంధర్వుడు, పద్మవిభూషణుడు పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం జనహృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటారని ప్రముఖ సంగీత దర్శకుడు విద్యాసాగర్ తెలిపారు. శనివారం రాత్రి నగరంలోని పురమం దిరంలో బాలు 78వ జయంతి వేడుకలు నిర్వహించారు. చేతన సంగీత సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖు లందరూ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఈనాడు గ్రూపు అధినేత రామోజీరా వుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ సభకు పద్యకళాపరిషత్ అధ్యక్షుడు మెట్టు రామచంద్రప్రసాద్ జ్యోతి ప్రజ్వలనతో చేశారు. సంగీత దర్శకుడు విద్యాసాగర్‌కి బాలు స్మారకార్థం సంగీత విద్వన్మణి, సంగీత విద్వ నటులు అవార్డును సినీ కవి భువనచంద్ర, ఎస్పీ శైలజ, సినీ నటుడు శుభలేఖ సుధాకర్, హైదరాబాద్ కిన్నెర ఆర్ట్స్ కార్యదర్శి మద్దాళి రఘురామ్ ప్రదా నం చేశారు. తెలుగుభాష ఔనత్యం, గొప్పదనాన్ని విశ్వవ్యా ప్తం చేశారని, భారతదేశంలోని అన్ని భాషల్లో పాడిన విశ్వవిఖ్యాత, గానగంధర్వుడు బాలసుబ్రహ్మణ్యమేనని కొనియాడారు. కార్యక్రమంలో చేతన కార్యదర్శి వై.శేషగిరీశం, వ్యాఖ్యాత డాక్టర్ సీవీ.సుబ్రహ్మణ్యం, వీరిశెట్టి హజరత్‌బాబు, డాక్టర్ పి.రాజేంద్రప్రసాద్, కొల్లూరు శ్రీనివాసరావు, ప్రపంచ తెలుగు సమా ఖ్య కార్యదర్శి ఎస్.బలరామయ్యనాయుడు, వై.వెంకట రామయ్య పాల్గొన్నారు.



సంగీత విద్వన్మణి అవార్డు స్వీకరిస్తున్న విద్యాసాగర్

నగర పాలక సంస్థలో 'ఫోర్జరీ' అలజడి

- కమిషనర్ సంతకాలు నకిలీవంటూ ఫిర్యాదు
- 9 దరఖాస్తుల నెంబర్లు జత చేస్తూ లేఖ
- మేయర్ భర్త పేరు ప్రస్తావించిన న్యాయవాది
- విచారించి నివేదిక ఇవ్వాలన్న కమిషనర్

నెల్లూరు(సిటీ), జూన్ 8 : నెల్లూరు నగర పాలక సంస్థలోని అవినీతి, అక్రమాలు ఏదో ఒక రూపేణా బయటపడుతూనే ఉన్నాయి. ఆ కోవకు చెందిందే తాజాగా వెలుగు చూసిన ఫోర్జరీ అలజడి. ఓ న్యాయవాది ఇచ్చిన ఫిర్యాదుతో సిటీ ప్లానింగ్‌లో జరుగుతున్న అక్రమాల డొంక కదిలింది. 9 భవనాలకు సంబంధించిన అప్లికేషన్లలో ఉన్నతాధికారుల సంతకాలు నకిలీవని, పైగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) లేకుండా మార్టిగేజ్‌లు విడుదల చేసినట్లు ఫిర్యాదుదారుడు తన లేఖలో పేర్కొన్నారు. నెల్లూరులోని వివిధ ప్రాంతాలకు చెందిన భవనాల తాలూకు పత్రాలలో కమిషనర్ సంతకాలు ఫోర్జరీ జరిగినట్లు, నిబంధనలు అతిక్రమించి విరుద్ధ పద్ధతిలో ప్రక్రియ నడిచిందని నెల్లూరురూరల్ మండలం ములుముడి గ్రామానికి చెందిన న్యాయవాది కాకు మురళి లిఖితపూ ర్వకంగా ఎన్‌ఎంసీ కమిషనర్ వికాస్‌మర్మత్‌కు ఫిర్యాదు చేశారు. ఆ పత్రం శనివారం వెలు గులోకి రావడంతో కలకలం రేగింది. లీగల్ అభిప్రాయాల నేపథ్యంలో కొన్ని పత్రాలు పరిశీలనకు తనవద్దకు రాగ వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన నేపథ్యంలో ఈ బాగోతం బహిర్గతమైనట్లు ఆయన తన ఫిర్యాదులో తెలిపారు. 70 భవనాల వరకు ఇలా తంతు నడిపారని తెలిపిన ఆయ న అందులో 9 అప్లికేషన్లు ఆధారాలతో అందచేస్తున్నట్లు చెప్పారు. ఏకంగా కమిషనర్ సంతకమే ఫోర్జరీ జరిగిందని, ఓసీ లేకుండా మార్టిగేజ్ విడుదల చేసినట్లు తాను గుర్తించినట్లు పేర్కొన్నారు. సిటీ ప్లానింగ్‌లో ఇది భారీ స్థాయి అవినీతి బాగోతమంటూ పేర్కొన్న ఆయన లోతైన విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయంటూ విజ్ఞప్తి చేశారు.



మేయర్ భర్త పేరు ప్రస్తావన

నగరంలోని భవన నిర్మాణాలకు సంబంధించి పత్రాలు జారీలో జరిగిన అక్రమాల తంతులో మేయర్ భర్తకు సంబంధం ఉన్నట్లు సదరు ఫిర్యాదుదారుడు తన లేఖలో పేర్కొన్నారు. ఆయనతోపాటు మరో ప్రైవేట్ వ్యక్తి ఉన్నాడని, కొందరు సిటీ ప్లానింగ్ అధికారులు ప్రమేయం కూడా ఉన్నట్లు లేఖలో ప్రస్తావించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. న్యాయవాది నుంచి ఫిర్యాదు అందుకున్న కమిషనర్ వికాస్‌మర్మత్ తన సంతకాలపై క్షుణ్ణంగా పరిశీలన చేసి నివేదిక అందించాలని సిటీ ప్లానింగ్ అధికారిని ఆదేశించారు.










కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

రామోజీరావు మృతికి సంతాపం

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత చెరుకూరి రామోజీరావు శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతి పట్ల పార్టీలకు అతీతంగా నేతలు సంతాపం తెలిపారు. రామోజీ మృతి రెండురాష్ట్రాల తెలుగువారికి తీరని లోటని పలువురు నేతలు పేర్కొన్నారు. పలుచోట్ల ఆయన చిత్రపటం ఉంచి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


కావలిలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తదితరుల నివాళి


కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి, తదితరులు


ఉదయగిరి : రామోజీరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న చెంచలబాబు

ఆత్మకూరు : రామోజీరావు మృతికి ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, జిల్లా కమిటీ సభ్యులు, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శనివారం సంతాపం తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు.

ఉదయగిరి రూరల్ : స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి టీడీపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సీహెచ్ బయ్యన్న, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, నరసింహ, గడ్డం శ్రీనివాసులు, ఓబులరెడ్డి, మాబాషా, సజిల్ పాల్గొన్నారు. అలాగే టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ శనివారం హైదరాబాదులోని రామోజీ ఫిల్మ్‌సిటీలో అయన పార్థీవదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

కలువాయి: స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో చల్లా రఘురామిరెడ్డి, చల్లా బుజ్జిరెడ్డి, గడ్డం కిషోర్‌రెడ్డి, గండపనేని హరి నాయుడు, మాధవనాయుడు, చల్లా రాధాకృష్ణారెడ్డి, నూటేటి నరసింహులు యాదవ్ పాల్గొన్నారు.

వరికుంటపాడు: టీడీపీ మండల కన్వీనర్, ప్రధాన కార్యదర్శులు చంద్ర మధుసూదనరావు, శ్రీకాంత్‌యాదవ్‌లు స్థానిక పార్టీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కావలి : రామోజీరావు మృతి తెలుగువారికి తీరని లోటని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం రామోజీ చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామోజీరావు మృతి తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, పోతుగంటి శ్రీకాంత్, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు జీ. భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పాత్రికేయుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి పక్కన రామోజీరావు చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కన్వీనర్ రవిప్రకాష్, ఇంటూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. రామోజీరావు మృతి పత్రికారంగానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

కొండాపురం : రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరనిలోటని నెల్లూరు పార్లమెంటు టీడీపీ రైతు కార్యదర్శి పోలినేని రమేష్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత వేముల పాటి మణి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చిట్టగుంట : రామోజీరావు మృతికి పలు పార్టీల నేతలు శనివారం నివాళులు అర్పించారు.బోగోలు మండల టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో రామోజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సుధీర్‌బాబు,


కలువాయిలో..


వరికుంటపాడులో నేతల నివాళి

మాధవరావు, మస్తాన్‌నాయుడు, నరసింహరావు, జయరాజు, తిరుపతి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఎం కార్యాలయంలో మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామయ్య, ఎజ్రా, కాలేషా, బాదుల్లా తదితరులు ఉన్నారు.

కలిగిరి : జర్నలిజం ద్వారా రామోజీరావు దేశానికి ఎంతో సేవ చేసినట్లు టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక టీడీపీ నాయకులతో కలసి రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీమల తాతయ్య, ఊసా మాల్యాద్రి, కాకు మహేష్, చేరెడ్డి సుబ్బారెడ్డి, నిశ్శంకర సురేష్, జిర్రా చినఅంకిరెడ్డి, కొప్పోలు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు : రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అన్నారు. శనివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ రామోజీరావు జర్నలిజాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరించేందుకు కృషి చేశారన్నారు. కాగా అల్లూరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

కందుకూరు : రామోజీరావు మృతిపట్ల కందుకూరు టీడీపీ ఘనంగా నివాళులర్పించింది. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రామోజీరావుకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, నార్నె రోశయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రామోజీరావు


ఉదయగిరిలో..


కొండాపురంలో నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

సంతాప కార్యక్రమాన్ని బీఎస్టీ న్యూస్ చానల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు కె. హరిబాబు, ఎం. కిష్టాఫర్, జి. శ్రీనివాసులు, మాధవరావు తదితరులు మాట్లాడారు. స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆధ్వర్యంలో రామోజీరావు సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు.


చిట్టగుంట : నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు


కలిగిరిలో..


సీతారామపురంలో..


లింగసముద్రంలో నివాళి

సీతారామపురం: స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ మండలాధ్యక్షుడు దేవర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్దగౌస్, రాజశేఖర్, పిడుగు జయరాములు, రాజమహేంద్రవరం చంద్ర, ఏడో వార్డు మెంబర్ తోట మనోజ్ పాల్గొన్నారు.

లింగసముద్రం : రామోజీరావు మృతికి మండల టీడీపీ నేతలు నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం లింగసముద్రంలోని టీడీపీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు వేముల గోపాలరావు తదితరులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గాలంకి ప్రసాద్, అంగులూరి చిన్నకొండయ్య, డింకం శేషయ్య, ఏ. చినసత్యం, బొజ్జా శ్రీనివాసులు, ఎలిపాటి శ్రీనివాసులు, మైలా రామకేశవులు, జనసేన నాయకులు చింతా దేవదాసు ఏ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ దుస్థితి..!

- పురాతన భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ
- వానొస్తే ఉరుస్తున్న కప్పులు
- అసంపూర్తిగా కొత్త భవన నిర్మాణాలు

ఆత్మకూరు, జూన్ 8: వైసీపీ ఐదేళ్లపాలనలో ఆత్మకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు పడకేశాయి. కోట్ల రూపాయలతో చేపట్టిన ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోడంతో పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్న భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వర్షాలకు భవనాల పైభాగాన పట్టలు కప్పుకొని రికార్డులు తడవకుండా జాగ్రత్త పడాల్సిన దుస్థితి నెలకొంది.


అర్ధంతరంగా ఆగిపోయిన తహసీల్దారు కార్యాలయం

● పదేళ్ల కిందట..

అప్పటి ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టణంలో ఆర్డీవో కార్యాలయ సముదాయ నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు చేయించారు. 2013 జూన్ 25వ తేదీన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పదేళ్లు పూర్తయినా నిర్మాణ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. బ్రిటీష్ కాలంలో నిర్మించిన పురాతన భవనంలోనే తహశీల్దారు కార్యాలయం కొనసాగుతోంది. వానొస్తే భవనం ఉరుస్తుండటంతో పైభాగాన్ని ప్లాస్టిక్ తార్పాలిన్లు కప్పి కాలం వెళ్లదీస్తున్నారు. 2012లో రూ.50లక్షలతో రహదారులు, భవనాలశాఖ అతిథిగృహం పనులు ప్రారంభించారు. అరాకొర పనులు పూర్తయినా నేటికి వినియోగంలోకి రాలేదు. అసంపూర్తి భవన నిర్మాణాలు పూర్తయితే రెవెన్యూ, తహసీల్దారు, అగ్రికల్చర్, ట్రెజరరీ, డీఎస్పీ కార్యాలయాలతో పాటు అటవీ, జలవనరుల శాఖ, సోమశిల ప్రాజెక్టు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం అన్ని ఒకే ప్రాంగణంలో రూపు దిద్దుకుంటాయి.


ప్రారంభానికి నోచుకోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం

● మరికొన్ని అభివృద్ధి పనులు..

పట్టణం బట్టేపాడు రోడ్డు సమీపంలో పదేళ్ల క్రితం రూ.1.28కోట్లతో మున్సిపల్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏళ్లు గడుస్తున్నా పనులుపూర్తి కాక అసంపూర్తిగానే మిగిలిపోయాయి. పట్టణ ప్రజలకు ఆహ్లాదం కరువైంది.

● నెల్లూరుపాళెం సమీపంలో ఆర్ అండ్‌బీ అతిథిగృహం ఉంది. అది పూర్తిగా మరమ్మతులకు గురికావడంతో ఆత్మకూరు చెరువుకట్ట సమీపంలో నూతన భవన నిర్మాణానికి రూ.50లక్షలతో 2013 లో శంకుస్థాపన చేశారు. నిర్మాణప నులు పూర్తయినా ప్రారంభానికి నోచు కోక నిరుపయోగంగానే దర్శనమి స్తుంది.

మినీ స్టేడియం నిర్మాణం కోసం ఎదురుచూపులే.. !

నిర్మాణ పనులు త్వరతిగతిన పూర్తయితే రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి పోటీల నిర్వహణకు అనువుగా ఉండడంతో పాటు వెతలు తప్పుతాయని క్రీడా కా రులు ఎదురుచూస్తున్నారు. ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే గా తిరిగి విజయం సాధించడంతో ప్రజల్లో ఆశలు రేకెత్తించాయి. ఆత్మకూరు అభివృద్ధిని ఆనం పరుగులు తీయిస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ఆలయాల్లో మొక్కు చెల్లించి.. తిరుమలకు పాదయాత్ర


కొండాపురం : పాదయాత్రగా మాలకొండకు వెళ్తున్న ఇస్కపాలెం టీడీపీ కార్యకర్తలు


వీవీపాలెం : మాలకొండలో మొక్కులు తీర్చుకుంటున్న టీడీపీ కార్యకర్తలు


కందుకూరు : పాదయాత్రకు జెండా ఊపుతున్న టీడీపీ నాయకులు

కొండాపురం, జూన్8: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయ సాధించాలని మొక్కుకున్న కార్యకర్తల కోరిక నెరవేరడంతో శనివారం వారు మొక్కు చెల్లించారు. మండలంలోని ఇస్కపాలెం వాసులు కొందరు చంద్రబాబు తిరిగి సీఎం కావాలని, ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపీగా వీపీఆర్ గెలవాలంటూ ఎన్నికల ముందు మొక్కుకున్నారు. వారంతా విజయం సాధించడంతో గ్రామ టీడీపీ నాయకులు దామా శివబాబు, బొల్లినేని వెంకట రమణయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గంటా లక్ష్మీ నరసింహులు, మహిళా నాయకురాలు కుంకు జయలక్ష్మమ్మ ఆధ్వర్యంలో పలువురు వలేటివారిపాలెం మండలం మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పాదయాత్రగా వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. అంతకుముందు గ్రామంలోని రామాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు మెల్లంపూడి మాల్యాద్రి, కొమ్మి ప్రభాకర్, ఓరుగంటి సుమన్, నాదెండ్ల రమేష్, మెల్లంపూడి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించినందుకు కందుకూరు ప్రాంతానికి చెందిన పార్టీ అభిమానులు మొక్కులు తీర్చుకునేందుకు స్థానిక అంకమ్మ ఆలయం నుంచి శనివారం తిరుపతికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ క్రమంలో వారు మార్గమధ్యంలోని గుడ్లూరుకు శనివారం మధ్యాహ్నం చేరుకున్నారు. ఈ పాదయాత్రలో టీడీపీ కార్యకర్తలు అబ్బూరి వేణు, మధిర బ్రహ్మరూప్, అబ్బూరి చందు, పత్తిపాటి పవన్, మద్దెల సాయి. వేమూరి సాయి, వేమూరి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం టీడీపీ కార్యకర్తలు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో పోలినేనిపాలెంనకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు మాలకొండలో కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉట్లపల్లి సింహాద్రి, మామిళ్లపల్లి మాధవరావు, సాధు వేణు, ఎండ్లూరి హనుమంతరావు, నేలకూరి చెన్నకేశవులు, మధులూరి హనుమంతరావు, గోశాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించి చంద్రబాబు సీఎం బాధ్యతలు స్వీకరించబోతుండటం, కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు ఘనవిజయం సాధించటం పట్ల శనివారం పలువురు అభిమానులు కందుకూరు నుంచి తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. ముందుగా గ్రామదేవత అంకమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి బయలుదేరారు. అబ్బూరి వేణు, అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పత్తిపాటి పవన్, మద్దెల సాయి, వేములూరి సాయి, వేములూరి బ్రహ్మం తదితరులు పాదయాత్రగా బయలుదేరగా, స్థానిక టీడీపీ నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మంగపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లోకి వర్షపు నీరు


వెంకట్రావుపల్లి చెరువులో చేరిన వర్షపు నీరు

ఉదయగిరి, జూన్ 8: మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి వెంకట్రావుపల్లి, నేలటూరు, గడ్డంవారి పల్లి, శకునాలపల్లి, దాసరిపల్లి చెరువుల్లోకి వర్షపు నీరు చేరింది. దీంతో మూగజీవాలకు తాగునీటి తిప్పలు తప్పాయని పశు పోషకులు హర్షం వ్యక్తం చేశారు.

చెట్ల కొమ్మల తొలగింపు

ఉదయగిరి, జూన్ 8: పట్టణంలోని షబ్బీర్ కాలనీ, గండిపాళెం మార్గం, అన్నపూర్ణనగర్‌లో వెళ్లిన విద్యుత్ మెయిన్‌లైన్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను శనివారం విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించారు. దారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఈ పనులతో ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరాకు నిలిపివేశారు. పనులు ముగిసిన అనంతరం సిబ్బంది విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కార్యక్రమంలో లైన్‌మెన్లు ఖలీల్, అజీజ్ పాల్గొన్నారు.


ఎంపీడీవో కార్యాలయం ఎదుట కొమ్మలు తొలగిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

CHANGE OF NAME

I, Shaik Habiba (Old Name) W/o. Shaik Mohammed Khaleel, residing at Door No.5-60, Gadegari Street, Udayagiri Village, Udayagiri Mandal, SPSR Nellore District, A.P., I have Changed My Name to **SHAIK UMME HABEEBA** (New Name) W/o.Shaik Mohammed Khaleel, residing at Door No. No.5-60, Gadegari Street, Udayagiri Village, Udayagiri Mandal, SPSR Nellore District, A.P.

పాస్ పోర్ట్ మిస్సింగ్

షేక్. మునీర్ s/o కాలేషా, నార్త్ ఆములూరు గ్రామం, అల్లూరు (మం),spsr నెల్లూరు జిల్లా కు చెందిన నేను నాకు సంబందించిన **T1157549no** గల నా ఒరిజినల్ పాస్ పోర్ట్ ను **తేది 28-05-2024** న అల్లూరు లోని బస్టాండ్ సెంటర్ నందు తీసుకొని వెళుతుండగా పోగొట్టుకున్నాను కావున ఎవరికైనను దొరికిన యెడల తెలియచేయగలరు.

షేక్. మునీర్
cell :99635 68450

బుజ్జిరెడ్డి అంత్యక్రియల్లో బీజేపీ నేతలు

సంగం, జూన్ 8: వ ం డ ల కే ం ద్ర ం లో శనివారం జరిగిన బుజ్జిరెడ్డి అంత్యక్రియల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, సురేంద్ర రెడ్డి, కాకు విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుజ్జిరెడ్డి పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి అంత్యక్రియలు నిర్వహించారు.


పార్థివ దేహంపై పార్టీ జెండా కప్పుతున్న బీజేపీ నేతలు

ఆత్మకూరు: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి అకాల మరణంపై పార్టీ సీనియర్ నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు కరటంపాటి సుధాకర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. సంఘ్ స్వయం సేవక్‌గా పనిచేసి అంచలంచెలుగా ఎదిగి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పార్టీ పటిష్టతకు కృషి చేసినట్లు కొనియాడారు.

సంగంలో 33.6 మి.మీ వర్షపాతం

సంగం, జూన్ 8: మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి 33.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షంతో వీధులన్నీ జలమయమైయ్యాయి. ఈ సమయంలో కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

స్నేహపూర్వకంగా మెలగాలి

ఉదయగిరి రూరల్, జూన్ 8: సార్వత్రిక ఎన్నికలు ముగిశాయని వివాదాల జోలికి వెళ్లకుండా స్నేహపూర్వకంగా మెలగాలని ఉదయగిరి సీఐ వేల్పుల గిరిబాబు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గ్రామాల ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల వరకే పార్టీలు ఉండాలని, అనంతరం కుటుంబంలా కలిసి ఉండాలన్నారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్డెన్‌సెర్చ్‌లో స్వాధీనం చేసుకొన్న వాహనాలకు యజమానులు వాహనపత్రాలు చూపించి తీసుకెళ్లాలని సూచించారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్ఐలు

మాలకొండ ఆదాయం రూ. 14,87,405

వలేటివారిపాలెం, జూన్ 8 : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ. 14,87,405 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.బీ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలు.. అష్టోత్తరం టికెట్ల ద్వారా రూ. 10 వేలు, కుంకుమార్చన ద్వారా రూ. 28,200, తలనీలాల ద్వారా రూ. 73,175, వాహనపూజల ద్వారా రూ. 4,760, ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 3,90,500, స్థలపురాణం పుస్తకాల విక్రయం ద్వారా రూ. 680, రూముఅద్దెల ద్వారా రూ. 32,620, కవర్లు ద్వారా రూ. 6,900, లడ్డూ ప్రసాదం ద్వారా రూ. 2,10,840, అన్నదానం ద్వారా రూ.5,26,129, విరాళా ద్వారా రూ. 2,03,601 ఆదాయం లభించినట్లు ఆయన వివరించారు.

పిడుగుపడి మేకల మంద మృతి

కందుకూరు, జూన్ 8 : ఉరుములు, మెరుపులతో వర్షంతో చెట్టు కింద ఉన్న మేకల మందపై పిడుగుపడి మరణించాయి. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బలిజపాలెంకు చెందిన గొర్రెల కాపరి గోకరాజు రాఘవయ్య తనకున్న 25 మేకలు, 2 గొర్రెలను పక్కనే నర్సింగోల్ గ్రామం పొలాల్లో మేపుకుని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో మేకలు చెట్ల కిందకు వెళ్లాయి. ఉన్నపలంగా ఉరుములతో మెరుపులతో పెద్ద శబ్దం చేస్తు పిడుగు పడటంతో కుప్పకూలి మృతిచెందాయి. విషయాన్ని పశు వైద్యుడు దృష్టి తీసుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. మేకలను కొనుగోలు చేసిన వెంటనే ఇంటర్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలో ఇన్సూరెన్స్ చేయించినట్లు తెలిపారు. తమను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

కావలి ఎమ్మెల్యేకి బీద సన్మానం

నెల్లూరు(వైద్యం), జూన్ 8 : కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డిని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర దంపతులు శనివారం సన్మానించారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న బీద నివాసానికి వచ్చిన కృష్ణారెడ్డిని బీద దంపతులు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర సతీమణి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్ల పొంగళ్లకు ఆలయాల ముస్తాబు

చిట్టగుంట, జూన్ 8: బోగోలు మండలం కోవూరుపల్లిలో గ్రామదేవతలు పోలేరమ్మ, కనకదుర్గమ్మలకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు, పొంగళ్లు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆలయాలను శనివారం విద్యుత్ దీపాలంకరణలతో అలకరించారు. ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పొంగళ్ల కార్యక్రమం ఉంటుందన్నారు. సోమవారం అమ్మకు శాంతి పూజలు, మంగళవారం అభిషేకం ఉంటాయి.అలాగే కొత్తూరులో ఉన్న నాగవరపమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు మాలేపాటి నాగేశ్వరావు తెలిపారు. కాగా టీడీపీ విజయంపై నాగులవరంలోని పోలేరమ్మకు యలగసిరి మహేష్, అంకయ్యలు ఆదివారం ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించనున్నారు.

జలదంకిలో కూటమి నేతల సమావేశం

జలదంకి, జూన్8: నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ విజయానికి కృషి చేసిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలుపుతూ శనివారం స్థానిక కూటమి కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని 17పంచాయతీల నుంచి భారీగా నేతలు, కార్యకర్తలు తరలిరావడంతో కూటమి కార్యాలయం కిటకిటలాడింది. మండల టీడీపీ అధ్యక్షుడు పీ మధుమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వంటేరు జయచంద్రారెడ్డి మాట్లాడారు. అలాగే జనసేన నాయకుడు నిమ్మలపల్లి రామ్‌చైతన్య, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోదరుడు మాల్యాద్రిరెడ్డి తదితరులు కూడా ప్రసంగించారు. ఈ సమావేశంలో నాయకులు మందపల్లి మాల్యాద్రియాదవ్, పచ్చా పెంచలయ్యనాయుడు, కంచర్ల వినోద్‌నాయుడు, గొర్రెపాటి యలమందారెడ్డి, ఉప్పుటూరి సుధీర్, డాక్టర్ పీవీ రమణయ్యలు. మునగాల తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

పనిభారంతో ఆర్టీసీ డ్రైవర్లు : జేఏసీ

కందుకూరు, జూన్ 8 : స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ల నిరంకుశ వైఖరితో డ్రైవర్లపై పనిభారం, ఒత్తిడి పెరుగుతుందని, ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు కందుకూరు డిపో జేఏసీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓవర్ డ్యూటీలు, లింక్ డ్యూటీల పేరుతో కొత్తగా చార్జులు వేస్తున్నారని వారు తెలిపారు. డిపోలోని 4 యూనియన్లు ఈ విధానాన్ని వ్యతిరేకస్తున్నప్పటికి డిపో మేనేజర్, అసిస్టెంటు మేనేజర్లు మొండిగా ప్రవర్తిస్తున్నారని వారు వివరించారు. జిల్లా ఆర్టీసీ డీపీటీవోని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినా, నూతనంగా ఎన్నికైన కందుకూరు, కొండపి ఎమ్మెల్యేలకు మొరపెట్టుకున్నా డిపో మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్లలో ఎలాంటి మార్పు లేదన్నారు. పైగా మీరు ఎవరికి చెప్పుకున్నా చార్జులు వేసి తీరుతానని డీఎం నిక్కచ్చిగా తేల్చి చెప్తున్నాడని జేఏసీ నాయకులు ఆ ప్రకటనలో తెలిపారు.